A-00048 2

సంపుటము - II
నెం. 2

19 ఫిబ్రవరి, 1997,
బుధవారము,
(శక సం. 1918,
మాఘం - 30)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	సభా కార్యక్రమం : రాయలసీమలో కరువు పరిస్థితి, కల్తీసారా సేవించి 17 మంది స్మృహ కోల్పోయిన సందర్భంగా ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి.	117
2.	ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు	119
3.	జీరో అవర్	137
4.	అర్జీల సమర్పణ	144
5.	రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయములు : "పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్ గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి".	145
6.	1997-98 వ సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ	171

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయమున్, హైదరాబాదునందు ముద్రించబడినది.

1997

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ. ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీమతి వై. సీతాదేవి
	:	శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ కర్రా సుబ్బారెడ్డి
	:	శ్రీ డి.ఎన్. రెడ్యానాయక్
	:	శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి.వెంకటేశన్
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ ఎస్. డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు
	:	శ్రీ కె. తుల్జానందసింగ్
	:	శ్రీ అహమద్ అతావుల్లా
	:	శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. వి. సత్యనారాయణ
	:	శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్
	:	శ్రీ ఖాజామొయినుద్దీన్
	:	శ్రీ ఆర్. భాస్కరన్
	:	శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
	:	శ్రీ ఆర్. అంజయ్య
	:	శ్రీ సయ్యద్ అహమద్
	:	శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
	:	శ్రీమతి వి. జయకుమారి
	:	శ్రీమతి ఇందిరాగాంధి
	:	శ్రీ పి. కాశిరాజు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ వి. లక్ష్మీ నారాయణ

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చర్చలు

ఆధికార నివేదిక

పదవశాసనసభ

(పదవ సమావేశము - ఏడవరోజు)

బుధవారము, ఫిబ్రవరి 19, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

సభా కార్యక్రమం

రాయలసీమలో కరువు పరిస్థితి, కల్తీసారా సేవించి 17 మంది సహా కోల్పోయిన సందర్భముగా ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, (కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు, మరియు సి.పి.ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి, వారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి మాట్లాడసాగారు).

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సపూర్) :- రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల గురించి వేలాది మంది రాయలసీమ ప్రజలు రాజధానికి తరలి వస్తున్నారు. అందువలననే తమరి సమక్షంలో చర్చించాలని మేము అడ్జర్న్‌మెంట్ మోషనును ఇచ్చాము. అతి ప్రాముఖ్యత కలిగిన అంశం.

శ్రీ. ఎం. కోదండ రెడ్డి :- కల్తీ సారా త్రాగి 17 మంది హాస్పిటల్ పాలయ్యారు. వాళ్ళు ప్రాణాలు పోయే పరిస్థితిలో ఉన్నారు.

Mr. Speaker :- Let me read out the Adjournment Motions first. I had received two Adjournment Motions. One by Sri Ch. Vittal Reddy, Sri K. Ramakrishna, Sri Ch. Rajeswara Rao, Sri P. Nageswara Rao, with regard to drought conditions prevailing in Rayalaseema Area for not allocating sufficient funds to pending Irrigation Projects including Galeru - Nagari, Handri - Neeva, Srisailam Right Canal etc. That Adjournment motion has been disallowed.

The Second Notice was given with regard to Unconcious Condition of 17 persons, due to consumption of illicit Liquor, in Karivari Gudem Colony, of Julurupadu Mandal, Khammam Dist. by Sri P. Janardhana Reddy, Sri M. Kodanda Reddy, Sri N. Varadarajulu Reddy, Sri D.L. Ravindra Reddy, Sri D. Nagender, Sri K. Laximinarayana, Sri K.R. Suresh Reddy, Sri E. Pratapa Reddy, Sri Y.S. Vivekananda and Sri Venata Reddy. The notice has been disallowed.

సభా కార్యక్రమము : రాయలసీమలో కరువు పరిస్థితి, కల్తీసారా సేవించి 17 మంది సృహ కోల్పోయిన సందర్భముగా ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

Now, Qestion No. 3768

(సభ్యుల అంతరాయం మధ్య భారీ, మద్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి సమాధానం చదవసాగారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ప్రాణాలు పోతూ ఉన్నాయి. సారా నిషేధం పెట్టింది వేల మంది ప్రాణాలు తీయడానికా ? ఇంత సీరియస్ మ్యాటర్ వున్నప్పుడు క్వశ్చన్ అవర్ ఏమిటండి? సుమారుగా 20 మంది హాస్పిటల్ లో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- వేరే నోటీసు రూపకంగా ఇవ్వండి. అప్పుడు నేను చూస్తాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- 304 నోటీసు క్రింద దయచేసి పర్మిషన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- నోటీసు ఇవ్వండి. అడ్మిట్ చేస్తాను.

శ్రీ ఎం కోదండరెడ్డి :- ఈ రెండు అర్జర్జ్‌మెంట్ మోషన్లు చాలా ప్రధానమైనవి. కల్తీ సారా వల్ల చనిపోయిన వాళ్ళ విషయం సర్. ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ :- నేను కన్సిడర్ చేయను. ఇంకొక రూపకంగా రండి అడ్మిట్ చేస్తాను. క్వశ్చన్ నెం. 3598

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- 'ఎ' ఆవునండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ఇది పద్ధతి కాదు సర్.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- కూర్చోండయ్యా. ఏమిటి ఇది ?

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ఏమిటయ్యా వారు కూర్చోమని చెప్పడమేమిటి ? వారికి తమాషాగా ఉన్నట్లున్నది. తమరితో నాది ఒక మనవి సర్.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎట్టి పరిస్థితులలోను ఎలౌవ్ చేయను. మీరు ఇంకో రూపకంగా నోటీసు ఇవ్వండి. ఎలౌవ్ చేస్తాను. సమయాన్ని వృధా చేయవద్దు. లేకపోతే జీరో అవర్‌లో రెయిజ్ చెయ్యండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి :- జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే పరిష్కారం కాదు సర్. మేము చెప్పేది వినండి. వాళ్లు మమ్ములను బెదిరిస్తున్నట్లున్నది. రాయలసీమకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టుల విషయం, కల్తీ సారా విషయం చాలా ప్రధానమైనవి. కల్తీ సారా రాష్ట్రం మొత్తం ప్రవహిస్తున్నది దీని వలన పేదల ప్రాణాలు పోతున్నవి. ఇది ప్రభుత్వానికి పట్టడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎలౌవ్ చేయను. టైమ్ వేస్ట్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు (భమ్మం) :- రాయలసీమ ప్రజలు ఆశతో వచ్చారు. రెండు మాటలు చెప్పనియ్యండి.

మిస్టర్ స్పీకర్ :- 304 నోటీసు క్రింద ఇవ్వండి. ఎలౌవ్ చేస్తాను.

శ్రీ.ఇ ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) :- రాయలసీమ ప్రజలు పెండింగ్ ప్రాజెక్టుల గురించి చెప్పుకోడానికి దాదాపు 10 వేల మంది అసెంబ్లీ ముందుకు వచ్చారు.

మిస్టర్ స్పీకర్ :- జీరో అవర్ ఉన్నది. అప్పుడు రెయిజ్ చేయండి. లేకపోతే 304 క్రింద నోటీసు ఇవ్వండి.

శ్రీఎం. కోదండరెడ్డి :- 304 క్రింద నోటీసు ఇస్తే న్యాయం జరగదు. ఆ విధంగా చర్చ చేసుకుంటే సమాధానం రాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- 10 గంటలకు క్వశ్చన్ అవర్ క్లోజ్ చేయాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- పేదల ప్రాణాలు పోతున్నాయి. ఈ విషయం మీద ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదా ? ప్రాహిబిషన్ ఎవరి గురించి పెట్టారు ? మనుష్యుల ప్రానాలు తీయడానికా? లేకపోతే తెలుగు దేశం పార్టీ వాళ్ళు సామ్ములు చేసుకోడానికా ? ఈ ప్రభుత్వానికి ఏ నిషేధంమీద శ్రద్ధ లేదు. పేదల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎలౌవ్ చేయను. క్వశ్చన్ నెం. 3598.

శ్రీ ఎం. కోదండరెడ్డి : అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ :- బడ్జెట్ మీద అవకాశం వస్తుంది. డిమాండ్స్ మీద చర్చ వస్తుంది. 304 క్రింద నోటీసు ఇవ్వండి. దానిని అడ్మిట్ చేస్తాను. ఇవాళే అర్జర్ట్‌మెంట్ మోషన్స్ తీసుకోవాలంటే బిజినెస్ అంతా వాయిదా పడుతుంది. సారీ. క్వశ్చన్ 3598.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

కామారెడ్డి వద్ద సబ్ - స్టేషనును మంజూరు చేయుట

51 -

*3768 - శ్రీ జి. గోవర్ధన్ (కామారెడ్డి) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కామారెడ్డి పట్టణంలో యిప్పుడున్న సబ్ - స్టేషను విద్యుత్ సరఫరా గిరాకీని తీర్చలేక పోతున్నదా;

(ఆ) కామారెడ్డి వద్ద కొత్త 33/11 కె.వి. సబ్ - స్టేషనును మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ; అయినచో ; దాని వివరములెవ్వి ?

ముఖ్యమంత్రి తరపున భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :-

(అ) అవునండీ.

(ఆ) కామారెడ్డిలో ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషను యొక్క విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరు సామర్థ్యాన్ని పెంచడం కోసం దానిని ప్రపోసు చేయడమవుతున్నది. అందువల్ల సాంకేతిక పరిశీలనలపై కామారెడ్డిలో ఒక ప్రత్యేక 33/11 కిలోవాట్ల సబ్- స్టేషనును ఏర్పాటు చేయనవసరం లేదు.

ఓగేరు డ్రెయిను కోసం సొమ్ము మంజూరు చేయుట

52 -

*3598 (ఎక్స్) - శ్రీ డి. నరేంద్ర కుమార్ (పాలకొల్లు) :- పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పెదనందిపాడు , రాజుపాలెం, గ్రామరీచిల మధ్య ఓగేరు డ్రెయిను పనులకు ఇంతవరకు చేపట్టని విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, అందుకు గల కారణాలెవ్వి;

(ఇ) అందుకోసం సొమ్ము మంజూరు చేయడం జరిగిందా; అయినచో దానిని ఎప్పుడు పూర్తి చేస్తారు ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ) లేదండి. పెదనందిపాడు, రాజుపాలెం ప్రాంతం మధ్య ఓగేరు వాగు డ్రెయినుపై చేపట్టిన 17 పనులలో నుండి 4 పనులు పూర్తయ్యాయి. 8 పనులను కొంత వరకు చేపట్టడమయింది. మిగిలిన 5 పనులను ప్రారంభించలేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) అవునండి . 1990 -91 సంవత్సరంలో రూ 110.815 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. భూసేకరణ సమస్యల మూలంగానూ పనులు ముగింపు మందకొడిగా సాగుతున్నందువల్లనూ పనిని పూర్తి చేయడం జరగలేదు. ప్రస్తుత ఎన్. ఎస్. ఆర్. ప్రకారం సవరించిన అంచనాలు. తయారవుతున్నాయి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- అధ్యక్షా , పెదనంది పాడు, రాజుపాలెం ప్రాంతం మధ్య ఓగేరు డ్రెయిను పనులు డ్రెయినేజ్ బోర్డు ఆమోదం పొంది రు. 197. 19 లక్షలకు ఆమోదం ఇవ్వడం జరిగింది. తరువాత ఓగేరు వాగు పై భాగం పైన అలాగే క్రింది నుంచి నల్లమల అని పిలుస్తారు. కృష్ణా నదిలో క్రింద నల్లమల పైన సి. ఇ.ఆర్. పి క్రింద అలాగే డ్రెయినేజి విభాగంలో పనులుచేపట్టడం జరిగింది. ఓగేరు డ్రైన్ పై 3944 కిలోమీటర్ల మధ్యలో ఇలాంటి పనులు చేపట్టక పోవడం మూలాన వర్షాలు వచ్చినప్పుడు. వరదలు వచ్చినప్పుడు దిగిపోవడం జరుగుతూ వున్నది. 17 రీచీలపై పనులు ఇవ్వడం జరిగిందని మంత్రివర్యులు చెప్పారు. ఆ కిలోమీటర్ దానిలో రెండు పనులు మాత్రం పూర్తి చేయడం జరిగింది. మిగతా పనులన్నీ కూడా ల్యాండ్ ఎక్విజేషన్ ప్రాబ్లం మూలాన ఇంతవరకు ఏ పని చేపట్టడం జరగలేదు. అలాగే

1990 -91 వ సంవత్సరంలో రు. 110 లక్షల మొత్తాన్ని ఇస్తూ నిధులు మంజూరు చేశామని చెబుతున్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం నుంచీ ఎలాంటి నిధులు రాని మూలంగా ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి చేయకపోవడం మూలాన 6 కిలోమీటర్లు 5 కిలోమీటర్లు ఎలాంటి పనులు చేపట్టకపోవడం మూలాన ఈ ప్రాంత రైతులుపంట నష్ట పోతున్నారు. కనీసం దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్యులు ఈ సభలో స్పష్టమైన హామీ ఇచ్చి ఆ ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ఓగేరు డ్రెయిన్‌కు సంబంధించి గతంలో జరిగిన లాప్‌సెస్ వలన, అదే విధంగా ల్యాండ్ ఎక్విజేషన్ ప్రాజ్ఞం వలన 5 పనులు మిగిలిపోయాయని చెప్పాను. 4 పనులు మధ్యలో ఆపేశారు. మిగతా 8 పనులు కూడా చేపట్టడానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రావిజన్ కల్పిస్తున్నది.

9.10 ఉ॥

Mr. Speaker :- Whatever points you want to raise you can do the same in Budget Discussion.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ల్యాండ్ ఎక్విజిషన్‌కి సంబంధించిన సమస్యల గురించి గౌ. సభ్యులకు తెలుసు. దానికి సంబంధించిన సమస్యలు లేకుండా వెంటనే ల్యాండ్ ఎక్విజిషన్, మిగతా 8 పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఉద్యోగాల కోసం బూటకపు ఎస్.సి., ఎస్.టి. ధృవ పత్రాలను దాఖలు చేయుట

53 -

*554 (ఇ) - సర్వశ్రీ శ్రీ డి.ఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్), జి. విజయరామారావు (గజ్వేల్), ఎస్. విశ్వాధం (బుగ్గారం), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), బి. సత్యానందరావు (కొత్తపేట) :- సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బూటకపు ఎస్.సి., ఎస్.టి. ధృవ పత్రాలను దాఖలు చేసిన వ్యక్తులు గణనీయమైన సంఖ్యలో ఉద్యోగాలను సంపాదించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ధృవపత్రాల యదార్థతను సరిచూచుటకై విచారణ కోసం నిర్దేశించిన కేసుల సంఖ్య ఎంత, బూటకపు ధృవపత్రాలను జారీ చేసినందుకు, దాకలు చేసినందుకుగాను ఆయా వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి) :- (అ) లేదండి. చెప్పుకోదగినన్ని కేసులు నమోదు కాలేదు. కాని, నామ మాత్రపు కేసులు మాత్రమే ప్రభుత్వానికి నివేదించడమయింది.

(ఆ) కుల ధృవ పత్రాల యదార్థతను పరిశీలించేందుకు ఈరోజు వరకు షెడ్యూలు కులాలకు సంబందించిన 188 కేసులను సాంఘిక సంక్షేమ శాఖ కమీషనరుకు షెడ్యూలు తెగలకు సంబంధించిన 1129 కేసులను గిరిజన సంక్షేమ శాఖ కమీషనరుకు నిర్దేశించడం జరిగింది. జిల్లా కలెక్టరు / సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టరు ద్వారా ఈ కేసులలోని అభ్యర్థుల సాంఘిక స్థితిని గురించి స్థానికంగా విచారణను నిర్వహించేందుకు

చర్యలను తీసుకోవడమయింది. షెడ్యూలు కులాలకు చెందిన 36 కేసులకు సంబంధించి విచారణలను పూర్తి చేయడం జరిగింది. వీటిలో 31కేసులు యథార్థమైనవిగాను, 5 కేసులు తప్పుడివిగాను కనుగొనడమయింది. మిగతా 152 కేసుల విషయంలో విచారణలను వేగితరం చేయడమవుతున్నది. షెడ్యూలు తెగల వారి విషయంలో 866 కేసులకు సంబంధించి విచారణలను పూర్తి చేయడమయింది. ఇందులో 694 క్లెయిములు సక్రమంగా వున్నట్లు కనుగొనడం జరిగింది. 172 కేసులలో క్లెయిములు తప్పుడివిగా ఉన్నట్లు కనుగొనడమయింది. 263 కేసులు విచారణలో ఉన్నాయి. తప్పుడు ఎస్.సి., ఎస్.టి. కుల ధృవ పత్రాలను కలిగివున్న వారికి విచారణలు పూర్తి అయిన వెంటనే 15-9- 1973 తేదీగల ఉపాధి కల్పన, సాంఘిక సంక్షేమ శాఖ ఎంఎస్ .నెం. 164 జి.వో ప్రకారం క్రిమినలు ప్రాసిక్యూషనును ప్రారంభిచడంతో పాటు, సంబంధిత ఉద్యోగిపై క్రమశిక్షణ చర్యలను తీసుకోవలసిందిగా యజమానిని /శాఖను కోరడమవుతుంది. 19-12-88 తేదీగల సాంఘికసంక్షేమ (జి) శాఖ ఎంఎస్ నెం. 282 జి.వో ప్రకారం, జారీ అయిన కుల ధ్రువపత్రాలను రద్దు చేయవలసిందిగా జిల్లా కలక్టర్లను ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా 28-11-1986 తేదీగల సాంఘిక సంక్షేమ (జె 2) శాఖ ఎంఎస్ నెం. 289 జి.ఓ ప్రకారం, అప్పుడు ఎస్.సి. ఎస్.టి కుల ధృవ పత్రాలను జారీచేసే ధ్రువీకరణాధికారిపై క్రమశిక్షణ చర్యలను తీసుకోవలసిందిగా అట్టి అధికారి యొక్క కార్యాలయ శాఖాధిపతిని కూడ అదేశించడమయింది.

శ్రీ ఎస్. విశ్వనాధం :- అధ్యక్షా 172 కేసులు తప్పుడు కేసులు ఉన్నాయని చెప్పారు. సంబంధితుల మీద క్రమశిక్షణా చర్య తీసుకోవడం కాదు. వారిని ఉద్యోగాల నుంచి తీసేస్తారా? ఆ రకంగా తప్పుడు సర్టిఫికేట్స్ ఇచ్చిన వారిని ఉద్యోగాల నుంచి తీసెయ్యాలి. క్రమశిక్షణా చర్య వల్ల ఉపయోగం లేదు. కేవలం ఎస్.సి. ఎస్.టి.ల పేరుతో చాలామంది ఉద్యోగాలు పొందడం డాక్టర్సుగా ఇంజనీర్సుగా పెద్ద చదువులు దొంగ సర్టిఫికెట్‌తో చదవడం జరుగుతోంది. కనుక కఠినమైన చర్యలు ఏవయినా తీసుకుంటారా?

శ్రీ కడియం శ్రీహరి :- క్యాస్ట్ సర్టిఫికెట్స్ తప్పుడివి అయితే, ఆ విధంగా విచారణలో తేలితే, వాటిని క్యాన్సిల్ చేసే అధికారం కలెక్టర్సుకు కల్పించడం జరిగింది. ఇష్యూ చేసిన అధికారి మీద తీసుకున్న అభ్యర్థి మీద కూడా క్రిమినల్ ప్రాసీజర్ క్రింద చర్యను ఇనిషియేట్ చెయ్యడానికి కలెక్టర్లకు. ఆయా శాఖలకు సరైన ఆదేశాలు అధికారాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్. విశ్వనాధం :- అధికారాలు ఇస్తే, విచారణ చేస్తేచాలదు. న్యాయం జరగదు. న్యాయం జరిగేట్లు చెయ్యాలి.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :- ఎస్.సిలకు సంబంధించి 5 కేసులు ఎస్.టి.లకు సంబంధించి 172 కేసులు తప్పుడివి ఉన్నట్లు చెప్పారు. ఇవి ఏ ఏ సంవత్సరాలలో కనుగొన్నారు? జారీ చేసిన అధికారుల మీద ఏం చర్యలు తీసుకున్నారు ? ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎప్పుడు జారీ చేసి ఉంటారు ? ఎప్పుడు కనుగొన్నారు? ఏ కేడరీ అధికారుల మీద చర్యలు తీసుకొన్నారు ?

శ్రీ కడియం శ్రీహరి :- ఎస్.టి.లకు సంబంధించి 172 కేసులు తప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చినట్లు గుర్తించడం జరిగింది. 57 క్యాస్ట్ సర్టిఫికేట్స్‌ను రద్దు చెయ్యడం జరిగింది. 82 కేసులకు సంబంధించి ఇంకా కలెక్టర్స్ నుంచి సమాచారం లేదు. 12 మంది మీద డిసిప్లినరీ యాక్షన్ ఇనీషియేట్ చేశాము. 32 కేసులలో కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. ఇయర్‌వైజ్ బ్రేకప్ ఆదిగారు నావద్ద లేదు. మూడు రోజులలో గౌరవ సభ్యులకు అందచేస్తాను.

శ్రీ ఎం కోదండరెడ్డి :- గౌరవ మంత్రిగారు అంకెలు ఇచ్చారు. ఈ కేసులన్నీ ఏ సంత్సరంలో నమోదయినాయి ? ఎప్పటి నుంచీ పెండింగ్‌లో ఉన్నాయి ? హరిజన , గిరిజన యువకులకు సంబంధించిన ఉద్యోగాలు ఈ విధంగా ఉండడం వల్ల ఇవ్వలేకపోతున్నారు. ప్రాథమిక స్థాయిలోనే వీటిని ఆపడానికి గాను సర్టిఫికేట్ ఇచ్చేటప్పుడే జాగ్రత్త పడాలి. అధికారులు ఇస్తున్నారు. ఇదొక పెద్ద రాకెట్. ఈ రకంగా కాదు. ప్రాథమిక స్థాయిలోనే కఠినమైన చర్యలు తీసు కోడానికి ప్రయత్నం చేస్తారా? ఈ రకంగా తప్పుడు సర్టిఫికెట్స్ పొందిన వారు రాష్ట్రంలో ఇప్పటికే ప్రమోషన్సు పొందారు. దాదాపు రిటైర్‌మెంట్‌కు సిద్ధంగాఉన్నారు. వారి మీద ఏరకంగా చర్య తీసుకుంటారు ? ఏ సంవత్సరంలో నమోదయిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయి ? ప్రాథమిక స్థాయిలోనే ఆపే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కడియం శ్రీహరి :- వెంకటేశ్వరరావుగారు ఇయర్ బ్రేకప్ అడిగారు. మూడు రోజులలో తప్పకుండా ఇస్తాను. ప్రాథమిక స్థాయిలోనే ఈ సర్టిఫికెట్స్ చూడాలని ఉద్యోగాలలోకి వచ్చే ముందే వెరిఫికేషను చెయ్యాలని ఉన్నారు. 1980లో ట్రయిబల్ వెల్‌ఫేర్ సెల్ అని కాన్‌స్టిట్యూట్ చేశాము. విద్యాయసంవత్సరంలో అడ్మిషన్స్ జరిగేటప్పుడు, ఉద్యోగాలలో జాయిన్ అయ్యేటప్పుడు దీనికి రిఫర్ చెయ్యడం జరుగుతుంది. వారు వెరిఫై చేసి క్లియరెన్స్ ఇస్తేనే అడ్మిషన్స్ కానీ , ఉద్యోగాలు కానీ లభిస్తాయి. ఆవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇంకా స్ట్రెంథెన్ చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు) :- చాలా వరకూ విశాఖపట్టణంలో ఎస్.సి, ఎస్.టి బోగస్ సర్టిఫికేట్స్ ఉన్నాయి. సెంట్రల్ గవర్నమెంట్‌కి చెందిన బి.హెచ్.వి.పి స్టీల్ ప్లాంట్‌లలో చాలావరకూ ఈ రకంగా బోగస్ సర్టిఫికేట్స్ ఉన్నాయి. నేను ఎస్.టి. కమిటీ ఛైర్మన్‌గా ఉండగా చూశాను. ఎన్ని కేసులు రిఫర్ చేసినా, యాక్షన్ లేదు. ట్రయిబల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి పంపినా వారి మీద చర్య తీసుకునే అధికారం లేదు. ఆ అధికారాలు కావాలి. తప్పుడు సర్టిఫికేటు వచ్చిన వారిని అరెస్టు చెయ్యాలి. వారిని వెంటనే ప్రాసిక్యూట్ చేయాలి.

శ్రీ కడియం శ్రీహరి :- 1993లో చట్టం తయారు చేశారు. అది జి.వోగా రావాలి. సుప్రీంకోర్టు ఈ మధ్య ఇటువంటి క్యాస్ట్ సర్టిఫికేట్స్ విషయంలో ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. దాని ప్రకారం ఇష్యూ చేసిన అధికారి మీద. ఉభ్యర్థి మీద కూడా కఠిన చర్య తీసుకొనే అవకాశం ఉంది. వెంటనే అరెస్టు చేసి, ప్రాసిక్యూట్ చెయ్యవచ్చు. జి.వో ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. సుప్రీంకోర్టులో ఒక కేసు పెండింగ్‌లో ఉంది. అది ఫైనలైజ్ కాగానే జి.ఓ ఇస్తాము వెరిఫికేషన్‌కి వచ్చిన కేసులు చాలా పెండింగ్ లో ఉన్నాయి. వీటన్నిటి మీద ఏప్రిల్ చివరకు (1997) పూర్తి సమాచారం ఇస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాము.

శ్రీ ఎం. బి. చౌహన్ (దేవరకొండ) :- బోగస్ సర్టిఫికెట్స్ ఇచ్చిన వారి మీద విచారణ చేస్తున్నాం అని అన్నారు. సంతోషం. ఎస్.సి., ఎస్. టి. బోగస్ సర్టిఫికెట్స్ రెవిన్యూ అధికారులు ఇష్యూ చేసేవారు. డిపార్ట్‌మెంట్స్‌లో ఉద్యోగాలలో జాయిన్ అవుతారు. ఆ తరువాత మీ నోటీసుకి వస్తే విచారణ చేస్తారు. వీటి మీద డిసెంబర్, 12న ముఖ్యమంత్రిగారు చెప్పారు. బోగస్ సర్టిఫికేట్స్ మీద ప్రశ్న వేశాము. రాబోయే సెషన్‌లో చట్టం తెస్తామన్నారు. ఇష్యూ చేసిన అధికారి మీద కఠినంగా చర్య తీసుకోవాలి 1993లో కేంద్రం చట్టం చేసింది. జి.వోగా తెస్తామని సి.ఎం గారు హామీ ఇచ్చారు. ఈసెషన్‌లో తెస్తారా?

9.20 ఉ॥ ఇప్పుడు ఎట్లా ఉందంటే ఇల్లు కట్టుకున్న తరువాత బావి త్రవ్వుకొన్నట్లుగా ఉంది. ముందే బావి త్రవ్వుకొనేట్లు చూడాలి. ఆ విధంగా చేయండి సార్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :- అధ్యక్షా, మంత్రి గారు ఇప్పుడు 203 కేసులు కనుక్కోబడ్డాయని చెప్పారు. కాబట్టి ఉద్యోగాలు చేస్తున్న వారిని ఉద్యోగాల నుండి తక్షణమే సస్పెండ్ చేయండి. అట్లాగే, విద్యను అర్హించే వారి సర్టిఫికేట్స్‌ను రద్దు చేయాలి కదా. అట్లాగే తప్పుడు సర్టిఫికేట్స్ ఇచ్చిన వారిని, సర్ చట్టం వచ్చిన తరువాత వారి మీద క్రిమినల్ కేసులు పెట్టండి కాని, ఇప్పుడు మాత్రం వెంటనే సస్పెండ్ చేయవచ్చు కదా. సస్పెండ్ చేయడానికి ఏమిటండీ ఇబ్బంది? మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (బైరతాబాద్) :- అధ్యక్షా, ఈ బోగస్ సర్టిఫికేట్స్ ఇచ్చే దాంట్లో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి 188 అని, షెడ్యూలు తెగలకు సంబంధించి 1129 కేసులు కనుక్కోవడం జరిగిందని చెప్పడం జరిగింది. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ విధంగా తప్పుడు సర్టిఫికేట్లు సంపాదించి ఉద్యోగాలు చేసే వాళ్లలో కొంతమంది ఐ.ఎ.ఎస్. లు ఐ.పి.ఎస్‌లు కూడా ఉన్నారు. వారికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తున్నది. వారి పై ఎటువంటి చర్య తీసుకోలేదు.

శ్రీ కడియం శ్రీహరి :- స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మీ దగ్గర లిస్ట్ ఉంది కదా. ఆన్సర్‌లో 188 ఎస్.సి. కేసులు, 1129 ఎస్.టి. కేసులున్నట్లు చెప్పారు కదా. అందులో ఎవరెవరు ఉన్నారో చెప్పండి. అందులో కొంత మంది ఐ.ఎ.ఎస్.లు , ఐ.పి.ఎస్ లు ఉన్నారు. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత కూడా వారికి ఈ ప్రభుత్వం రక్షణ కల్పిస్తున్నది. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇంతకు ముందు కూడ ఇటువంటి కేసులు వచ్చినప్పుడు ఎంక్వయిరీ అయిందా? అయినా తరువాత. ఎటువంటి చర్యలు తీసుకొన్నారు? ఎంత మంది ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులున్నారో తెలియ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చర్ల) :- అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి మంత్రిగారు సమాధానం చెపుతూ 36 కేసులకు సంబంధించి విచారణ పూర్తయిందని చెప్పారు. అందులో 31కేసులు యదార్థమైనవిగాను, 5 కేసులు తప్పుడుగానూ నిర్ధారించడం జరిగిందని చెప్పారు. ఆ అయిదుగురు పేర్లను తెలుసుకోవాలని కోరుకుంటున్నాను. అట్లాగే, ఇటువంటి కేసులు చాలా ఉన్నాయి. నాట్ ఓన్లీ ఇన్ దిస్ డిపార్ట్‌మెంట్ బట్ ఆల్సో ఇన్ అదర్ డిపార్టుమెంట్స్. కోర్టులకు వెళ్లిన తరువాత జరగుతున్నది ఏమిటో ప్రభుత్వానికి తెలుసా? ప్రభుత్వపరంగా ఉన్న గవర్నమెంట్ ప్లీడర్స్ ఇటువంటి కేసుల్లో పెరఫెక్ట్‌గా లేరు. వారు ఏ విషయాన్ని కూడా పట్టించుకోరు. అది అందరికీ తెలిసిన విషయమే. ఎప్పుడయితే ఇటువంటి కేసులు వస్తాయో, ప్రభుత్వపరంగా వెంటనే జి.పీలకు కూడా ఇన్‌ఫార్మ్ చేయవలసిన అవసరంఉంది. అదే విధంగా జి.పిలు కేవియట్ చేసుకోవాలి. ఆవిధంగా కేవియట్ వేసారా? ఒకవేళ వేయకపోతే కొంతమంది కోర్టుకు వెళ్లారని చెప్పారు. కోర్టుకు వెళ్ళిన తరువాత కోర్టు నుండి ఆర్డర్స్ ఎప్పుడు వచ్చాయి ? మీరు కౌంటర్స్ ఫైల్ చేశారా అని నేను మీ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కె. జయరాం (సింగనమల) :- అధ్యక్షా, షెడ్యూల్డు కులాల వారిని షెడ్యూల్డు జాతుల వారిని ముందు కు తీసుకొని పోవాలనే సదుద్దేశ్యంతో రిజర్వేషన్ సిస్టమ్స్ ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే దానిని కూడ దోచుకొనే వ్యవస్థ ఇక్కడ ఉండటం చాల దురదృష్టకరం. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెపుతూ, కొన్ని కేసుల్ని డిటెక్ట్ చేయడం జరిగిందని చెప్పారు.

కాబట్టి ఇటువంటి కేసుల పరిష్కారం కొరకు ఒక టైమ్-బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుంటేనే పరిష్కారమవుతుంది. లేకపోతే మూడు, నాలుగు సంవత్సరాల పాటు కేసులు నడుస్తూ ఉంటే ఫలితం లేకుండా పోతుంది. రెండవది, వెరిఫికేషన్ సెల్ ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత, దాని వెరిఫికేషన్ కొరకు తిరిగి ఆ సర్టిఫికేట్ జారీ చేసిన అధికారినే పంపించడం జరుగుతున్నది. అట్లాగే పంపిస్తే న్యాయం జరగదు. అతన్నే పంపిస్తే తాను ఇచ్చిన సర్టిఫికేట్‌నే సమర్థించుకొంటాడు. తప్ప వేరే రకంగా సర్టిఫికేట్ ఇవ్వడం జరగదు. కాబట్టి దీనికి వేరే విధానాన్ని కనుక్కొని సర్టిఫికేట్స్ వెరిపై చేయిస్తే నిజా నిజాలు బయటపడే అవకాశం ఉంది.

శ్రీ ఎం.బి చౌహాన్ :- సార్, చట్టం తెస్తామన్నారు.

శ్రీ ఆర్ గాంధీ (దేవరకొండ) :- అధ్యక్షా, క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇష్యూ చేసేటప్పుడు కొంత మంది ఎం,ఆర్.ఓలు "యాజ్ పర్ రెవిన్యూ ఎంక్వయిరీ" అని సర్టిఫికేట్ ఇస్తారు. మరి కొంత మంది ఎం. ఆర్.ఓలు "యాజ్ పర్ స్కూల్ రికార్డ్ లేదా టి.సి." అని చెప్పి ఇష్యూ చేస్తూ ఉంటారు. కాబట్టి దీంట్లో దేనిని మీరు ఒప్పుకుంటారో తెలియచేయాలి. ఒక విద్యార్థికిచ్చిన టి.సి.లో "హిందూ అది ద్రావిడ" అని ఇచ్చి అతను క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందినవాడని.

మిస్టర్ స్పీకర్ :- దటీజ్ ఏ డిఫరెంట్ ఇష్యూ.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :-సార్ మంత్రిగారిని సమాధానం చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్ :- ప్రతి మెంబర్ అడగాలనుకొంటున్నారండీ. అడగనీయండి. మీరు అడిగిన వాటికి సమాధానాలు రాకపోతే మీరు మళ్ళీ అడగవచ్చు. విద్యాసాగర రావు గారు మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, తప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇష్యూ చేసే వారిని శిక్షించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇచ్చిన వారిలో కొంతమంది రిటైర్ కావచ్చు. కొంత మంది చనిపోవచ్చు. అది వేరే అంశం. దాని మీద చర్య తీసుకోండి. కాని మంత్రిగారు శాసనసభలో కొన్ని ఫిగర్స్ చెప్పారు. ఆ ఫిగర్స్ ప్రకారం క్యాటగిరివైజ్ చేసి, తప్పుడు కుల ధృవీకరణ పత్రాలను పొంది ఎంత మంది ఉద్యోగాలు చేస్తున్నారు? ఎంత మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. ఎంత మంది ఉన్నత విద్యను ప్రొఫెషనల్ కోర్సులను చదువుతున్నారో క్యాటగిరివైజ్ సమాచారం మంత్రిగారి వద్ద ఉంటే ఆ సమాచారం చెప్పమనండి. రెండవది, మంత్రిగారు చర్యలు తీసుకొంటామంటున్నారు అయితే దీనికి ఒక ఐ.ఎ.ఎస్. వంటి స్పెషల్ ఆఫీసర్‌ను కాని ఒక కమిటీని కాని వేస్తే కాని సమస్య పరిష్కారం కాదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లోనే ఇబ్బంది పడుతుంటే ఈ దొంగ కుల ధృవీకరణ పత్రాలతో మరో ఇబ్బంది వచ్చి పడుతున్నది. కాబట్టి దీనిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- గౌరవ సభ్యుల యొక్క అందోళనతో కొంత మేరకు నేను కూడా ఏకీభవిస్తున్నాను. తప్పుడు కులధృవీకరణ పత్రాలు తీసుకొని,ఉద్యోగాల్లో చేరుతున్న మాట వాస్తవం. అటువంటి ప్రభుత్వ దృష్టికి రాగానే వెరిపై చేయిస్తున్నాం. 1993 లోనే ఒక చట్టాన్ని తీసుకొని వచ్చాం. మళ్ళీ ఇప్పుడు అసెంబ్లీలో కొత్తగా చట్టం తీసుకొని రావలసిన అవసరం లేదు. అయితే సుప్రీంకోర్టు నుండి ఒక జడ్జిమెంట్ వచ్చింది. ఏ స్టేయి ఆర్డర్ క్యాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వాలనేఅంశం మీద సుప్రీం కోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. ఏమి ఇచ్చిందంటే "నాట్ లెస్ దాన్ ది ర్యాంక్ ఆఫ్ ఆర్.డి.వో" అని చెప్పింది. అయితే ఆంధ్ర ప్రదేశ్ [illegible]

ఇబ్బంది కరమైన పరిస్థితి వచ్చింది. ఇక్కడ ఆల్రెడీ ఒక సిస్టమ్ ఉంది. ఎం. ఆర్.ఓ.ల ద్వారానే సర్టిఫికేట్స్ జారీ చేస్తున్నాం. ఆర్.డి.వోల ద్వారా ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ఎస్.సీ. ఎస్.టి. వెనుకబడిన తరగతుల వారు సర్టిఫికేట్స్ తీసుకోవడం ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో ఇప్పుడు ఉన్న సిస్టమ్‌నే కంటిన్యూ చేస్తూ సుప్రీంకోర్టులో అపీల్ పైల్ చేశాం. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత 1993లో చేసిన జడ్జిమెంట్‌కు అనుగుణంగా జి.వో జారీ చేస్తాం. అదే విధంగా తప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇష్యూ చేసిన అధికారులపై చర్యలు తీసుకొనే విధంగా జి.వో కూడా ఇష్యూ చేస్తాం. వీ ఆర్ వెయిటింగ్ ఫర్ డైరక్షన్ ఫ్రమ్ ది సుప్రీం కోర్టు. అఫిడవిట్ ఈజ్ పెండింగ్....

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- సార్ .. నేను అడిగినదానికి సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ :- చెప్పనీయండి.

శ్రీ కడియం శ్రీహరి :- సభ్యులు అడిగిన వాటన్నింటిని కన్సాలిడేట్ చేసి చెపుతున్నాను. దయచేసి వినండి.

శ్రీ ఎం.వి. మోహన్ :- 1993 లోచట్టం చేసింది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకు .

శ్రీ కడియం శ్రీహరి :- కాదు.మన ఎ.పి. గవర్నమె ం ట్ చేసింది. రెండవది, ట్రైబల్స్ స్టాటస్ వెరిఫికేషన్ సెల్ అని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో ఉంది. అదే విధంగా షెడ్యూల్డు కులాలకు సంబంధించి కూడ ఒక సెల్ ఉన్నది. ఈ రెండు సెల్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసి, కావలసిన "పర్సానల్"ను ఏర్పాటు చేసి ఫండ్స్ కూడ ఏర్పాటు చేసి, ఈ రెండు సెల్స్ ద్వారా తప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్స్ వెరిఫై చేయించి , వారి మీద వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. మూడవది. ఎప్పుడయితే క్యాస్ట్ సర్టిఫికేట్ తప్పుడు సర్టిఫికేట్ అని నిరూపణ అయిందో, వెంటనే క్యాస్ట్ సర్టిఫికేట్ రద్దు చేస్తున్నాం. రద్దు చేయడమే కాకుండా ఉద్యోగంలో చేరినట్లయితే సదరు ఉద్యోగిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతున్నది. దాంట్లో ఫర్దర్‌గా ఏమీ ఉండదు. మేము యాక్షన్ తీసుకొంటాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఎంత మందిని ఉద్యోగంలో నుండి తొలగించారు, ఎంత మందిని సస్పెండ్ చేశారు ?

మిస్టర్ స్పీకర్ : ఆన్సర్‌ను పూర్తి చేయనీయండి, మధ్యలో అడిగితే ఎట్లా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- కాట్యగిరీవైజ్ చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ ఎం.వి. మోహన్ :- మీరు ఉద్యోగాల్లో నుండి తొలగించలేదు.

9.30 ఉ॥ శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ కాస్టు సర్టిఫికెట్ యిష్యూ సుప్రీంకోర్టులో వుంది. ఆర్.డి.ఓ. యివ్వాలా ఎం.ఆర్.వో. యివ్వాలా అనేది ఆర్.డి.ఓ. కాదు ఎం.ఆర్.ఓ. అయితే సులభంగా వుంటుందని సుప్రీంకోర్టుకు వెళ్లాం. అపీలు జరుగుతోంది. సభ్యులు అందోళన చెందుతున్నారు ఈ దొంగ సర్టిఫికెటు విషయంలో. ఈ దొంగ సర్టిఫికెటు యిచ్చిన వారిపైన, పొందిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. ఈ సెషను లోపున పెండింగు వున్నవి డీటెయిల్సు మీ ముందు పెడతాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- ఈ కాస్టు సర్టిఫికెట్సు ఆర్.డి.ఓ. యిష్యూ చేయాలా లేక ఎమ్మార్వో యిష్యూ చేయాలా అనే విషయం సుప్రీంకోర్టులో పెండింగు వుందంటున్నారు.

ముఖ్యమంత్రి గారు చెప్పారు. అయితే, ఆర్.డి.ఓ.నే పెట్టుకోవచ్చు కదా? ఇందులో కొద్దిమంది ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు వున్నారు. వాళ్లు దొంగసర్టిఫికెట్లు తీసుకున్నారు. వాళ్ల పేర్లు చెప్పండి. 188 పేర్లున్నాయి. 1129 మంది గిరిజనులున్నారు. కొద్దిమంది పేర్లయినా చెప్పండి. ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. ఆఫీసర్సు కొంతమంది దొంగసర్టిఫికెట్లుతో కేసులు నడుస్తున్నవాళ్లున్నారు. డెసిషన్సు యిస్తున్నారు. పేర్లు చెప్పమనండి. ఈ గవర్నమెంటు, ఈ సి.ఎం. వాళ్లని రక్షిస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఎవరినీ దాచవలసిన ఆవసరం లేదు. ఎవరినీ షీల్డు చేసే సమస్య లేదు. నేనే స్పష్టంగా చెబుతున్నాను. రెండు రోజుల లోపు, ఎవరు వున్నారో ఆ డ్రేక్షన్ మీ ముందు పెడతాను. ధరోగా డిస్కస్ చేయండి. ఏమి యాక్షను తీసుకుందామో అందరం నిర్ణయించుదాం. ఇందులో దాపరికాలు ఏమీ లేవు.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- ఇందులో మాట్లాడేదేముందండీ? యాక్షను తీసుకోమనండి.

రాష్ట్రంలోని యునానీ కళాశాలలు

54 -

*3598 - (డి) - శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట) :- వైద్య ఆరోగ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) రాష్ట్రంలోని యునానీ కళాశాలల సంఖ్య ఎంత ; పి.జి కోర్సులలో గల మొత్తం సీట్ల సంఖ్య ఎంత ;

(ఆ) సీట్ల సంఖ్యను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా.ఎన్. జనార్దన రెడ్డి) :- (అ) రాష్ట్రంలో రెండు యునానీ కళాశాలలు అంటే హైదరాబాదులోని ప్రభుత్వ నిజామియా తిబ్బి కళాశాల కర్నూలులోని ప్రయివేటు యాజమాన్యంలో డా. అబ్దుల్ హక్ యునానీ వైద్య కళాశాలలుపని చేస్తున్నాయి. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులలోని సీట్ల మొత్తం సంఖ్య 26. హైదరాబాదులోని ప్రభుత్వ నిజామియా తిబ్బి కళాశాలలో ఈ క్రింది పాఠ్యాంశాలలో ఉన్నాయి.

1.	మౌలీజాత్	10 సీట్లు
2.	అమ్‌రాజ్ - ఎ - సిస్వాన్ - ఓ-అల్వార్	10 సీట్లు
3.	అద్వీయ	6 సీట్లు
	మొత్తం	26 సీట్లు

(ఆ) లేదండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా నేను మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మొదటి ప్రశ్నకు 26 సీట్లన్నారు. రెండవ ప్రశ్నకు లేదన్నారు. అసలు సీట్ల సంఖ్య పెంచే ప్రతిపాదన లేదన్నారు. ఎందుకులేదు ? ఈ యునాని కళాశాలల్లో పి.జి. కోర్సుల్లో అక్కడ ఉన్న కళాశాలల్లో అరబిక్ లో టీచింగ్ చేస్తున్నారా? ఉర్దూలో టీచింగు చేస్తున్నారా? లేక తెలుగులో చేస్తున్నారా? భారత రాజ్యాంగం ప్రకారం ఏ భారతీయుడైనా యునానిలో ఎడ్మిషను తీసుకోవచ్చా ? తెలుగువాడు తీసుకుంటే వీలు లేదని, అక్కడ ఉన్న ప్రొఫెసర్స్ కక్ష సాధింపుతో పదే పదే 10 సంవత్సరాలు ఫెయిల్ చేస్తున్నారన్న విషయం మీ దృష్టి

వచ్చిందా ? ఇది 10 -20 సంవత్సరాల నుంచి జరుగుతోంది. నేను అడిగిన దానికి సమాధానం రావడం లేదు. ఒక తెలుగువాడు, భారతీయుడు అడ్మిషన్ తీసుకుంటే అక్కడ ఉన్న ప్రొఫెషర్సు కక్ష సాధింపుతో ఫెయిల్ చేస్తున్నారు. కేవలం ఒక వర్గానికి చెందినవారికే యునానీలో ఎడ్మిషన్లు ఇవ్వాలని పాస్ చేయాలని, డిగ్రీలు ఇవ్వాలని ఏహెచ్‌డిలు ఇవ్వాలని చట్టంలో ఉందా ? సవివరమైన సమాధానం కావాలి. అక్కడ కక్ష సాధింపులు జరుగుతున్నాయి.

Mr. Speaker :- Please that is not the subject here. You put the supplementary.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, రెండు కళాశాలలు - అంటే, హైదరాబాదులో నిజామియా తిబ్బి కళాశాల , కర్నూలులో ఒక కళాశాలలో 50 ప్లస్ 50 మొత్తం 100 సీట్లున్నాయి. సీట్ల ప్రాతిపదికపైన సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ మెడిసిన్ నారమ్సు ప్రకారం 26 సీట్లు ఇవ్వడం జరిగింది. బెడ్ స్ట్రెంగ్ పెరిగితే గాని అడిషనల్ సీట్సుకు పర్మిషను తెచ్చుకోలేము. అందువల్ల అది సాధ్యంకాదు. టీచింగు ఉర్దూలో జరుగుతోంది.పక్షపాతం చూపే అవకాశం లేదు. ఉర్దూ తెలిసిన వారెవరైనా అడ్మిషన్సు తీసుకోవచ్చు.

డా. అబ్దుల్ రెహమాన్ ఎస్. (విశాఖపట్నం -1) :- అధ్యక్షా, బాల్‌రెడ్డి గారు భారతీయుడు, తెలుగువాడు అన్నాడు. ఆంధ్ర దేశంలో ప్రతి తెలుగువాడూ మొదట భారతీయుడే. భారతీయులకు అవకాశం లేదని ఆయన అంటున్నారు. ఇది ఎంతవరకూ కరక్టో చెప్పండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి :- ఇది వాస్తవం కాదు. భారతీయులలో ఉర్దూ తెలిసిన వారు ఎవరైనా అడ్మిషను తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ బద్ధం బాల్ రెడ్డి :- భారతీయుడైనా ముస్లిమ్ కాని వాడు అడ్మిషను తీసుకొంటే కక్ష సాధింపులు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- అడ్మిషన్ ఇస్తున్నారా లేదా అడగండి. అది వేరే సబ్జెక్టు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి :- స్పెసిఫిక్ కేసెస్ ఏమయినా వుంటే నా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకుంటాను.

అర్చకులుగా ఎస్.సి.ల నియామకం

55 -

*2284 - శ్రీ ఆర్. గాంధీ (వేపంజెర్ల) :- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా :

(అ) తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానంవారు అనుసూచిత వర్గాల అభ్యర్థులకు అర్చకులుగా శిక్షణను ఇచ్చారా;

(ఆ) అయినచో, ఎందరు అనుసూచిత వర్గాల వారికి అట్టి శిక్షణను ఇచ్చారు;

(ఇ) శిక్షణ పొందిన అను సూచిత వర్గాల అర్చకులకు ఎవరికైనా తిరుమల తిరుపతి దేవస్థానంలోగానీ, రాష్ట్రంలో మరెక్కడైనాగానీ అర్చక పదవినివ్వడం జరిగిందా;

(ఈ) లేనిచో, అందుకుగల కారణాలెవ్వి ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు) :- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) లేదండి.

(ఈ) తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ధర్మప్రచార పరిషత్ క్రింద అర్చకులుగా శిక్షణ ఇచ్చే అటువంటి పథకం ఏదీ లేదు.

శ్రీ ఆర్. గాంధీ :- అధ్యక్షా, గతంలో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం ఈ ఎస్.సి.లకు అర్చకులుగా శిక్షణ ఇచ్చిన మాట వాస్తవం. కాని.టి.టి.డి. వారు మంత్రి గారికి రాంగ్ ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. నేను బ్రైనింగు అయిన వారి లిస్టు ఇస్తాను. తమిళనాడు ప్రభుత్వం దేవాలయాలలో దళితులను అర్చకులుగా నియమించారు.

మిస్టర్ స్పీకర్ :- మన రాష్ట్రం గురించి చెప్పండి. వేరే రాష్ట్రం గురించి ఎందుకు?

శ్రీ ఆర్. గాంధీ :- ఆ విధంగా దేవస్థానాలలో అర్చకులుగా దళితులను నియమిస్తారా? మినిష్టరు గారిని అడుగుతున్నాను. దళితులను తప్పనిసరిగా అర్చకులుగా నియమించడాని ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు :- ఎస్.సి.లకు ప్రత్యేకమైన శిక్షణ ఏదీ లేదు. ఇంటర్వ్యూ చేసినపుడు any person belonging to any community can appear, provided he is a Hindu. As per G.O.Ms No. 1060 Revenue (Endowment I) dated 24.10.89 the rule of reservation will not apply to this unique posts like "Archkaas " and "Veda Pandits "

శ్రీ ఆర్. గాంధీ :- దయచేసి దళితులకు అటువంటి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, మంత్రిగారు 'ప్రొవైడెడ్ ది ఆర్ క్వాలిఫైడ్ అని అన్నారు. వారికి ఈ విధమయిన అవకాశం లేదు కాబట్టి రాజ్యాంగంలో కల్పించబడింది. అర్చకత్వం చేయాలన్నా, వేదాలలో ప్రవేశం, దానిలో సామర్థ్యం కలగడానికి వారికి ప్రత్యేకమయిన బోధనావకాశం ప్రభుత్వం కల్పించాలి. గాంధీగారు చెప్పినట్లు, తెలుగుదేశం ప్రభుత్వం అటువంటి అవకాశం కల్పించడానికి ప్రతిపాదించిన మాట వాస్తవం. మంత్రిగారు లేదని అంటున్నారు. అధికార పక్షం సభ్యుడు చెబుతున్నా మంత్రిగారు ఒప్పుకోవడం లేదు. ఇందులో వైరుధ్యం కనిపిస్తున్నాది. దీనికి సరైన ఆలోచనతో ముఖ్యమంత్రి గారు చేస్తే బాగుంటుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో భవిష్యత్తులో ఎస్.సి. ఎస్. టి. కులానికి చెందినవారు అర్చకులుగా అయ్యే అవకాశం ఉందని మంత్రిగారికి నమ్మకం ఉందా ?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు :- ఎవరయినా అర్హులే. ఎస్. సి. ఎస్.టి.లు కూడా అర్హులే.

గిరిజన సహకార మార్కెటింగ్ సమాఖ్య కు వచ్చిన నష్టాలు

56 -

*3602 (ఓ) సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), జి. వీరశివారెడ్డి (కమలాపురం):- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గిరిజనుల సంక్షేమాభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం గిరిజన సహకార మార్కెటింగ్ సమాఖ్యను నెలకొల్పిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఆ సమాఖ్య గిరిజనుల నుండి ఆముదాలనుకాని, జీడిపప్పును కాని, జిగురును కాని కొనుగోలు చేయకుండా ప్రయివేటు సంస్థల నుండి కొనుగోలు చేయుచున్నదా:

(ఇ) 1995-96 లో సదరు లావాదేవీలలో ఆ సమాఖ్యను అరవైకోట్ల రూపాయిల నష్టం వచ్చిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఈ) అయినచో, గిరిజన సహకార మార్కెటింగ్ సమాఖ్య పనితీరును పటిష్టపరచే విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి గిరిజనులకు సంక్షేమం జరిగేటట్లుగా చూచుటకు చర్యలు తీసుకుంటారా ?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ. జి.నగేష్) :- (అ) అవునండి.

(ఆ) లేదండి. 1988- 89, 1989-90, 1990-91 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని జి.సి.సి నుండి చింతపండు, ఉసిరికాయలు, జిగురు , వ్యవసాయ ఉత్పత్తులు మొదలయిన వాటిని బ్రైఫెడ్ కొనుగోలు చేసింది. దరిమిలా జి.సి.సి నుండి ఏవిధమైన ఫలసాయాన్ని కొనుగోలు చేయటం జరుగలేదు. ప్రైవేటు సంస్థల నుండి చిన్న తరహా అటవీ ఉత్పత్తి / వ్యవసాయ ఉత్పత్తులను బ్రైఫెడ్ కొనుగోలు చేస్తున్నదీ లేనిదీ తెలియదు.

(ఇ) 1995-96 సంవత్సరంలో ఈ సంస్థకు నష్టాలు వచ్చినట్లు జి.సి.సికి తెలియదు.

(ఈ) అవునండి. 1997, జనవరిలో బ్రైఫెడ్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చిన్న తరహా అటవీ ఉత్పత్తి /వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు విషయంలో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఈ రెండు సంస్థలు అంటే జె.సి.సి బ్రైఫెడ్‌లు తీర్మానించాయి.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- అధ్యక్షా, గిరిజనులకు సహాయం చేయడానికి న్యాయం చేయడానికి బ్రైఫెడ్ అనే సంస్థను భారత ప్రభుత్వం వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈ సంస్థను ఉపయోగించుకొని మధ్య దళారులు లాభ పడుతున్నారు. ప్రత్యేకించి ఈ సంవత్సర అంచనాల ప్రకారం ఈ సంస్థ 60 కోట్లు నష్టపోయిందని పత్రికలలో వచ్చింది. ఈ సంస్థకు సంబంధించిన మహబూబ్‌నగర్ కాచిగూడ గోదాములలో క్యాష్టర్ జీడిపప్పు మొదలయినవి సబ్ స్టాండర్డ్ ప్రొడక్ట్స్ నిల్వ ఉన్నట్లు సమాచారం ఉంది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దీనికి స్పెసిఫిక్ ఎగ్జాంపుల్ చెబుతున్నాను. సంతోష్ రిఫైనరీ, బి.పి. ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ రెండు సంస్థలు మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల నుండి క్యాష్టర్ కొనుగోలు చేయడానికి 24 కోట్ల రూపాయల ఎగ్రిమెంట్‌కు ఎంటర్ అయితే ఇప్పటిక్

10 కోట్లు నష్టపోయిందని అంచనా ఉంది. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? బ్రైబల్స్ కోసం ఉద్దేశించబడిన ఈసంస్థకు సంబంధించి నాన్ బ్రైబల్స్ మార్కెట్‌లోకి వెళ్ళి కొనుగోలు చేసి సబ్ స్టాండర్డ్ వస్తువులు గోదాములలో పెట్టి ప్రజాధనం 10 కోట్లు నష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇది కాక ఎం.వి. ఆర్ ఇండస్ట్రీస్ మద్రాసు వారు జీడిపప్పు కొనుగోలుకు సంబంధించి 30 కోట్ల రూపాయలకు ఎగ్రిమెంట్ చేసుకొంటే ఇప్పటి వరకు 20 కోట్లు నష్టపోయిందా? జి.సి.సి.సి అడ్డంపెట్టి కొని జిగురు కొనుగోలు ఎగ్రిమెంట్‌లో మధ్య దళారులు ప్రవేశించి 10 కోట్లు నష్టం చేసిన విషయం మీదృష్టికి వచ్చిందా? ఇందుకు సంబంధించిన వివరాలు మంత్రిగారు లేవని అన్నారు. కాబట్టి ఆ వివరాలు తమ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను.

శ్రీ. జ. నగేష్ :- అధ్యక్షా, ఈ బ్రైఫెడ్‌తో గతంలో జి.సి.సి 5 సంవత్సరాల ఒప్పందం చేసుకొని అందులో 10 వేల క్వింటాల చింతపండు, 22 వేల క్వింటాల జిగురును 25 వేల క్వింటాల జీడిపప్పు, ఇతర అటవీ ఉత్పత్తులు 4 వేల టన్నుల కొనుగోలు చేశారు.ఇక బ్రైఫెడ్ ప్రైవేటు సంస్థలతో ఒప్పందం చేసుకొనే విషయంతో జి.సి.సికి సంబంధం లేదు. అది సెంట్రల్ గవర్నమెంట్ సంస్థ, ప్రైవేటు పార్టీలతో వారు ఒప్పందం చేసుకోవచ్చు. ఇందులో నష్ట పోయింది. జి.సి.సి కాదని మనవి చేస్తున్నాను. బ్రైఫెడ్ వారు జి.సి.సితో మార్చి 95 వరకు ఎగ్రిమెంటు చేశారు కాని 91 వరకే కొనుగోలు చేయడం జరిగింది. ఇందులో జి.సి.సికి ఎటువంటి నష్టం రాలేదు. బ్రైఫెడ్ నష్టాల గురించి తెలియదు అని ఎందుకు అన్నానంటే అది కేంద్రప్రభుత్వానికి సంబంధించింది కనుక మాకు సంబంధం లేదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- మాహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో క్యాష్టర్ కొనాలి అనే దానిని వయొలెట్ చేసారు. ప్రస్తుతం జి.సి.సి హౌస్ కమిటీ నడుస్తోంది కనుక ఈ అంశాన్ని కూడా హౌస్ కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జ. నగేష్ :- అధ్యక్షా, బ్రైఫెడ్ జి.సి. సి నుండి కొనుగోలు చేయడానికి 5 సంవత్సరాలకు ఎగ్రిమెంట్ కదురుచుకొంది. అయితే వారు 91 వరకే మావద్ద నుండి తీసుకొన్నారు. మిగిలినవి బయట మార్కెట్‌లోనూ, ప్రైవేటు వ్యక్తుల నుండి బ్రైఫెడ్ కొనుగోలు చేయడం జరిగింది. బ్రైఫెడ్ నష్ట పోయిందని గౌరవ సభ్యులు అన్నందున వారివద్దనుండి కూడా మేము నివేదిక తెప్పించడం జరిగింది. ఆ నివేదిక ప్రకారం 93 -96 లో 2 కోట్ల 75 లక్షలు, 94-95 లో 51 కోట్లు , 93-94 లో 58 కోట్లు బ్రైఫెడ్‌కు లాభం వచ్చింది.

శ్రీ పి. సింగన్న దొర (పోలవరం) :- అధ్యక్షా, ఇప్పుడు ప్రశ్న గిరిజనుల వద్ద నుండి కొనుగోలు చేశారా లేదా అనేదానికి మంత్రిగారు జి.సి.సి నుండి కొనుగోలు చేశారు అన్నారు. జి.సి.సికి బ్రైఫెడ్‌కు సంబంధం ఏమిటి? ఈ రెండు సంస్థలు గిరిజనుల సంక్షేమం గురించి వ్యాపారం చేస్తున్నాయి. వీరిద్దరూ కలిసి జనవరి 97 లో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. దీనికి వచ్చిన నష్టాలు మాకు తెలియదని మంత్రిగారు అంటున్నారు. ఈరెండు సంస్థలకు ఉన్నసంబంధం ఏమిటి ? బ్రైఫెడ్ గిరిజనుల కోసమే పని చేస్తున్నదా? స్పష్టమయిన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :- అధ్యక్షా, బ్రైఫెడ్‌తో మనకు ఒప్పందం ఉందని అంటున్నారు. ఈ జి.సి.సి అనేది గిరిజనులకు దళారులు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా కాపడడానికి పెట్టారు. గిరిజనులు సేకరించిన ఫారెస్ట్ మైనర్ ప్రొడక్ట్ ఈ సంస్థ కారుచౌకగా

కొనుగోలు చేస్తున్నారు. వారికి జి.సి.సి ద్వారా చింతపండు, జీడిపప్పు, చీపుర్లు వంటి వాటిని గిట్టుబాటు ధర ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం) :- అధ్యక్షా, జి.సి.సి అనేది ట్రైబల్ పేరుమీద పెట్టారు. మంచిదే, కానీ ధర చూస్తే 10 సంవత్సరాల ధర ప్రకారమే చీపుర్లు, అడ్డాకులు, విషపువ్వు చింతపండు వంటివి కొని మార్కెట్లో లాభానికి ప్రైవేటు వారికి అమ్ముతున్నారు. దానిని అరికట్టి గిరిజనులకు ఎక్కువ రేటు ఇస్తే వారికి న్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :- దీనికి సపరేట్‌గా క్వశ్చన్ వేయండి.

శ్రీ జి. నగేష్ :- అధ్యక్షా, నేను ముందే తెలియచేశాను. ట్రైఫెడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఏర్పాటు చేసింది. వారు నేరుగా రాష్ట్రంలో వున్న గిరిజనుల నుండి కొనుగోలు చేయరు. ఇక్కడ జి.సి.సి వారికి 5 సంవత్సరాలకు ఎగ్రిమెంట్ ఇచ్చారు అని ముందే మనవి చేశాను. చింతపండు ఉసిరికాయలు, జీడిపప్పు జిగురు వంటి వాటికి 95 వరకు ఎగ్రిమెంట్ చేసుకొని 91 వరకే కొనుగోలు చేశారు. మావద్ద ఉన్నా స్టాక్స్ ప్రతి సంవత్సరం సేల్స్ చేస్తున్నాము. ఇక్కడ మేము సేకరించే రేట్లు బట్టి సభ్యులకు పంపడం జరుగుతుంది.

శ్రీ పి. రామయ్య :- ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు గగ్గోలు పెడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ముందు మంత్రిగారిని చెప్పనివ్వండి . తరువాత మాట్లాడండి.

శ్రీ జి. నగేష్ :- అధ్యక్షా, మద్య దళారులను నివారించడానికే జి.సి.సి ఏర్పాటు చేయబడింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ట్రైఫెడ్ లాభాల గురించి కానీ నష్టాల గురించి కానీ మాకు సంబంధం లేదు. జి.సి.సి మాత్రం వీరితో ఎగ్రిమెంట్ చేయడం జరిగింది. దానిలో మాత్రం జి.సి.సి నష్ట పోలేదన మనవి చేస్తున్నాను.

గ్రామాల్లో రక్షిత నీటిసరఫరా పథకాలు

57 -

*3609 - సర్వశ్రీ పి. జనార్ధన్ రెడ్డి, జె.సి. దివాకర రెడ్డి (తాడిపర్తి), ఎం. కోదండరెడ్డి, కన్నా లక్ష్మీ నారాయణ (పెదకూరపాడు), కె. బాపిరాజు (అత్తిలి), సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), డివిఎస్. రెడ్డానాయక్, కె.ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ), కె. రాంభూపాల్ రెడ్డి, (పాణ్యం), పి. నాగేందర్ (ఆసిఫ్ నగర్), ఇ. ప్రతాపరెడ్డి, ఎం శిభామణి (కోడుమూరు):-పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో రక్షిత నీటిసరఫరాలకు గొట్టపు బావుల మరమ్మతులకు గాను ప్రభుత్వం మంజూరు చేసిన 10 కోట్ల రూపాయిలను పైపు లైన్లు రోడ్డు మరమ్మతులకు మళ్ళించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, అందుకుగల కారణము లెవ్వి;

(ఇ) రక్షిత నీటి సరఫరా పథకం క్రింద రాష్ట్రంలోని వివిధ గ్రామలలో పైన పేర్కొన్న పనులను నిర్వహించుటకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలెవ్వి ?

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా॥ (కోడెల శివ ప్రసాదరావు) :-(అ) లేదండి. 13.6.95 తేదీగల జి.ఓ ఎం.ఎస్ నెం 481 ద్వారా 1995-96లో రక్షిత నీటి పథకాల అమలుకోసం ఎం. ఎన్.పి క్రింద మొదటి వాయిదాగా రూ. 1031.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. సదరు మొత్తాన్ని క్రింద వివరించినట్లుగా పనులకు కేటాయించిడమయింది.

పనులు.	మొత్తం (రూ. లక్షలలో)
1. మామూలు నీటి సరఫరా పథకాలు	546.00
2. పనిచేయని రక్షిత నీటి సరఫరా పథకాలు బోరుబావుల పునరుద్ధరణ. మరమ్మతులు	100.00
3. ఎలాంటి వనరులేని నివాస ప్రాంతాలకు రక్షిత నీటి సరఫరా పథకాలు	235.00
4. నియోజక వర్గం అభివృద్ధి నిధి	150.00
మొత్తం	1031.00

సదరు మొత్తాలను దేనికోస మైతే కేటాయించడం జరిగిందో ఆ పథకాల కోసమే ఉపయోగించడ మయింది.

(అ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) పైగ్రాంటును గ్రామీణ నీటిసరఫరా పథకాలను అమలు పరచడానికే మాత్రమే ఉపయోగించడమయింది.

9.50 ఉ॥ శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు రు. 10.31 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దానిని ఏ విధంగా ఏ ఏ ఐటమ్స్‌కు మంజూరు చేశారో ఇవ్వడం జరిగింది. కొద్ది డబ్బు ఐ.టి. రోడ్ల గురించి వాడడం జరిగింది. ముఖ్యంగా ఈ రు. 10.31 కోట్లు రక్షిత నీటి పథకాల గురించి బోర్‌వెల్స్ రిపేర్స్ గురించి ఇవ్వడం జరిగింది. అటువంటి రక్షిత నీటి పథకాలు ఎన్ని తీసుకోవడం జరిగింది, ఎంత కాస్ట్ అయింది? రాష్ట్రంలో ఎన్ని బోర్‌వెల్స్ రిపేర్‌లో ఉన్నాయి ? ఎన్ని మేరు రెక్టిపై చేయడం జరిగింది. ఇంకా ఎన్ని పెండింగులో ఉన్నాయి? ఎందుకంటే బోర్‌వెల్స్ రిపేర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఎక్కడైతే బోర్‌వెల్స్ పాడవుతాయో అక్కడ టెలిఫోన్ చెయ్యగానే వారం రోజులలో రిపేర్ చేస్తామని చెప్పారు. అట్లా కాకుండా 2,28,000 బోర్‌వెల్స్ పాడయి వున్నాయి రాష్ట్రంలో . ఇందులో ఫండ్స్ కూడా ఏవిధంగా డివైడ్ చేశారంటే మామూలు నీటిసరఫరా పథకాలకు రు. 5.46 కోట్లు ఇచ్చారు. పని చేయని నీటిసరఫరా పథకాలు బోర్‌బావులు పునరుద్ధరణ, మరమ్మతులకు రు. 1.00 కోటి ఎలాంటి వనరులూ లేని నివాస ప్రాంతాలకు రక్షిత నీటి పథకాలకై రు. 2.35 కోట్లు నియోజక వర్గ అభివృద్ధి నిధి రు. 150 కోట్లని చెప్పడం జరిగింది. "ఎలాంటి వసతులు లేని నివాస ప్రాంతాలకు రక్షిత నీటి సరఫరా పథకం

' అంటే ఎలాంటి వసతులు లేని ప్రాంతాలు ఏవి ? అవి ఎక్కడెక్కడ వున్నాయో తెలియ చేయాలని మనవి చేస్తున్నాను. ఈ నియోజక వర్గ అభివృద్ధి నిధి అని అన్నారు. ఇది దేనికి వాడారు ? బోర్ వెల్స్‌కా, రోడ్లకా ?

డా॥ కోడెల శివప్రసాదరావు :- 1995-96 సం॥లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆరూరల్ వాటర్ సప్లయికు ఇచ్చిన అమౌంట్ రు. 60.27 కోట్లకు మనం ఎం.ఎన్.పి క్రింద దానికి మ్యాచింగా ఇచ్చింది రు. 60.27 కోట్లు మొత్తం రు. 120.54 కోట్లు దాంట్లో గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎం.ఎన్.పి కు రు,. 10.31 కోట్లు ఇవ్వగా అందులో మామూలు నీటి సరఫరా పథకాల కోసం రు. 546.00 లక్షలను పనిచేయని రక్షిత నీటి సరఫరా పథకాలు, పని చేయని బోర్‌వెల్స్ పునరుద్ధరణ కోసం 1.00 కోటి రూ॥లను ఇవ్వడం జరిగింది. ఎలాంటి వనరులూ లేని నివాస ప్రాంతాలలోని రక్షిత నీటిసరఫరా పథకాలకు రు. 2.35 కోట్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ రాష్ట్రంలో 2 కోట్ల 17 లక్షల 591 బోర్‌వెల్స్ ఉన్నాయి. అందులో కేవలం 470 బోర్‌వెల్స్ మాత్రమే రిపేర్‌లో ఉన్నాయి. మిగతావన్నీ పనిచేసే కండిషన్‌లో ఉన్నాయి. ఒక్కొక్క బోర్‌వెల్‌కు ఒక్కొక్క సంవత్సరానికి రు. 600/- చొప్పున మెయిన్‌టెనెన్సు గ్రాంటు కూడా ప్రభుత్వం నుంచి రిలీజ్ చేయడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో పవర్ సప్లయి ఏ విధంగా మానిటర్ చేస్తున్నారో ముఖ్యంగా సమ్మర్ వచ్చినపుడు బోర్‌వెల్స్‌ను కూడా మానిటర్ చేస్తున్నారు. రిపేర్ అయి వచ్చిన వాటిని కూడా మానిటర్ చేస్తున్నారు. వీటి గురించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం ఆ రకంగానే రిపేర్ చేశాము. ఈ సంవత్సరం కూడా అదేవిధంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- సర్, 470 బోర్‌వెల్స్ రిపేర్‌కు ఉన్నాయని వారు చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోనే 900 బోర్‌వెల్స్ పాడయి వున్నాయి. అవి రిపేర్ కాకుండా ఉన్నాయని కనుక్కోవడం జరిగింది. అవి ఎందుకు రిపేర్ చేయడం లేదు ? అవి ఎన్ని రోజుల నుంచి పాడయి ఉన్నాయి. పూర్తిగా కండెమ్ అయి వున్నాయా లేదా ? బి.టి రోడ్ల గురించి కొంత అమౌంట్ చెల్లించడం జరిగింది. సూపరింటెండింగ్ ఇంజనీర్ల మీటింగు జరిగినపుడు వారు కూడా చెప్పడం జరిగింది. దీని మీద మీరు ఏమైన ఎంక్వైరీ వేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ) :- గతంలో వారు 470 అని చెప్పారు,. అది కరెక్టు కాదు. మా జిల్లాలోనే 296 హాండ్ పంప్స్ చెడిపోయి ఉన్నాయి. మేము జనరల్ బాడీ సమావేశంలో రెవ్యూ చేశాము. బోర్‌కు రు. 600/- చొప్పున మెయిన్‌టినెన్సు అంటున్నారు. మండల స్థాయిలో కంటె గ్రామ స్థాయిలో రు. 600/- ఇచ్చి వారే నిర్వహించుకునేటట్లు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా అని అడుగుతున్నాను.

డా॥ కోడెల శివప్రసాద రావు :- గౌరవ సభ్యులకు ఇంతకు ముందే చెప్పాను. రిపేర్లు 2 రకాలు రిపేర్ చేయడానికి వీలు లేక డీ - ఫంక్ట్ అయినవి కొన్ని రిపేర్ చేయడానికి అవకాశం ఉన్నవి కొన్ని. డీ-ఫంక్ట్ అయి పోయినవి తీసివేసి మిగిలినవి నేను చెప్పాను. రిపేర్ చేయడానికి అవకాశం ఉన్నవాటిని 48 గంటలలోపల చేయమని చెప్పడం జరిగింది. బోరుకు రు. 600/- మెయిన్‌టినెన్సు అనేది ప్రభుత్వ పరంగా ఇంతవరకూ మండలస్థాయిలో రిపేర్ చేయడం జరుగుతోంది. ఒక్కొక్క మండలానికి ఇద్దరు చొప్పున రిపేర్ చేయడానికి టెక్నిషియన్స్ ఉన్నారు.

భవిష్యత్తుల్లో బోర్‌వెల్స్‌ను రిపేర్ చేయడానికి గ్రామ పంచాయితీలు బాధ్యత తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని. మనవి చేస్తున్నాను.

కరీంనగర్ ఫారెస్టు డివిజనులో జంతు చర్మాలు మున్నగువాటి దొంగ రవాణా

58 -

*3814 -శ్రీమతి కె. ప్రతిభా భారతి, సర్వశ్రీ పి. కేశవ్ (ఉరవకొండ), జి. వీర శివారెడ్డి:- అడవులు, పర్యావరణం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కరీంనగర్ తూర్పు ఫారెస్టు డివిజనులో జంతుచర్మాల మరియు మాంసం దొంగ రవాణా నిరాఘాటంగా సాగుతున్న విషయం, అందు మూలంగా చిరుతపులులు పదుల సంఖ్యలో మాత్రమే మిగిలి ఉన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) దొంగవేటగాళ్ళు వాగుల వద్ద విద్యుత్ తీగలను ఉపయోగింతురను విషయం, అడవి పంది మాంసాన్ని రూ. 2000/-లకు చర్మాలను ఒక్కొక్కటి రూ. 1000/- ల చొప్పున విక్రయింతురను విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయినచో, అటవీ నిధిను పటిష్ట పరచుటకై తీసుకున్న చర్యలెవ్వి ?

అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామకిషన్ రావు) :- (అ) లేదండి.

కరీంనగరు తూర్పు అటవీ డివిజనులో జంతుచర్మాల దొంగరవాణా, అటవీ జంతు మాంసం విక్రయం మున్నగు వాటి గురించిన సమాచారమేదీ అందలేదు. అటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి అటవీ శాఖ సిబ్బంది అటవీ ప్రాంతాలలో నిత్యం గస్తీ తిరుగుతున్నారు. అంతేకాకుండా కరీంనగరు జిల్లాలో చిరుతపులులు బాగా విస్తరించి ఉన్నాయని, అవి అంతరించిపోయే ప్రమాదం ఏమీ లేదని తెలియ చేయడమయింది. కరీంనగరు జిల్లాలోని చిరుతపులుల కదలికల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నది.

(ఆ) వేట దొంగలు అడవి పందుల మాంసాన్ని గాని లేదా ఏదేని ఇతర అడవి జంతువుల మాంసాన్ని గాని విక్రయిస్తున్న సంఘటన ఏదీ తెలియరాలేదు. అయితే పంట పొలాల చుట్టు అమర్చిన విద్యుదీకరించిన వలలను అటవీ సిబ్బంది ధ్వంసం చేసిన సంఘటనలు తెలియవచ్చాయి. అటువంటి కార్యాకలాపాలకు పాల్పడరాదని గ్రామస్తులకు సిబ్బంది గట్టిగా చెప్పింది. ఇక ముందు అటువంటివి చేస్తే క్రిమినల్ కేసులు పెట్టడం జరగుతుందని వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

(ఇ) అటవీ ప్రాంతంపైన అందులోని వన్య ప్రాణులపైన నియంత్రణను కలిగి వున్న రెగ్యులరు బెరిటోరియలు సిబ్బందితోపాటు వరంగల్లులో వున్న వన్యప్రాణి విభాగం కూడా వన్యప్రాణుల ప్రాముఖ్యత పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అవి నిర్వహిస్తున్న పాత్ర గురించి గ్రామస్తులకు తెలియజెప్పడం కోసం విస్తృత జాగృతి కార్యక్రమాన్ని చేపట్టింది. కరీంనగర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి వినియోగించడం ద్వారా అటవీ నిధిను

మరింతగా పటిష్టవంతంగా చేయడమైనది. ఇది అడవికి, వన్య ప్రాణులకు రెండింటికి చెందిన నేరాలకు సంబంధించిన వ్యవహారాలు చూస్తుండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా, దట్టమైన అటవీ ప్రాంతమైన కరీంనగర్ తూర్పు డివిజన్‌లో అజంనగర్, మహదేవపూర్, చింతకాని, భూపాల్ పల్లి, మంథని రేంజ్‌ల పరిధిలో చర్మం వేల సంఖ్యలో రవాణా జరుగుతోంది. దట్టమైన అడవిలో జంతువులను వేటాడి స్మగ్లర్లు కొంతమంది చర్మాన్ని మీట్‌ను విక్రయిస్తున్నారు. ఈ చర్మాన్ని ప్రక్కన ఉన్న జిల్లాలకు, అదేవిధంగా హైదరాబాద్‌కు కూడా ఎక్స్ పోర్ట్ చేస్తున్నారు. అదేవిధంగా లక్షలాది రూపాయలు విలువైన చర్మాన్ని అమ్మడం జరుగుతోంది. గౌరవనీయులైన మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. వారు విద్యుత్ తీగల ద్వారా డిన్ - మాంటిల్ చేశామని చెబుతున్నారు. ఈ స్మగ్లర్స్ అందరూ కూడా కొత్త పద్ధతులలో ఎక్కడైతే డ్రింకింగ్ వాటర్ ఈ జంతువులు తీసుకుంటూ ఉంటాయో అక్కడ ఎలక్ట్రిక్‌వైర్స్ పెట్టి వాటిని వేటాడడం జరుగుతోంది. మంత్రిగారికి ఆ పేపర్ కటింగ్ పంపిస్తున్నాను. నెససరీ యాక్షన్ తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామకిషన్ రావు : అలాగే పంపించండి.

బయ్యారం చెరువు

59 -

*860 - సర్వశ్రీ వూకే అబ్బయ్య (ఎల్లందు), ఎం. ఆంజనేయులు (ఎల్లారెడ్డి), కె. రామకృష్ణ (అనంతపూర్), కె సుబ్బరాజు (విజయవాడ) :- చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా :

(అ) ఖమ్మం జిల్లా, బయ్యారం మండలంలోని బయ్యారం చెరువు అను చిన్నతరహా నీటి పారుదల ప్రాజెక్టును మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టుగా మార్చాలను ప్రతిపాదన ఏదైన కలదా ; అయినచో, ఈ విషయంలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యలెవ్వి;

(ఆ) నిండి పొంగిపొర్లే నీరు బయటకు పోవు కాలువ (అలుగు) ఎత్తును రెండడుగులు పెంచాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

చిన్నతరహా సాగునీటి శాఖామాత్యుల తరపున మధ్యతరహా సాగునీటి శాఖామాత్యులు (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :- (అ) అవునండి. చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టుగా ఉన్న "బయ్యారం చెరువు"ను మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుగా మార్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది,.

(ఆ) ప్రస్తుతం అలుగు ఎత్తును రెండు అడుగులు మేర పెంచే ప్రతిపాదన ఏదీ లేదు.

10.00 ఉ॥ శ్రీ వి. అబ్బయ్య :- అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడగదలచాను. బయ్యారం చివ్వతరహా సాగు నీటి ప్రాజెక్టుని మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుకి మార్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఇది చాలా రోజుల నుండి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. వాస్తవంగా దీనిని రెండు అడుగులు పెంచి అభివృద్ధి చేస్తే 20,000 ఎకరాల భూమికి సాగునీటి సౌకర్యం లభిస్తుంది. ఎంతో ప్రాముఖ్యత గల దీనిని ప్రభుత్వం

ఎందుకు జాప్యం చేస్తోంది ? దీని వెనకన ఉన్న చిన్న పెద్ద గుంటల చెరువులకు ఉపయోగం జరుగుతుంది. కాబట్టి దీనిని మంత్రిగారు పరిశీలనలోకి తీసుకోవాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులు చెప్పింది సి.ఎల్. ఆర్ రెకమెండేషన్స్ కోసం వెళ్లింది. తప్పకుండా దీనిని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుగా గుర్తించడం జరుగుతుంది.

Mr. Speaker :- Question No : 498 is postponed at the request of the member. The Question Hour is over now, Zero Hour please.

జీరో అవర్

శ్రీ కె. లక్ష్మీ నారాయణ :- అధ్యక్షా, సహకార శాఖామాత్యులకు సంబంధించింది. వారు సభలో లేరు. అనంతపురంలో గుత్తి రోడ్లో డిసిఎంఎస్‌కి సంబంధించిన ప్రాపర్టీస్ కొన్ని ఉన్నాయి. గోడౌన్స్, రైస్‌మిల్స్, మొదలయినవి ఉన్నాయి. వీటికి ఇంతకుముందు టెండర్స్ పిలిచేవారు. టెండర్స్ ఫైనలైజ్ అయినాక రిజిస్ట్రార్ అనుమతి అయిన తరువాత లీజుకు ఇచ్చేవారు. ఇప్పుడు కొత్తగా అంటే ఈ సహకార సంఘాల రూల్స్ అన్నీ తుంగలో తొక్కబడ్డాయి. క్రొత్తగా ఎలక్ట్ అయిన బాడీ లోకల్‌గా ఉన్న జిల్లా తెలుగుదేశం అధ్యక్షుల బావమరిది ఆర్. పి. నాయుడు గారికి టెండర్స్ ద్వారా రు. 1500/- పైన వచ్చే లీసు అమౌంట్ రు. 1300/- లకే రిజిస్ట్రార్ అనుమతి లేకుండా కో - ఆపరేటివ్‌రూల్స్‌కి విరుద్ధంగా లీజుకి ఇవ్వడం జరిగింది. లీజు ఖరారు కాకుండా ఇల్లీగల్ కనస్ట్రక్షన్ చేస్తున్నారు. ఎవరి అనుమతి లేకుండా చేస్తున్నారు. లోకల్‌గా అక్కడున్న పార్టీ ఎం. ఎల్. ఏలు ఈవిషయమై కంప్లయింట్ చేశారు. పత్రికలలో వేయడం జరిగింది. ఈ లీజును రద్దు చేస్తారా ? ఎంక్వయిరీ చేయిస్తారా? ఈ విషయంలో ఎవరు స్పందిస్తారో చెప్పమనండి.

(సదరు సమాచారాన్ని స్పీకరుకు అందచేశారు)

వారి పార్టీ ఎం.ఎల్.ఏలే ఈ విషయమై గొడవ చేస్తున్నారు.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా కంప్లయింట్ ఇచ్చారు. సమాచారాన్ని తెప్పించుకుని ఎంక్వయిరీ చేయాలి.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- దీని మీద వారి పార్టీ శాసన సభ్యులు ముఖ్యమంత్రిగారికే కంప్లయింట్ చేశారు. దాని మీద కూడా చర్చ లేదు.

శ్రీ బి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, సభ్యులు కొంత సమాచారాన్ని ఇచ్చారు. అక్కడి అవకతవకల గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- ఇంతకు ముందు ఈ పార్టీ ఎం.ఎల్. ఏలు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఇప్పుడు మీరు ఇచ్చింది ప్రియారిటీగా తీసుకుంటారు.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- సమాచారాన్ని ఇచ్చారు. ఇప్పుడు కన్‌సర్న్డ్ మినిస్టర్ లేరు. We will get it enquired .

(అంతరాయం)

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- దీని మీద సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేయించండి. సమాచారం తెప్పించండి. కరెక్ట్, కాదా చూడండి. మంత్రిగారు అష్యూరెన్స్ ఇవ్వలేదు.....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- ఎంక్వయిరీకి అడుగుతున్నారు. ఇప్పుడు సమాచారం ఇచ్చారు. కన్‌సర్న్డ్ మినిస్టర్‌కి ఈ సమాచారాన్ని పాస్ ఆన్ చేశారు సభ్యులు అడిగారని చెబుతాను.

(అంతరాయం)

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- ఎంక్వయిరీ చేయిస్తామని ..

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, రూల్స్ కమిటీలో మాట్లాడడం జరిగింది. జీరో అవర్‌లో అడిగిన వాటికి సమాధానాన్ని మూడు రోజులకి పంపిస్తామని చెప్పారు., కాబట్టి ఎంక్వయిరీ చేయించి మాకు జవాబును పంపించమనండి. తమరు డైరెక్షన్ ఇవ్వండి. రూల్స్ కమిటీలో అన్నారు. ప్రభుత్వం తరపున అశోక గజపతి రాజు గారు అప్పుడు హాజరయినారు. కాబట్టి మీరు డైరెక్షన్ ఇవ్వండి. 3 రోజుల్లో ఎంక్వయిరీ చేయించి మాకు రైటింగ్‌లో పంపించమనండి.

మిస్టర్ స్పీకర్ :- పంపిస్తారు. రూల్స్ కమిటీలో అగ్రిమెంట్స్ అయినవన్నీ మీరు ఒప్పుకుంటున్నారా?

శ్రీ. కె. రామకృష్ణ :-పెద్దతరహా సాగునీటి శాఖామాత్యులు ఉంటే బాగుంటుంది. వారికి సంబంధించింది. ఈనారు రాయలసీమ వాసులు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది మన అసెంబ్లీ ముందుకు వచ్చారు. ముఖ్యంగా తరతరాలుగా అవేక విధాలుగా కరువు కాటకాలతో బాధ పడుతున్న రాయలసీమ ప్రజలు పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని వేలాదిమంది ఇక్కడకు వచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా, ఈ రాయలసీమ ప్రజలు న్యాయం జరగలేదని భావిస్తున్నారు. ఈసారి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తగు రీతిలో కేటాయింపులు జరగలేదు. రాయలసీమ 4 జిల్లాల్లో అత్యంత కరువు పీడిత 83 మండలాలకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీ - నీవాకు రు. 20 కోట్లు గత సంవత్సరం కేటాయించారు. పరిపాలనా అనుమతి ఇవ్వలేదు. ఈ సంవత్సరం రు. 20 కోట్లు మాత్రమే కేటాయించారు. గాలేరు, నగరి. గండి కోట ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సంవత్సరం రు. 25 కోట్లు మాత్రమే కేటాయించారు. దానితో బాటు తెలుగు గంగ శ్రీశైలం కుడి కాలువ, కేసి కాలువ మాడ్రనైజేషన్ విషయంలో సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం బడ్జట్‌లో తెలుగు గంగ. గాలేరు, నగరి హంద్రీ-నీవా పథకాలకు రు. 400 కోట్లు కేటాయించాలని ప్రజలంతా కోరుతున్నారు. అదేవిధంగా

10.10 | కె.సి.కెనాల్ మోడ్రనైజేషన్‌కి సంబంధించి జపాన్‌వారు ఆర్థిక సహాయం
ఉ॥ | చేయడానికి ముందుకు వచ్చారు. కాబట్టి దానిని కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను. దాదాపు 130 కోట్ల రూపాయలతో పెన్నా అహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ధర్మవరం కాలువ దాదాపు పూర్తి చేయడం జరిగింది. దానికి 10 టి.ఎం.సిల నీరు కేటాయించాలని కోరుతున్నాము. ముఖ్యంగా, చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలో చెరువు తెగి పోతున్నాయి. మరమ్మత్తులు చేయించాలి. అందుకు తగు నిధులు కేటాయించి మెయిన్‌టెయిన్

చేయాలని కూడా కోరుతున్నాను. పంటల బీమా పథకంలో సమూలమైన మార్పులు తీసుకు వచ్చి వ్యవసాయమే జీవనంగా ఉన్న వారిని ఆదుకోవాలి మంత్రిగారు స్పందించి వివరాలు చెప్పితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- జీరో అవర్‌లో ఏదైనా ఒక అంశంపైన స్పెసిఫిక్‌గా చెపితే బాగుంటుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఆయన (శ్రీ కె. రామకృష్ణ) స్పందించిన విధంగా స్పందించి నేను చెపితే ఒక గంటకు పైగా సమయం పడుతుంది. అనంతపురం. చిత్తూరు. కర్నూలు జిల్లాలకు సంబంధించి రాయలసీమ నీటి పథకాలకు ఎప్పుడూ లేనటువంటి విధంగా ఈ సంవత్సరం వరల్డ్ బ్యాంక్ మరియు ఒ. ఇ.సి.ఎఫ్ ద్వారా అప్పు తెచ్చే. బడ్జటులో నిధులు కేటాయించో రాయలసీమకు తప్పకుండా ఖర్చు చేస్తామని తెలియచేస్తున్నాను. ఆ జిల్లాలలో ఉన్నటువంటి మద్దిలేరు, పెద్దబల్లి, ప్రాజక్టులకు గానీ, హైలెవల్ కెనాల్స్ కి సంబంధించి 50 కోట్ల రూపాయలు ఇచ్చాము. ప్రక్క జిల్లాలకు తెలంగాణాలోని కరువు పీడిత ప్రాంతాలకు ఇస్తున్నాము. సాధ్యమైనంత వరకు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇస్తున్నామని తెలియ చేస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) :- నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద నల్గొండ జిల్లాలో ఎడమ భాగంలో వేసిన పంటలకు నీరందక ఎండి పోతున్నాయి. నాగార్జున సాగర్‌లో పుష్కలంగా నీరు ఉంది కాబట్టి రెండవ పంట వేసుకోండని అధికార పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు మరియు సిఇ. గారు ప్రకటనలు ఇచ్చారు. ఆ ప్రకటనలను ఆధారంగా చేసుకొని నల్గొండ జిల్లా రైతాంగం వరి, మెట్ట పైరులు వేయడం జరిగింది. కేవలం 9 నుంచి 10 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వదలడం వల్ల వరి, మెట్ట పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయి. ఈ విషయం అనేక పర్యాయాలు మంత్రిగారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. మంత్రిగారు చెప్పనప్పుడు నీరు వదులు తున్నారు.మళ్ళీ తూములు కట్టివేయడం జరుగుతోంది. రైతాంగానికి నీరందక రైతులకు రైతులే పోట్లాడు కొంటున్నారు. పంటలకు కావలసిన నీరు అందిస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, రంగారెడ్డిగార్కి బాగా తెలుసు ఈరోజు 11 వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నాము. ఫస్ట్‌జోన్‌లో పంటలు వేసుకోమని ఆదేశాలు ఇవ్వలేదు. అయినా రైతులు పంటలు వేసుకొన్నారు కాబట్టి పంటలు ఎండి పోకుండా చర్యలు తీసుకుంటున్నాము. శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, వాటర్‌ని రెగ్యులేట్ చేసి నాగార్జున సాగర్ నీటిని వాడుకోవాల్సినదిగా అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి :- సుమారు 11 వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. తూములు కట్టేసి నీరు పైకి తీసుకు వెళుతున్నారు. మాకు ఉపయోగం లేకుండా ఉంది. 11 వేల క్యూసెక్కుల నీరు మెయిన్ కెనాల్‌లోకి వెళుతోంది. నీరు మాకు ఇవ్వడం లేదు. రైతాంగం నష్ట పోతున్నారు. దయచేసి నీరు తూముల గుండా వదలమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- రెండు, మూడు మేజర్ వాటికి నీరు వదిలాము. ఇంకా అవసరంగా ఏమైనా చెప్పితే. క్రిందకు కూడా నీరు వెళ్లాలి కాబట్టి అధికారులు ఆవిధంగా చేస్తూ ఉండవచ్చు. పై బాగంలోని పంటలను కాపాడతామని మీకు తెలియ చేస్తున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా చిల్లర డబ్బుల సమస్య ఉంది. ఉదాహరణకు పెట్రోల్ బంక్‌కి వెళితే వారి దగ్గర తగినంత చిల్లర లేక రెండు పాయింట్లు ఎక్కువ పోసుకొండని అంటున్నారు.అలాగే షాప్స్‌కి వెళితే చిల్లర లేక చాక్‌లెట్లో లేక నిరోధ్‌లో ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- రెండు లీటర్లు పెట్రోలు పోయించుకుంటే అది మీ కార్‌లోనే ఉంటుంది కదా?

శ్రీ సి.హెచ్.విద్యాసాగర్ రావు :- ఈ విధంగా చిల్లర సమస్య రాష్ట్రవ్యాప్తముగా ఉంది. పెట్రోలు బంక్ వారు రెండు పాయింట్స్ ఎక్కు పోసి డబ్బు తీసుకొన్నా ఫర్వాలేదు. డాక్టర్ల దగ్గర చిల్లర లేదని ఇంజక్షన్ ఇస్తే ప్రమాదము. రాష్ట్రంలో చిల్లర సమస్య లేకుండా ఉండడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది ? కొన్ని జిల్లాలో వందరూపాయల చిల్లరకు 10 రూపాయలు కట్ చేసుకొని 90 రూపాయలే ఇస్తున్నారు. మింట్ కాంపౌండ్ నుంచి రిజర్వు బ్యాంక్‌కి రావడం గొప్ప బ్యాంకులలో ఛెస్ట్ లలో ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా చిల్లర సమస్యను తీర్చుటకు ఆశోకగజపతిరాజు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పండి.

Sri P. Ashok Gajapathi Raju :- Mr. Speaker Sir, the Hon'ble Member has talked about scarcity of change and barter system. Sir, the Hon'ble Member also knows that the State Government does not mint coins. We will bring it to the notice of the Reserve Bank authorities and request them to correct the situation.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- అధ్యక్షా, ఇది ఫైనాన్స్ మినిష్టర్ గార్కి సంబంధించిన అంశం. విదేశాలకు వెళ్లడానికి స్పెషల్ లీవ్ నిమిత్తమై ప్రభుత్వం జి.ఓ. నెం. 214 ని జారీచేసింది. అందులో ఒక క్లాజ్ ఉంది. నో అబ్జక్షన్ కావాలంటే సెక్రటేరియట్ లోని జి.ఏ.డి వారు పర్మిషన్ ఇవ్వాలి. మేము గతంలో కూడా చెప్పాము హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారికి వీలు కల్పించి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇస్తే ఉద్యోగులు ఈజీగా విదేశాలకు వెళతారు. సమయం వృధా కాదు. తమిళనాడులో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారే ఇస్తున్నారు. ఇక్కడ కూడా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. కాబట్టి మీరు జి.ఓని అమెండ్ చేసి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇస్తే పాస్‌పోర్టుకి కూడా ఇబ్బంది ఉండదు. ఆ జి.ఓ వచ్చి 6 నెలలకు పైగా అయింది. ఇంతవరకు ఇంప్లిమెంట్ కావడం లేదు. దానిని విచారించి ఇంప్లిమెంట్ చేయడానికి అమెండ్‌మెంట్ చేస్తే హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌కి పర్మిషన్ ఇవ్వడానికి ఇస్తే బాగుంటుంది.

Sri P. Ashok Gajapathiraju :- Sir, What is the intention of the Hon'ble Member - is he to facilitate this or to go against it. So far as this State

Government is concerned, we have given this facility to our employees. Oár intention is to see that those who are interested can avail it. There is no compulsion to avail.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- గవర్నమెంట్ ఎంప్లాయిస్ పాస్‌పోర్ట్ తీసుకోవాలంటే సంబంధిత హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ నుంచి గవర్నమెంట్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ కావాలి. దాని గురించి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌కే ఆ అధికారం జి.ఓలో కల్పిస్తే పాస్‌పోర్ట్ తొందరగా వస్తుంది. సెక్రటేరియట్ నుంచే తీసుకోవాలంటే సమయం చాలా పడుతుంది.

Sri P. Ashok Gajapathi Raju :- That suggestion - we will think about it, Sir.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, this is regarding ongoing auto-strike in our twin cities. Because of this auto -strike, especially all school going children are suffering a lot. They cannot go to school time. From there they are getting late to reach their homes . Thus they are facing very inconvenience due to this Auto-strike. Sir, the auto dreivers and owners' demand is true. It is true that they are being he-arassed by the traffic police - because there are no regular parking place to part autos. Through you sir, I appeal the Government to solve this to help the common man, especialaly the school going children. This is for the Hon'ble Home Minister, Sir.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, ఆటో రిక్షా పార్కింగ్ విషయమై సభ్యులు దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిని నేను నోట్ చేసుకొన్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొంటాను.

శ్రీ ముత్త గోపాలకృష్ణ (కాకినాడ) :- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో గ్యాస్ట్రో ఎంట్రెయిటీస్ అండ్ అతిసార వ్యాధితో సుమారు 10 మంది చనిపోయారు. రాజమండ్రి, పెద్దాపురం, ప్రత్తిపాడు, కాకినాడ ప్రాంతాలలో చనిపోయారు. సుమారు రెండు వందల మంది ఆసుపత్రి పాలైనారు. ఈవి షయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొందా? మా జిల్లాలో ప్రతిదానికి పిల్లికి బిక్షానికి ఒకే మంత్రంలాగా ఉంది. ట్రాన్స్‌ఫర్స్‌కి బ్యాన్ పెట్టారు. మా డి.ఎం.హెచ్.ఓ గార్కి సంవత్సరం క్రితం పెరాలసిస్ వచ్చి మాట్లాడకుండా ఉన్నారు.కాకినాడ మునిసిపాలిటీలో ఎం.హెచ్.ఓ ఆరు మాసాలైనా మనిషి లేడు. ఇటువంటి పరిస్థితిలో ఆరోగ్యశాఖలో ఉంటే ఎట్లా? ప్రజల ఆరోగ్యం ఎలా బాగుపడుతుంది? ఆర్థిక శాఖ మంత్రి గారు ఇటువంటి అత్యవసర సర్వీసులకి కొంత రూల్స్ రిలాక్స్ చేసి ట్రాన్స్‌ఫర్స్‌ని అనుమతిస్తారా? దయచేసి తెలపండి.

10.20 ఉ॥ | శ్రీ చికాల్ల రామచంద్రరావు (తాళ్లరేవు) :- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో ఈ అతిసార వ్యాధి సోకడం వల్ల చాలా మంది జనులు హాస్పటల్ పాలయ్యారు. ఇప్పటి

వరకు 16 మంది చనిపోవడం, 250 మంది ఆసుపత్రి పాలవడం ఇంకో 250 మంది ఇళ్ళలోనే ఉండడం జరిగింది. మొత్తం 500 మంది దాకా ఈ వ్యాధి బారిన పడ్డారు. ఇది ఉష్ణోగ్రత కల్గిన మార్పుల వల్ల జరిగింది అంటున్నారు. చలికాలం పోయి వేసవి రావడం వల్ల జరిగింది అంటున్నారు. రక్షిత మంచినీటి పథకాలు కొన్ని చోట్ల పాడైపోయి ఉన్నాయి. ఆ ప్రాంతాలలో ఈ వ్యాధి ప్రబలంగా ఉంది. మరి ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. వేంకట్ గౌడ్ :-అధ్యక్షా, ఈవిషయం నిన్ననే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. ఆయన వెంటనే స్పందించారు.అక్కడికి ప్రత్యేక డాక్టర్స్ బృందాలను పంపమనీ అవసరమైన మందులను కొనేందుకు ఆయా ప్రాంతాలలో డబ్బు రిలీజ్ చేయమని కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ వ్యాధిని కంట్రోలు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాము. టీమ్స్ ఆఫ్ డాక్టర్స్‌ను అక్కడికి పంపడం జరుగుతోంది. ఆరోగ్యకేంద్రాలలో డాక్టర్స్‌ను ఫిలప్ చేయడం కూడా జరుగుతుంది. ఖాళీలు ఉంటే తప్పకుండా ఆ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీగద్దె రామమోహన్ (గన్నవరం) :- అధ్యక్షా, ఇది అగ్రికల్చరల్ మినిష్టరుగారికి సబంధించిన విషయం. ఆంధ్ర రాష్ట్రంలో కృష్ణా జిల్లాలో ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. 50 వేల హెక్టార్లకు పైగా మామిడి తోటల పెంపకం దారులు ఉన్నారు. సంవత్సర కాలంలో కేవలం రెండు మూడు వెలలు అవి పంటకు వస్తాయి. ఆ సమయంలో రైతులు అనేకమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆ పంటలు పీడకు గురయి నష్టపోవడం జరుగుతున్నది. వాటిని దృష్టిలో పెట్టుకుని 1989లోఅగ్రికల్చరల్ యూనివర్సిటీకి అనుబంధంగా ఒక రీసర్చ్ సెంటర్‌ను అక్కడ నూజీవీడులో స్థాపించాలని శంకుస్థాపన చేయడం జరిగింది. 30 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమిని కేటాయించడం జరిగింది. అయితే ఇప్పటి వరకూ, అంటే ఈరోజువరకూ అక్కడ ఎలాంటి నిర్మాణపు పనులు చేపట్టబడలేదు. కనీసం ప్రత్యేకంగా పంటకాలంలో అయిన కొందరుసైంటిస్టులను అప్పాయింట్‌చేసి రైతులకు సలహాలను, సూచనలను ఇప్పిస్తే బాగుంటుంది. ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగాను సైంటెస్ట్‌లను అప్పాయింట్ చేయవలసిందిగానూ తమ ద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- We will look into this matter.

శ్రీ హెచ్. అప్పయ్య దొర (బొక్కలి) :- అధ్యక్షా, వాళ్లకు మైకులు ఉంటాయి. మాకు ఆ మైకులు పని చేయవు. ఇది హోం మినిష్టరు గారికి, పంచాయతీ మినిస్టరుగారికి సంబంధించిన వ్యవహారం.బొక్కలి మండలంలో దువ్వు బాలకృష్ణ అనే అతను నిరాహార దీక్ష చేశారు. అక్కడ రెండు బ్రిడ్జెస్ ఉన్నాయి. కాంగ్రెసు హయాంలో నిర్మించబడినవి అవి. వాటి మీద నుంచి మేకలు వెళ్లడంతో అవి పడిపోయాయి. అందువల్ల ఆ బ్రిడ్జిల కొరకు 1989లోనిరాహార దీక్ష చేయడం జరిగింది.సంబంధిత మంత్రిగారు అతనిని నిరాహారదీక్ష నుండి విరమించమన్నారు. నేటి ఎం.పి. నాటి చీఫ్ విప్ కూడా ఆనాడు ఆయనను దీక్ష విరమించ వలసిందిగా కోరడం జరిగింది. అయినా అతను వినకపోవడంతో అతనిని హాస్పటల్‌కు

తీసుకు పోవడం, సెలైన్ ఇప్పించడం జరిగింది. ఆ తరువాత పంచాయిత్‌రాజ్ మినిష్టరు ఒక ఆర్డరు తేవడం జరిగింది. ఆ ఆర్డరు తేబడిన తర్వాత అతను నిరాహార దీక్ష నుండి విరమించడం జరిగింది. అనాటి చీఫ్ విప్, మన హోం మినిష్టరు గారిచే అప్పుడు అక్కడ పునాది రాయిని స్మశానంలో వేయడం జరిగింది. మరి వారు ప్రోటోకాల్ పాటించారో లేదో వారికే తెలియాలి. సంబంధిత ఎం.ఎల్.ఏకు మాత్రం తెలియదు. అక్కడ బోర్డు మాత్రం ఉంది. శంకుస్థాపనకు సంబంధించిన ఫోటోలు కూడా నా దగ్గర ఉన్నాయి. ఆ తరువాత అక్కడ గ్రామస్థుల నుండి 18 వేల రూపాయలు వసూలు చేశారు. నాలాంటి పాడుగు చేతుల వారికి కూడా సన్మానాలు చేశారు. ఇప్పుడు అది సమాధి రాయిలా ఉంది. ఇంతవరకూ ఎటువంటి కార్యక్రమం అక్కడ చేపట్టబడలేదు. ఎన్నికలయిపోయాయి. మీకు వాళ్ళు ఓట్లు కూడా వేశారు. దానిని మీరలా సమాధిరాయిగానే ఉంచుతారా ? మాధవరెడ్డి గారు శంకుస్థాపన చేసినది కూడా అలాగే మిగిలిపోతుందా? సంబంధిత అధికారులు, వారు ఏమి సమాధానం చెపుతారో చెప్పండి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- వాస్తవానికి పంచాయతీరాజ్ డిపార్టమెంటు నుంచి ఆ బ్రిడ్జి మంజూరు చేయించడం జరిగింది. దాని తరువాత శంకుస్థాపన చేశాము. ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేయడం జరిగింది. ఈ విషయాలన్నీ గౌరవ సభ్యులు దొరగారికి తెలుసు. నేను శంకుస్థాపన చేసిన పునాదిరాయి ఏదీ సమాధిరాయి కాలేదు. దానినిపూర్తి చేసేందుకు గతంలోకృషి చేసిన విషయం మీ అందరికీ తెలుసు తప్పకుండా దానిని పూర్తి చేయిస్తామని, అక్కడ బ్రిడ్జి వస్తుందని తెలుపుతున్నాను. సంవత్సర కాలంగా మనం కలుస్తున్నాము. ఒక్కనాడు కూడా మీరు ఈవిషయం జ్ఞాపకం చేయలేదు. ఈరోజు చెప్పారు. రెండు రోజులలో అది ఎప్పటికి పూర్తి చేసేది ఇన్ఫర్మేషను ఇస్తాము. శంకుస్థాపన టైములో ఎర్రం నాయుడుగారు, సీతారావమ్మగారు అందరూ వచ్చారు. త్వరలో బ్రిడ్జిని పూర్తి చేయిస్తాము. అయితే కాంగ్రేసు టైములో కట్టినట్లు మేకలు పోతే పడిపోయేలా కాదు. కనీసం 100,200 సంవత్సరాలు నిలిచేట్లుగా కట్టడం జరుగుతుంది.

శ్రీకె. చిట్టినాయుడు : - అధ్యక్షా. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 8 ఐ.టి.డి.ఏ. లలో పని చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన సమస్య ఇది. ఈ విషయం మేము గౌరవ ముఖ్యమంత్రిగారికి, గిరిజన శాఖామంత్రిగారికి, ఫైనాన్స్ మంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. గతంలో కూడా ఇదే అసెంబ్లీలో కూడా ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. ఈ ఏజన్సీ ఏరియాలలో ఉన్న ఉద్యోగులకు ఎలవెన్సులు లేక చాలామంది సెలవులు పెట్టి వెళ్ళి పోతు న్నారు. చాలా పోస్టులు ఖాళీగా ఉండిపోతున్న సంగతి తమకు కూడా తెలుసు.

గిరిజన ప్రాంతలలో రోడ్లు సరిగా ఉండవు. నివసించేందుకు ఇళ్ళు ఉండవు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు మారుతూ ఉంటాయి. అందువల్ల అక్కడ పనిచేసే ఉద్యోగులకు కనీసం ఇన్‌సెంటివ్‌లు ఏదైనా ఇస్తే బాగుంటుంది. ఈ విషయమై లాస్ట్ టైమ్ 304 కూడా ఇచ్చాము. ఇక్కడ అనేకసార్లు ప్రస్తావించాము. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాము. ఎలవెన్స్ ఇస్తామని అప్పుడు చారన్నారు. కానీ ఇంతవరకు ఇవ్వలేదు. దయచేసి ఏజన్సీ ఏరియాలలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఎలవెన్స్‌ను ఇవ్వవలసింది గా తమ ద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, the request is to pay the Agency Allowance. Th e matter will be looked into.

శ్రీ ఎం.శేషగిరిరావు(బాపట్ల) :- అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిష్టరు గారికి సంబంధించిన విషయం . 50 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి బంజారా హిల్స్‌లో రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించింది ఉంది. రెవిన్యూ డిపార్టుమెంట్ ప్రాపర్ రెప్రాన్సిబిలిటీ తీసుకోక పోవడం వల్ల మూడు సార్లు అది హైకోర్టుకి రిఫర్ చేయవలసి వస్తున్నది.నూర్ అహమ్మద్ అనే వ్యక్తి దానికి జి.పి హోల్డరు అతను ఇప్పుడు ఉన్నాడో లేదో ఇంకో వ్యక్తినో జి.పి. హోల్డరుగా పెట్టారు. టి.డి.పి వారు ఆనాడు అంటే ఎన్.టి.ఆర్.గారు ఆ ల్యాండును క్యాన్సిల్ చేయడం జరిగింది. కాంగ్రెసు గవర్నమెంటులో ఒక రెవిన్యూ మినిష్టరు మళ్ళీ పట్టా ఇవ్వాలని చెప్పారు. సమరసింహారెడ్డిగారు అలా చెప్పారు. రెండవ మినిష్టరు రవీంద్రారెడ్డిగారు మళ్లీ దానిని అబెయన్స్ లో పెట్టారు. ఈనాడు కూడా రెవిన్యూ డిపార్టుమెంటువారు ఆ విషయంలో ప్రాపర్‌గా కేసు బేకప్ చేయక పోవడం వల్ల దాని మీద రేపో మాపో అది బెంచికి వస్తుంది. కనీసం ఇప్పుడైనా రెవిన్యూ డిపార్టుమెంటు కళ్ళు తెరిచి సరైన అడ్వకేట్ జనరల్‌ను పెట్టి సక్రమ చర్యలు తీసుకుంటే ప్రభుత్వం 50 కోట్ల రూపాయల ఆస్తిని రక్షించుకోగలుగుతుంది ఇంతవరకు కూడా నోటీసు ఇవ్వలేదు. టెక్నికల్ రీజనుతో అవి అన్నీ పోతున్నాయి. 50 కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్థిని రక్షించే బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. అడ్వకేటు జనరల్‌ను పెట్టాలని చెప్పి మీ ద్వారా రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ బి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు బంజారాహిల్స్‌లో ఉన్నటువంటి భూముల విషయం సభ దృష్టికి తీసుకొచ్చారు. నేను ఖచ్చితంగా అడ్వకేటు జనరల్‌ను పెట్టి కేసుకు అపీయర్ కమ్మని చెబుతాను. కేసు ఆర్గ్యుమెంటుకు వచ్చినపుడు అక్కడ ఏమి జరుగుతుందో చూడడానికి సీనియర్‌ఆఫీసర్సును పంపిస్తాను. ప్రభుత్వపరంగా ఖచ్చితంగా డిఫెండు చేసి అయ్యేటట్లు తగిన చర్యలు తీసుకొంటాము. అడ్వకేటు జనరల్‌ను పర్శనల్‌గా అపీయర్ కమ్మని కూడా చెబుతాను.

అర్జీల సమర్పణ

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ హెల్తు గైడ్సు అసోసియేషన్ వారి తరపున తమకు పిటీషన్ పంపిస్తున్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 50/- రూపాయల కిట్టు ఇచ్చి గ్రామాల్లో గైడు చేయడానికి ఉపయోగించారు. అది కేంద్ర ప్రభుత్వం యొక్క నిధి.అది కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో శ్రీ రోశయ్యగారు మంత్రిగా ఉన్న కాలంలో రద్దుచేశారు. ఇప్పుడు వేలాది మంది గైడ్సు అందరూ కూడా అసోసియేషన్‌గా ఏర్పడి తిరిగి పునరుద్ధరించమని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించి ప్రజలకు సద్వినియోగం చేయాలని , న్యాయం జరిపించమని కోరుతున్నారు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, రిపబ్లిక్ పార్జ్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం క్రింద ఉన్నది చాలా కాలంగా మూతపడి ఉన్నది. ఇందులో పనిచేసేటటువంటి ఉద్యోగస్థులు జీతాలు లేక వాళ్ళ కుటుంబాలు పస్తులు ఉంటున్నాయి. వేతనాలు చెల్లించమని హైకోర్టు ఆదేశాలు ఇచ్చారు. నేటివరకు వేతనాలు చెల్లించ బడలేదు. ఈ సంస్థను రివైవ్ చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. భారత రైల్వే వాళ్ళు దీనిని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఫిబ్రవరి 3,4 తేదీలలో విజిట్ చేసి సంస్థను సందర్శించారు. ముఖ్యమంత్రిగారు సౌకర్యం చేసుకొని భారత రైల్వేకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోమని మీ ద్వారా పిటిషన్ పంపిస్తున్నాము.

(పిటిషన్ పంపించారు)

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి) :- అధ్యక్షా, గుంటూరు నగరంలో జనాభా రద్దీ పెరిగింది. సిటీ బస్సుల యాక్సిడెంట్లుకూడా అదే విధంగా పెరిగాయి. స్టూడెంట్సు, కాలేజీ లెక్చెరర్సు కూడా యాక్సిడెంట్స్‌కు బలైనటువంటి సంఘటన. 1996 మార్చి 23 వ తేదీన ఫణికుమార్ అనే విద్యార్థి బస్సు క్రింద ముందుకు వచ్చి ఆందోళన చేయడం జరిగింది. దాదాపు 8 మాసాలు ధర్నాలు, ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా మఖ్యమంత్రిగారు వచ్చినపుడు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఎన్నికలు అయిన వెంటనే దీని మీద చర్య తీసుకొంటామన్నారు. సిటీ బస్సులను జాతీయం చేస్తానని వాగ్దానం చేశారు.

(పిటిషన్ పంపించారు)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- అధ్యక్షా, అసిఫాబాదు జైలులో పనిచేసే శ్రీ ఎస్.ఎ. ఖయిమ్, జైలర్‌ను 27-6-96 నాడు నక్సలైట్సు కాల్చి చంపారు. ఇప్పటి వరకు ఆయన భార్యకు ఎక్స్‌గ్రేషియా రాలేదు. జీతం కూడా రావడం లేదు. ఆయన భార్య దైరక్టరీ ప్రజనుకు రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఏమి చర్య తీసుకోలేదు. She is requesting sanction of exgratia for his having been killed on duty, free eudcation to children, job to her and salary from July , 1996. ముఖ్యమంత్రిగారికి ఈ పిటీషన్ ఇచ్చి కన్సిడరు చేయాలని కోరుతున్నాను.

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం :

"పారిశ్రామిక ,గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి, వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో అక్రమ విద్యుత్ అనేది అన్ని రంగాలలో జరుగుతున్నది. దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి. వాస్తవంగా 5,6 సంవత్సరాలుగా ఈ పరిస్థితి వస్తోంది. విద్యుత్ కోత మొదలైన తరువాత ప్రజల అవసరాల మేరకు కనక్షన్సు ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. అనేక సందర్భాలలో ప్రజలు ఇల్లీగల్‌గా ట్యాప్ చేసే పరిస్థితికి వచ్చింది. ఇది సరైన పద్ధతి కాదు. దీనిని లేకుండా చేయాలంటే ప్రజల అవసరాల మేరకు విద్యుత్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా గ్రామాల్లో, దళిత వాడలో ప్రక్కనుంచి విద్యుత్ పోతుంటే వైర్లు వేసుకొని తీసుకొనే పరిస్థితి వచ్చింది. గతంలో ప్రజల వద్దకు పాలన అప్పుడు రెగ్యులరైజ్ చేస్తామంటే మీటర్లకు డబ్బులు ఇచ్చినా కూడా మీటర్లు ఇవ్వకుండా రెగ్యులరైజ్ చేయకుండా ఉండడం వలన ఇవ్వాళ

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

విద్యుత్‌ను ట్యాప్‌చేసే పరిస్థితి వచ్చింది. విద్యుత్ బోర్డు అధికారులు తగిన చర్యలు తీసుకొని మీటర్లు బిగించి రెగ్యులరైజ్ చేసి ఉంటే బోర్డుకు ఆదాయం వచ్చేది. ఇవాళ రాష్ట్రంలో అనేక పారిశ్రామిక సంస్థలు ప్రభుత్వం నిర్ధారించిన దానికంటే విద్యుత్‌ను వాడుకున్నారు. హెచ్.టి. ఎల్.టి. విద్యుత్ వినియోగదార్ల వలన కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి గండిపడుతున్నది. విద్యుత్ అధికారులు తగిన శ్రద్ధను తీసుకొని రికవరీ చేయడం లేదు. గతంలో రాయలసీమలో 6,7 కోట్లు రూపాయలు విద్యుత్‌ను ట్యాప్ చేశారని పేపర్లో వచ్చింది. అధికారులు తగిన శ్రద్ధ తీసుకొని దానిని రాబట్టడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 49 శాతం విద్యుత్‌ను ఇస్తున్నామని చెప్పారు అది శాస్త్రీయమైన లెక్క కాదు. గృహ అవసరాలకు ఇంత ఉపయోగిస్తున్నాము. పరిశ్రమలకు ఇంత ఉపయోగిస్తున్నాము, మిగిలింది వ్యవసాయ రంగానికి అని చెప్పి అశాస్త్రీయమైన లెక్క చెబుతున్నారు. ఈరంగంలో కూడా గత 7,8 సంవత్సరాలుగా అక్రమ విద్యుత్‌ను వాడుతున్నారు. దీనికి 2,3 కారణాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి విద్యుత్ కావాలని, విద్యుత్ బోర్డు ఎ.ఇ.కి దరఖాస్తు పెట్టుకుంటే 5,6 సంవత్సరాలైనా విద్యుత్ రాకపోవడం వలన మోటారు ఉండడం వలన ప్రక్కనే లైను పోతూ ఉంటే తప్పనిసరిగా వాడు టాపు చేస్తున్నాడు. రైతు కావాలన్నప్పుడు విద్యుత్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకొంటే అక్రమ విద్యుత్ అరికట్టబడుతుంది. ఇవాళ రాష్ట్రంలో 3 లక్షలు అక్రమ విద్యుత్ కనక్షన్లు ఉన్నాయని చెబుతున్నారు. ఒక లక్ష 50 వేలు కలక్షన్లు రెగ్యులరైజ్ చేశామన్నారు. ఇంకా లక్షా 40 వేల మంది ప్రభుత్వ లెక్కల ప్రకారం అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్నారు. ఇవాళ ఎన్.సి. ఎస్‌టి.లు బి.సిలు కార్పొరేషన్స్ నుంచి లోను తీసుకొని బావులు త్రవ్వుకొనే వారు 22 వేల మంది ఉన్నారు. ప్రభుత్వం పెట్టుబడి 60 కోట్ల రూపాయలు వాళ్ళకు విద్యుత్ కనక్షన్ రాకపోవడం వలన ఆ డబ్బు దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది.

10.40 ఉ॥ అటువంటి ఎన్.సి. మరియు ఎస్.టిలు కూడా తప్పనిసరై అక్కడక్కడ ఈ కనక్షన్స్ పెట్టుకుని వ్యవసాయం చేసుకోవలసిన పరిస్థితి వస్తూ ఉంది. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి సరిపడినంత విద్యుత్ ఇవ్వకపోతే రాష్ట్రంలో రైతులు అభివృద్ధిగాని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యుత్‌ను ఉపయోగించి ఒక ఎకరంలో పంట పండించినట్లయితే తక్కువ ఖర్చయ్యే అవకాశం ఉన్నందున వ్యవసాయ రంగానికి అవసరమైన మేరకు విద్యుత్‌ను సరఫరా చేసిఅక్రమ కనక్షన్ల రెగ్యులరైజ్ కొరకు చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం మొన్న జనవరి 15 వరకు అక్రమ కనక్షన్లను రెగ్యులరైజ్ చేయించుకోవడానికి అవకాశం ఇచ్చింది. కొంతమంది పేద వర్గాలు సకాలంలో రెగ్యులరైజ్ చేయించుకోలేదు కావున వారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించినచో రాష్ట్రంలో ఉన్న 1,60,000 అక్రమ కనక్షన్లు

రెగ్యులరైజ్ అయ్యే అవకాశం కలదు. గృహ ఉపయోగానికి సంబంధించి పట్టెటూర్లలోని దళితవాడలలో మీటరు ఛార్జిరూ 800/- 900/- లు చేయడం వలన వారు మీటరు పెట్టుకొని రెగ్యులర్ విద్యుత్‌ను పొందలేని పరిస్థితి ఉంది.అది జరగకుండా ఉండాలంటే మీటరు ఛార్జి తగ్గించాలి. పేదవారికి, హరిజనులకు, తెల్లకార్డు హోల్డరుకు రూ 100/- లేక రూ. 150/- కో కరెక్ట్ మీటర్ పెట్టినట్లయితే వారు ఒక్క లైటొనే వాడుకొని నెలకు వచ్చెది రూ. 10/- లేక రూ 15/- బిల్లులను చెల్లించుటకు అవకాశం కలదు.పారిశ్రామిక వాడలలో ఎక్కడైతే విద్యుత్ ట్యాప్ చేయబడుతుందో అక్కడి విజిలెన్స్ సమర్థవంతంగా పనిచేసి వాటిని రెగ్యులరైజ్ చేయడం ద్వారా బోర్డుకు వచ్చే ఆదాయంతో రైతుల యొక్క అక్రమ కనక్షన్లను రెగ్యులరైజ్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, ఈ విద్యుత్‌కు సంబంధించి 304 లో చాలా విషయాలను చర్చించడం జరిగింది. దీనిని అవకాశంగా తీసుకొని విద్యుత్ బోర్డు వారు మంత్రిగారిచే సమాచారాన్ని శాసనసభ ముందుంచి ఇందులో డొమెస్టిక్ గాని, కమర్షియల్ గాని ,ఇండస్ట్రియల్, ఎగ్రికల్చరల్, ఎల్.టి. హెచ్.టి.లను పర్సంటేజ్ ఆఫ్ లాసెస్ మరియు కన్‌జంప్షన్ క్రింద చూపించారు. ఫైనల్‌గా ఇందులో వ్యవసాయదారులు అక్రమంగా విద్యుత్‌ను ఉపయోగించుకుంటున్నారని దానివల్ల బోర్డుకు నష్టం వచ్చే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. అయితే ఇచ్చిన ఛార్ట్‌లో ఈ ఫీల్‌ఫరేషన్ ఎంతవరకు అవుతుందో స్పష్టంగా చెప్పలేదు. విద్యుత్ బోర్డు వారు ఇండస్ట్రియల్‌గా గాని ,డొమెస్టిక్‌గా గాని, అగ్రికల్చర్ పరంగా గాని వాస్తవంగా ఎంత విద్యుత్ కన్‌జ్యూమ్ అవుతుంది. ఎంత ఫీల్‌ఫరేజ్ అవుతుంది. ఎంత నష్టం వస్తుంది దీన్ని ఏ విధంగా అరికట్టాలో చెప్పడం కాకుండా కేవలం రాష్ట్ర శాసనసభలో ఉన్న సభ్యులందరూ సహకరించాలనడం భావ్యం కాదు. 'Thus while in the absence of metering accurate asssessments of agricultural consumption is not possible for the reasons explained, the estimates would appear to be realistic. ఇది ఏది లేదు కాబట్టి ఎస్టిమేట్స్ చేసినవన్నీ రియలిస్టిక్‌గా మనము భావించాలని ఊహించాము. 'Also while the prevalence of pilferage and theft could be widespread, the APSEB. I has already initiated stops to intensify detection of theft and pilferage with a view to improving revenue realisation. These efforts would be further intensified in the coming months. The APSEB also intends to launch a vigorous drive to remove all unanuthorise connections in urban and rural areas shortly and it is hoped that it can count on the active support of all Members of this August House in ensuring the suceess of this campaign.

Mr. Speaker :- Confine to the subject.

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

Sri Ch. Vidyasagar Rao :- I am coming to the subject, Sir,

Mr. Speaker :- This is with regard to illegal power connections.

Sri Ch. Vidyasagar Rao :- I am challenging it. The statement circulated by the Hon'ble Minister is totally false. అధ్యక్షా, ఈ 304 వేసిన తరువాత మీరు సహకరించాలని చెప్పడం చేతులు ఎత్తడం తప్ప ఏమీ కాదు. ప్రతిసారి బోర్డు వారు ముఖ్యంగా ముఖ్యమంత్రిగారికి తప్పుడు సమాచారం ఇచ్చారు. అంతేకాకుండా శ్వేతపత్రాలలో దాదాపు రూ. 15 వందల కోట్లు విద్యుత్‌కు రాయితీలు ఇవ్వడం వల్ల రైతుల వల్లనే నష్టం వస్తుందని చెప్పారు. I am giving accurate figures as far as my knowledge goes or basing on the actual consumption. దిసీజ్ సబ్జక్ట్ సర్. ఇల్లీగల్ పవర్ కట్ ఎక్కడ ఉందో చెప్పలేదు. అందుకే నేనుచెబుతున్నాను. As on today, the actual consumption of farmer is 37.18 % ముఖ్యమంత్రిగారే ఒక సందర్భంలో వ్యవసాయదారుల వల్ల ఫిలీఫరేజ్ వాస్తవానికి 20 శాతం కంటే ఎక్కువ లేదని చెప్పారు. బోర్డు వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోంది. అసలు ఫిలీఫరేజ్ ఎంత అన్నది వారిచ్చిన చార్ట్‌లో లేదు. ఫి .లీఫరేజ్ డొమెస్టిక్ 14 శాతం, కమర్షియల్‌కు 3 శాతం. ఇండస్ట్రియల్ 5 శాతం అగ్రికల్చరల్ 49 శాతంఎల్.టి 1 శాతం, హెచ్.టి. 28 శాతంగా టోటల్ 100 శాతంగా చూపించారు. అసలు లాస్ ఏమిటి ? లాసెస్ ఎక్కడున్నాయి అన్నది చెప్పకుండా మీటరింగ్ లేదు అనేటటువంటి కారణాలు చెప్పడం జరిగింది. ఇది కేవలం ప్రభుత్వానికి దగ్గరా ఉన్న ఐ.ఎ. ఎస్ ఆఫీసర్లు వాస్తవ పరిస్థితులను మరుగున పెట్టి ముఖ్యమంత్రి ఆశించినట్లుగానో, లేక సమాధానాలు చెప్పడానికి వీలుగానో అందించబడింది. ప్రభుత్వం గ్రామ స్థాయిలో ఉన్నటువంటి ఇంజనీర్లు క్రింది స్థాయిలో ఉన్నటువటి వర్కర్ నుండి సమాచారాన్ని సేకరించాలి. వారి అభిప్రాయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి. సంబంధించిన అసోషియేషన్‌ల నుండి సరియైన సమాచారాన్ని సేకరించి చర్యలు తీసుకోవాలి.

ఈ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 1.13 లక్షల పంపుసెట్లను రెగ్యులరైజ్ చేస్తూ దానికి క్లియరెన్స్ ఇచ్చారు. ఇంకా 4.24 లక్షల పంపుసెట్లకు విద్యుత్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఈ లెక్క 31.3.96 వరకు మాత్రమే. ఇందులో 3.11 లక్షల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎప్పుడు వస్తాయో వాటిని ఎప్పుడు ఇస్తారో, వాటిని ఏవిధంగా రెగ్యులరైజ్ చేస్తారో తెఫ్ట్‌ను ఏ విధంగా అరికడతారో చెప్పటం లేదు.ఇందులో లాసెస్ అన్నవి బోర్డు వద్ద బకాయిలు. ఈనాడు రాష్ట్రంలో విశాఖపట్టణం, విజయవాడ మొదలైన పట్టణాలలో పెద్ద

పెద్ద కంపెనీలు, ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటిని రియలైజ్ చేయడం లేదు. వాటిని రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రియలైజ్ చేస్తారా? లేదా ఫాక్టరీలు స్టాప్ చేస్తారా? అన్నది ఆలోచన చేయండి. కోట్ల రూపాయలు లాస్‌లలో ఉన్నాయి. దాని గురించి చెప్పకుండా కేవలం మీటరింగ్ చేయక పోవడం వల్ల లాసెస్ వస్తున్నాయని భావించడం సరియైనది కాదు. అగ్రికల్చర్‌కి సంబంధించి 49 శాతం లాస్ అని చెప్పబడింది. ఇది సరైన ఆలోచన కాదు. ఈరోజుకి రైతులవల్ల అయ్యే విద్యుత్ కన్‌జంప్షన్ 39.18 శాతం మాత్రమే. దానికి మీరు కొన్ని కోట్ల రూపాయలు కలిపేసి తప్పుడు సమాచారం ఇచ్చారు. ఈ విషయమై మంత్రిగారు మరలా వివరణ తీసుకోవలెను. 31.12.96 వరకు రాష్ట్రంలో మొత్తం 17.55 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. అయితే దీనిని 12 శాతం తప్పుగా చెప్పటం జరిగింది. దీనిలో డ్రైడవ్, కొలాప్సుడు పంపుసెట్లు మూడు లక్షలుగా చెప్పడం జరిగింది. అవి ఈ రోజు 14.56గా ఉన్నాయి. ఉపయోగంలో ఉన్న పంపుసెట్లు 15.56 లక్షలు, ఏవరేజ్ 4 హెచ్.పి. పంపు సెట్లు చూసినా కూడా నిజమైన కన్‌జంప్షన్ అవుతుంది. 14.56 లక్షలు 39.41 మిలియన్ యేనిట్లు మాత్రమే దీని కనజెంప్షన్ అప్‌లాండ్స్‌లో రైతులు ఉపయోగించే వాటిని కూడా ఫీల్‌ఫరేజ్ అని జమకట్టడం జరిగింది. అంతేకాకుండా ఇప్పుడు వీళ్ళు కాలిక్యులేట్ చేసినటువంటి అన్ కౌంటబుల్ విద్యుత్ సక్రమంగా ఇండస్ట్రీస్‌కు గనుక ఉపయోగించినట్లయితే రూ 7 వేల కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇవన్నీ చేయకుండ ఈ సమాచారాన్ని ఇచ్చి భవిష్యత్తులో మేము వ్యవసాయరంగానికి కట్ పెట్టబోతున్నామని చెప్పడం మంచిది కాదు. ఇది వాస్తవ పరిస్థితి కాదు. మీటర్స్ కానీయండి. ట్రాన్స్‌మిషన్ లైన్స్ కానీయండి. పైప్స్ కానీయండి. కేబుల్స్ కానీయండి. ప్రభుత్వం నుండి కాక వ్యవసాయ దారులే కొనుక్కోవలసిన పరిస్థితి ఈనాడు ఏర్పడి ఉంది. ఎక్కడి నుండి అయినా రూ 250/- కోట్లు ఇచ్చేయగలిగితే ఈ లాసెస్ పరిష్కారమవుతాయి. ఈ పెండింగ్ కనక్షన్స్ ఇంకా దాదాపు 3 లక్షల వరకు ఉంది.

10.50 ఉ॥ శ్రీ డి. నాగేందర్ :-అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వ్యవసాయదారులకు అదే విధంగా అగ్రికల్చర్ సెక్టార్‌లోని వ్యవసాయ దారులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని మేము అడిగినటువంటి ప్రశ్న మేము రైజ్ చేసిన 304 ఏమిటంటే... Illegal power connections in the agricultural, idustrial and domestic.... దీంట్లో ఎంతో వ్యత్యాసం ఉంది. వారిచ్చినటువంటి జవాబులో మీరే చూడండి అధ్యక్షా, It is regarding the'consumption of power by agriculturists అంటే సభను తప్పుత్రోవ పట్టించే ఉద్దేశంతోనే ఇచ్చినటువంటి జవాబు. వారు దీన్ని చదివారా ? మేము అడిగినటువంటి ప్రశ్న ఏమిటి? వారిచ్చినటువంటి జవాబు ఏమిటి అని నేను తమరి ద్వారా అడుగుతున్నాను. ప్రత్యేకంగా అధ్యక్షా Whenever the APSEB runs into troubles it claims

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

agricultural sector for all this. But, the fact remains that agricultural power consumption rates are high అని చెప్పక తప్పదు. మనం చూస్తున్నాము అధ్యక్షా, కాలరీలో రైతులు ఆందోళన చేశారు. ఈ యొక్క రేట్లు పెంచినందుకు. సుమారు ముగ్గురు చనిపోవడం జరిగింది. ఈరోజు ఒక దినపత్రికలో మీరు చూసినట్లయితే మధ్యతరగతి కుటుంబాల వాళ్లు ఆందోళన చెందుతున్నారు. సుమారు 60 లక్షల మంది మధ్య తరగతి కుటుంబాలకు ఈ రోజు వారిమీద భారం వేసే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ రకమైన భారం వేస్తోందో ఒకసారి తమరే చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ఇద్దరు చావుబ్రతుకుల్లో నిమ్స్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్నారు.అగ్రికల్చర్ సెక్టార్‌కు అధ్యక్షా, ఈ రోజు 45 శాతం ఇస్తున్నామని తెలుగుదేశం ప్రభుత్వం చెప్పడం జరిగింది. This, itself, is an indication only of the mismanagement of theAPSEB and the Telugu Desam Government ట్రాన్స్ ఫార్మర్ కేవలం 10 శాతమే మాత్రమే ఉన్నాయి. You must know that నేను తమరి ద్వారా కోరుతున్నాను అధ్యక్షా 1981-82 అగ్రికల్చర్ సెక్టార్‌లో అప్పుడు మీటర్లు పెట్టడం జరిగింది. అప్పుడు శ్రీ కె. విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుచ్ఛక్తి రేట్ల విషయంలో స్లాబ్‌సిస్టం పెట్టాలని నిర్ణయించడం జరిగింది. మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్లాట్ రేట్లు ఫిక్స్ చేయడం జరిగింది. మనం చూస్తున్నాము. రైతులు ఎంత ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఈ డొమెస్టిక్‌లో కూడా. ఇండస్ట్రీస్‌లో అధ్యక్షా ప్రత్యేకంగా ఎన్ని ఇల్లీగల్ కనెక్షన్స్ ఉన్నాయో, ఎంత పవర్ మిస్‌యూజ్ అవుతుందో మనంచూస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ కొన్ని సంవత్సరాల క్రితం ఇతర రాష్ట్రాలకు పవర్ సప్లై చేసినటువంటి రోజులు ఎన్నో ఉన్నాయి. కాని ఈనాడు ఇతర రాష్ట్రాల మీద ఆధారపడి మన రైతులకు ఎంతో పవర్‌కట్ చేస్తున్నాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది 9 గంటలు, 10 గంటలు ఇస్తున్నామని 10 గంటలు కరెంట్ ఇచ్చినప్పుడు ఎన్నిగంటలు వాటర్ సప్లై చేస్తే పంటలు పుష్కలంగా పండే అవకాశముంటుందో ఆ పంటలను మీరు చూసినట్లయితే ఒకగంట రెండు గంటలు ఇచ్చిన తరువాత ఆపివేయడం జరుగుతూ ఉంది. ఒకవేళ పవర్‌కట్ అక్కడ జరగనప్పుడు వాటర్ సప్లై లేకపోతే ఏ రకంగా పంటలు పుష్కలంగా పండుతాయి? ఈ రాష్ట్రం ఏరకంగా అన్నపూర్ణగా ఉంటుందో ఆలోచించవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం కాదు. మనరాష్ట్రాన్ని మళ్ళీ అన్నపూర్ణగా దిద్దుకోవలసిన గురుతర బాధ్యత మనపైన ఉంది. ఇతర రాష్ట్రాలలో చెప్పుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ లాంటిదని చెప్పి, ఈనాడు ఎక్కడికి పోయింది అన్నపూర్ణ అని తమరి ద్వారా అడుగుతున్నాను. దీనికి కారణం ఎవరని చెప్పి నేను తమరి ద్వారా అడుగక తప్పదు.

(అంతరాయం)

అధ్యక్షా నేను ఎక్కువ డీటెయిల్‌గా పోను. మాట్లాడితే కాంట్రావర్స్‌గా మాట్లాడుతున్నామని అంటారు. విమర్శించే ఉద్దేశంతో కాదు. నేను చాల స్పెసిఫిక్‌గా చెప్పడం జరుగుతూ ఉంది ఈనాడు తమరు చూడండి. ఈ రోజు పేపర్లో ఇచ్చారు నేను క్లియర్‌గా మీ దృష్టిక తీసుకొన్నున్నాను. చాలా స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం జరిగింది. వార్త పేపర్లో వచ్చింది. ఈ టెలిస్కోప్‌క్ బిల్లింగులో విధానం పెడుతున్నారని దీని వల్ల లాభం ఏమిటో నేను అడుగుతున్నాను.అధ్యక్షా, ఏదైతే జపాన్ వాళ్ళు యంత్రాల ద్వారా ఈబిల్లింగ్ సిస్టం పెట్టారో దానివల్ల లాభం ఏమిటి? వరల్డ్ బ్యాంక్ ద్వారా వచ్చినటువంటి, ఈ ప్రత్యేకంగా వచ్చినటువంటి నిధులను డ్రింకింగ్ వాటర్‌కు గాని, హైదరాబాదుకు సిటీ మంచినీటికి గానిఇవన్నీ కూడ డబ్బులు వస్తున్నటువంటి తరుణంలో ఇవన్నీ కూడా వేరే పక్కకు డైవర్ట్ అవుతున్నాయి. అధ్యక్షా, తమరి ద్వారా కోరుతున్నాను ప్రత్యేకంగా మేజర్ ఇండస్ట్రీస్ ఎప్పుడైతే తీసుకుంటామో దానిలో ఫైనాన్సియల్ అసెస్‌మెంట్ ఉండదు. సుమారు ఒక ఎకరానికి 50 వేలు స్పెండింగ్ అవుతుంది. చెబుతున్నది ప్రభుత్వం. కాని ప్రభుత్వం కొన్ని కోట్లు రూపాయలు కమాండ్ ఏరియాలో పెట్టడం జరుగుతోంది నాన్ - కమాండ్ ఫార్మర్స్..... As per the result we have observed that the filling up of economic statistics of the farmers - when our Chief Minister announced - the average audit is implemented only in the rural areas leaving industries. నేను అడుగుతున్నాను. అధ్యక్షా ఎందుకు సవతి తల్లి ప్రేమ చెబుతున్నారు . అగ్రికల్చర్ మీద మనం అంటూ వుంటాము రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారని రైతులే సమానపదేశాన్ని కాపాడాలని ఒకసందర్భంలో చెప్తాము. ఒకప్రక్క కార్మికులు అని చెప్తాము, ఎప్పుడైతే వీళ్ల సమస్య ముందుకొస్తుందో వాటిని ప్రకన పెడుతున్నాము. కాబట్టి తమరి ద్వారా ఈ పెంచిన టారిఫ్‌ను తగ్గించాలని కోరుతున్నాము. ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. ఈ రోజు పేపర్లో చెప్పడం జరిగింది. ఇదే మాట మేము ముందే తెలుసుకొని పేపర్లలో కూడా ఇవ్వడం జరిగింది. పెంచిన టారిఫ్‌ను తగ్గించాలి. ప్రత్యేకంగా వీకర్ సెక్షన్స్ కాలనీలలో ఏ రకంగా వారి మీద బర్డెన్ పడుతుంది? మనం ఏ ఉద్దేశ్యంతో కట్టిస్తున్నాము వీక్ సెక్షన్స్ కాలనీలను కామన్ రేటు ఉండాలి. ఒక సింపుల్ ఉదాహరణ మీకు ఇస్తున్నాను. వంద యూనిట్లు యూజ్ చేసినట్లయితే దానికి 10 రూపాయలని చెప్పడం జరిగింది. 150 యూనిట్లయితే దానికి 20 రూపాయలు. ఇది ఎంతవరకు సమంజసం తమరే ఆలోచించండి ? 50 యూనిట్లు పెరిగినా దానికి 15 రూపాయలు కావాలి గాని, నేను ఒక చిన్న ఎగ్జాంపుల్ ఇస్తున్నాను. అధ్యక్షా, తమరిని కోరేదేమంటే, అధ్యక్షా, సుమారు రాష్ట్రంలో 18 లక్షల విద్యుత్

కనెక్షన్స్ ఉన్నాయి. అ ందులో సుమారు 4,50.000 అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా 3 లక్షల అక్రమ కలెక్షన్స్ ఉన్నాయి. వానిలో 1,50,000 కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 1.5 లక్షల యిల్లీగల్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. రెగ్యులరైజ్ చేస్తే ఈ యిండస్ట్రియల్ బెల్ట్‌లలో, హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలలో కానివ్వండి, జీడిమెట్ల యిండస్ట్రియల్ ఏస్టేట్‌లలో కానివ్వండి. మరియు ఇతర ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లలో చాలా పవర్‌ను దొంగచాటుగా వాడుకొంటున్నారు. అలా దొంగచాటుగా విద్యుత్‌ను వాడుకొన్న వాళ్ల మీద చట్టపరంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

11.00 ఉ॥

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లూడ్..

శ్రీ డి. నాగేందర్ :- టారిఫ్ తగ్గించాలనే రైతుల మీద భారము వేయకూడదని చెప్పి తమరి ద్వారా ఈప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిదంగా డొమెస్టిక్‌లో మీరు ఈ రోజు పేపర్‌లో చూడడం జరిగింది. తమరికి పంపిస్తున్నాను. అధ్యక్ష.వీకర్ సెక్షన్స్ కాలనీలలో ప్రజలందరూ ఎంతో అందోళన చెందుతున్నారు. వీకర్ సెక్షన్స్ కాలనీలలోకూడా ఒక సిస్టం పెట్టి దాంట్లో మీటరుకు మంత్లీ యింతని సిస్టమ్ పెట్టాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్ష, మేము మాట్లాడుతుంటే కమ్ టుది సబ్‌జెక్ట్ అన్నారు. ఈవేళ నోటీసులో Illegal power connections to the industrial and domestice users and collection of low tariff from the agricutural sector ' ఇందులో మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఇల్లీగల్‌పవర్ కనెక్షన్స్ ఇండస్ట్రీస్ గాని డొమెస్టిక్ యూజర్స్ గాని ఎన్ని ఉన్నాయో, ఏమి లాస్ ఉందో ఇందులో చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ ..... వంకా సత్యనారాయణగారూ.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- సార్ సార్ నన్ను మళ్లీ దాటవేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- తరువాత క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- దీనికి జవాబు లేదు సార్ ఈ రెండింటికి జవాబులు లేవుసార్. లో టారిఫ్ కలక్ట్ చేయడం లేదు. మీరు ఆగ్రికల్చర్‌కు ఇచ్చేది చాలా తక్కువ దీనికి ఆన్సర్ లేదు సార్. మీరు చెప్పండి క్లారిఫై చేసి చెప్పండి సార్, దీనిని ఎగ్జామిన్ చేసి మళ్ళీ చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- ఇందాకనే మాట్లాడవలసింది మీరు. మీ చాన్స్ వచ్చినపుడే మాట్లాడాలి.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :- అధ్యక్ష మహాశయా, ఇది 304 క్రింద అడిగిన సమస్యలు ఒకటైతే వీరు ఇచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ మరొకటని మీకు మనవి చేస్తున్నాను. ఇది న్యాయం కాదు. ముఖ్యంగా ఇక్కడ రైతాంగం ఎక్కువ 49 శాతం వాడుకుంటున్నారని చెప్పారు. కాని ఇది అన్యాయం. ఫీల్‌ఫరేజ్ విషయంలో మేమూ వ్యతిరేకులమే. కాని రైతాంగం 49 శాతం ఫీల్‌ఫరేజ్ వాడుతున్నారని చెప్పడం వాస్తవం కాదు. కాని ఇక్కడ పాయింట్ ఏమిటంటే వాస్తవంగా ఈ ఫీలఫరేజ్ ప్రధానంగా ఈ ఎలక్ట్రిసిటీ బోర్డులోని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ కారణమని మీకు మనవి చేస్తున్నాను. వే ఆర్ టెస్పాన్సిబుల్. ఎందుచేతనంటే వాళ్ళకు ఇండస్ట్రీస్ వాళ్లకు అండర్‌స్టాండింగ్ ఉంది. హెవీ ఇండస్ట్రీస్ వాళ్ళు. హెచ్.టి వాళ్ళు వీరితో కుమ్మక్కై రైతుల పేరుతో ఇది ఫీల్‌ఫరేజ్ అవుతుందని చెప్పడం వాస్తవం కాదు. అసలు కరెంట్ ఇవ్వడం లేదు. మీ ఇచ్చిన చాంట్లో 5 గంటలు 6 గంటలు వాడుకుంటున్నారనిచెప్పారు. ఇది అబ్‌సర్డ్. ఇది వాస్తవం కాదు. డిపార్టుమెంట్‌లో ఉన్నటువంటి వారు, పై అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, వీళ్ళంతా కలిసి రాంగ్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతోంది. అసలు ఏమిటంది ? ఇండస్ట్రీస్‌లో మీటరులు తిరగవు. ఆగిపోతుంటాయి. ఎక్కువ లాగేసుకుంటాయి? దాని వల్ల ఎక్కువ నష్టం వస్తుంది. దానికి బదులుగా ఇది ఎంత అన్యాయమంటే నోరులేని రైతు ఎక్కువ 49 శాతం ఫీల్‌ఫరేజ్ చేస్తున్నాడని అనడంలో ఏమైనా అర్థం ఉందా? అందుచేత మీరు ఒక్కసారి అసెస్ చేయండి. మీరు అసెస్ చేయండి. అందుకోసం నా మనవి ఏమిటంటే ముఖ్యంగా అగ్రికల్చరల్‌కనెక్షన్‌లలో వాళ్ళు ఫీల్‌ఫరేజ్ చేసినామేము కూడా దానికి వ్యతిరేకులమే . కాని ఆదే సందర్భంలో బాగా బరితినేవాడిని పట్టుకోవడం మానేసి కోళ్ళు తినేవాళ్ళను పట్టుకొన్నట్లు మీరు ఈవిధంగాహౌస్‌ను మిస్‌గైడ్ చేయడం ధర్మంకాదు. పెద్ద ఇండస్ట్రీస్ వాళ్ల మీద ఎన్ని కేసులు పెట్టారు? వాళ్ల పేర్లు చెప్పండి. ఆ వివరాలు నాకు కావాలి. హెచ్.టి. వాళ్లు 20 శాతం ఫీల్‌ఫరజ్ చేస్తున్నారు. వాళ్లే ఎక్కువ వాడుకుంటున్నారు. ఎవరు వాళ్లు? ఈ విధంగా వివరాలు ఏమీ లేకుండా, పెద్ద యిండస్ట్రీస్ వాళ్లను వదిలేసి రైతుల మీద నెట్టుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ప్రధానంగా ఏ రాష్ట్రంలో లేనంత లాస్, లైన్ లాస్స్ 22శాతం చూపిస్తున్నారు. ఇది వాస్తవం కాదు. అందులో కూడా ఈ దొంగతనం ఉంది. లెక్కలు లేకుండా పెద్దవాళ్లకు ఇచ్చేటటువంటి చాంట్లో కూడా దొంగతనం ఉందని మీకు మనవి చేస్తున్నాను. అందుచేత చిన్న రైతాంగానికి మీరు టారిఫ్ పెట్టండి) అలాగే గ్రేడెడ్ టారిఫ్ రైతాంగానికి పెట్టండి. ఇండస్ట్రీస్‌కి బాగా పెంచండి తద్వారా మనకు వచ్చే లాస్‌ను తొలగించడానికి ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇండస్ట్రీస్‌కు అగ్రిలకల్చకు సఫీసియంట్‌గా ఎలక్ట్రిసిటీ మీరు సప్లై చేయని యెడల మన రాష్ట్రం ముందుకు పోలేదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా కొత్తగా కరెంట్ ఉత్పత్తి చేయడానికి

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక , గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

ప్రాజెక్టులను కడితే ఉత్పత్తి అయినటువంటి కరెంట్‌ను సద్వినియోగం చేయాలంటే ప్రధానంగా పెద్దవాళ్ళు చేసేటటువంటి దొంగతనాన్ని అరికట్టడం చిన్నవాళ్ళకు రైతాంగానికి టారిఫ్ తగ్గించడం. ఆ రకంగా సమన్వయం చేస్తేనే పరిస్థితి బాగుపడుతుంది. ఈ ఫిల్‌ఫరేజ్‌ను అరికట్ట లేకపోతే. మనం ఎన్ని కోట్లు పెట్టుబడి పెట్టినప్పటికి అవి పెట్టుబడి దార్లు పెద్ద ఇండస్ట్రీస్ వాళ్లకే బొక్కసమవుతాయి. దీనిని అరికట్టడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేయాలని ఎవరైతే పెద్ద ఇండస్ట్రీస్ వాళ్ళు ఫిలఫరేజ్‌లో పాల్పడుతున్నారో వాళ్ళపేర్లు హౌస్‌లో పెట్టడం వల్ల పబ్లిక్ కూడా ఒక కన్ను వేస్తుందని. అదిమా మంచిది పెట్టాలని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్) :- అధ్యక్షా, ఇపుడు ప్రధానంగా పారిశ్రామిక వినియోగదార్ల అక్రమ కనెక్షన్లు అదేవిధంగా వ్యవసాయ రంగానికి తక్కువ టారిఫ్ వంటి విషయాలు 304 క్రింద ప్రస్తావించబడ్డాయి. దీనికి సమాధానంగా రైతులకు విద్యుత్ వినియోగం అనేటటువంటి దానికి మాకు కూడా సమాధానం ఇవ్వబడింది సార్. ప్రధానంగా ఈ రాష్ట్రంలో మరి విద్యుత్ వినియోగం రోజు రోజుకు గణనీయంగా పెరిగిపోతున్న విషయం మనకందరికితెలుసు. దానికి అనుగుణంగా ఉత్పాదకశక్తిని పెంచకపోవడం వల్ల డిమాండ్. సప్లైలకు మధ్య వేరియేషన్ ఎక్కువై ఈవేళ మనం విద్యుత్ సప్లయిలో రాష్ట్రంలో అన్ని రంగాలలో కూడా ఇబ్బంది పడుతున్న విషయం కూడా మనకందరికీ తెలుసు. అయితే ఇక్కడ ప్రత్యేకంగా ఉన్న విద్యుత్ ను సక్రమంగా వినియోగించుకునే విషయంలో అటు పరిశ్రమలు కాని కుటీర పరిశ్రమలు కాని అదేవిధంగా మరి గృహోపకరణాల విషయంలో వ్యవసాయపరమైన పంపుసెట్ల విషయంలో గాని చాలావరకు ఈ ఇల్లీగల్ కనెక్షన్స్ ఉన్నాయన్న మాట వాస్తవమే అన్నది ప్రభుత్వం సమాధానంలో ఉంది. ఇది యదార్థం అని కూడా మీ ద్వారా తెలియ చేసుకుంటున్నాను. అయితే కారణం గతంలో విద్యుత్ సప్లై తక్కువగా ఉండడం. డిమాండ్ సప్లైల మధ్య వేరియేషన్ వల్ల అనుమతులు ఇచ్చే విషయంలో కొన్ని ఇబ్బందులు రావడం వల్ల సదరు రైతుకు వినియోగదారుని అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికార్లు ఈ విధంగా చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి అధికార్ల సహాయంతో గాని లైన్‌మెన్‌లు లేక ఇతర అధికార్ల సహాయంతో కన్‌క్షన్‌లు తీసుకున్న మాట వాస్తవమే దానివలన మరి డిస్ట్రిబ్యూషన్ నుంచి ఎంత సప్లైచేయబడుతుంటో దానికి సరైన లెక్కలు రావడం లేదు. దానికి తగిన రెవిన్యూ ప్రభుత్వానికి రాని పరిస్థితులు మనకు స్టాటిస్టిక్స్ ద్వారా తెలుస్తున్నది. రైతుల ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీకి అక్కడ ఉండేటటువంటి లైన్ యొక్క కెపాసిటీకి మించి వినియోగం ఉండడం వల్ల ఇల్లీగల్ కనెక్షన్లు ఉండడం వల్ల చిరిలో టెయిలెండెడ్‌లో ఉన్నటువంటి రైతుల మోటార్లు కాలిపోవడం ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం పంటలకు నష్టం జరగడం అనేది

11.10 | తరచుగా జరుగుతోంది. ప్రస్తుతం రెండవ పంటసీజన్‌లో ఎక్కువ వర్షాలు కురిసిన ఉ॥ | పరిస్థితులలో బావులలో నీరు పుష్కలంగా ఉండి ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎక్కువ అయిన విషయాన్ని కూడా మనం గమనిస్తున్నాం. విద్యుచ్ఛక్తి కనక్షన్లకు సంబంధించి టారిఫ్‌ను వసూలు చేయడానికి ప్రభుత్వం స్లాబ్‌రేటు నిర్ణయించడం జరిగింది. అందువల్ల మీటర్లను ఉపయోగించే విషయంలో డిపార్ట్‌మెంట్ కూడా ఎక్కువ శ్రద్ధ చూపించడం జరగలేదు. ఈ

విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇల్లీగల్ కనక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని ఒక డ్రైవ్‌ను చేపట్టడం జరిగింది. ఆ డ్రైవ్ సందర్భంగా సుమారు మూడు లక్షల ఇల్లీగల్ కనక్షన్స్ ఉన్నట్టుగా నిర్ధారించబడింది. అందువల్ల ఒక బైండ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించి జనవరి 15 వ తారీఖు వరకు సుమారు ఒక లక్ష ఇల్లీగల్ కనక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. రెండవ పంట చేతికి వచ్చిన తరువాత మిగతా వారు కూడా ఇల్లీగల్ కనక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయించుకోవాలనే అభిప్రాయంతో ఉన్నారు. అందువల్ల ఏమైనా అవకాశం ఉంటే ప్రభుత్వం ప్రస్తుత కనెక్షన్స్‌ను రెండవ పంట పూర్తి అయ్యేంతవరకు అనుమతించి ఆ తరువాత మిగతా రెండు లక్షల కనక్షన్స్ కూడా రెగ్యులరైజ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా ఈనాడు కర్నాటకలో చూసినా, తమిళనాడులో చూసినా అదేవిధంగా మన ఆంధ్ర ప్రదేశ్‌లో చూస్తే ఉత్పత్తి అయ్యే కరెంట్‌లో సుమారు 45 శాతం వరకూ వ్యవసాయం కొరకే సరఫరా చేయడం జరుగుతోంది. అయితే మనకు వున్న డిమాండ్‌తో పోలిస్తే ఇంకో 3 వేల మెగావాట్స్ షార్ట్‌ఫాల్ ఉందని ఎలక్ట్రిసిటీ బోర్డువారు చెపుతున్నారు.అందులవల్ల ఈ సంక్షరాంతానికి వెయ్యి మెగావాట్ల మేరకు లోటును పూడ్చుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాన్న 5 సంవత్సరాల కాలంలో మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని అదనంగా 5 వేల మెగావాట్ల మేరకు విద్యుదుత్పత్తిని పెంచుకోవాలని ప్రభుత్వం ఆలోచించడం అభినందించవలసిన విషయమని మనవి చేస్తున్నాను. కాని అవసరం మేరకు విద్యుదుత్పత్తి లేక షార్ట్‌ఫాల్ ఉన్న ప్రస్తుత పరిస్థితులలో ఉన్న విద్యుచ్ఛక్తిని సద్వినియోగ పరచుకొని చక్కగా రైతులకు అందించడానికి వీలుగా ఇల్లీగల్ కనక్షన్స్‌పై అదేవిధంగా అక్రమంగా విద్యుత్ వాడుకొంటున్న పరిశ్రమలపై నిఘాపెట్టి దానిని అరికట్టవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఇల్లీగల్ కనక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలతో పాటు ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా తగినచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, విద్యుచ్ఛక్తి ఫిల్ఫరేజ్‌కి తెప్పించి సంబంధించిన వివరాలు అందచేశాం. 1981-82 వ సంవత్సరానికంటే ముందు అన్నింటికీ మీటర్లు ఉండేవి. అయితే 1982-83లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతాంగానికి సబ్సిడీ రేట్లపై విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలన్న ఉద్దేశంతో హార్స్‌పవర్‌ను బట్టి రేట్లను నిర్ణయించడంవల్ల వ్యవసాయ కనక్షన్లకు సంబంధించి మీటర్లు అవసరంలేదని తీసివేయడం జరిగింది. కాని మిగిలిన అన్ని సెక్టార్లలో - డొమెస్టిక్‌గానీ, కమర్షియల్‌గానీ లేదా ఇండస్ట్రియల్ పర్పస్‌కు ఉపయోగించుకొనే విద్యుచ్ఛక్తి విషయంలో మీటర్లు ఉండడం జరిగింది. అందువల్ల వారికి సప్లయి అవుతున్న విద్యుచ్ఛక్తి ఎంత అనేది ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర అదేవిధంగా సబ్ స్టేషన్ల దగ్గర ఏర్పాటుచేసిన మీటర్ల ద్వారా ఆ సబ్ స్టేషన్ నుంచి సరపరాఅవుతున్న విద్యుచ్ఛక్తి ఎంత అనేది లెక్క కట్టే అవకాశం ఉంది. అందువల్ల లెక్కలోనికి రానటువంటిది వ్యవసాయ

రంగం.వ్యవసాయ రంగంలో వారుచేసే దొంగతనం కావచ్చు. ఫిల్ఫరేజ్ కావచ్చు. అలాగే ట్రాన్స్ మిషన్ లాసెస్ రావచ్చు. డిస్ట్రిబ్యూషన్ లాసెస్ రావచ్చు.

(శ్రీసిహెచ్.విద్యాసాగరరావు, శ్రీవంకా సత్యనారాయణ, శ్రీ డి. నాగేందర్ శ్రీ యం.కోదండరెడ్డి మొదలైన వారినుంచి అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా. ఇది తప్పు, మంత్రిగారు రైతుల గురించి చెపుతున్నారు నేను కూడా రైతునే మీ దగ్గర సమాచారము లేకుంటే - సమాచారాన్ని సేకరించి సమాధానం చెప్పడానికి సమయం తీసుకోండి. ఇండస్ట్రీస్‌కు సంబంధించి గానీ, ఇతర సంస్థలకు సంబంధించి గానీ అక్కడ ఉన్న మీటర్ల ద్వారా తాము సమాచారాన్ని సేకరించామని చెబుతున్నారు.కాని రైతుల విషయానికి వస్తే దొంగతనం చేస్తున్నారనే మాట మాట్లాడుతున్నారు. ఈ నాడు రైతు దొంగతనం చేయడంలేదు. పారిశ్రామిక వేత్తలు, బోర్డు అధికారులే దొంగలైపోయారు. 767 కోట్ల రూపాయలు ఏరు తింటున్నారు. మంత్రిగారికి తెలుసో తెలియదో కాని మండలంలో సాంపిల్‌గా 10 మీటర్లను ఏర్పాటుచేసి సమాచారాన్ని సేకరించారు. బోర్డు వారికి చిత్త శుద్ధి ఉంటే ఆ సమాచారాన్ని టేబుల్ మీద పెట్టండి. ఎవరు దొంగలో తేల్చండి. కాని మీ దగ్గర ఆ సమాచారం లేదు.

మిస్టర్ స్పీకర్ :- రిప్లయి ఇవ్వనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- గేలరీస్‌లో వున్న ఆఫీసర్స్‌ను కూడా ఛాలెంజ్ చేస్తున్నాను. మండలానికి 10 మీటర్లు పెట్టి సాంపుల్ సర్వే చేశారు. ఆ సర్వే ప్రకారం ఎన్ని మిలియన్ యూనిట్లు ఎగ్రికల్చర్ కోసం కన్‌జ్యూమ్ చేశారో ఇన్‌ఫర్మేషన్ పంపించండి. అంతే తప్ప రైతులు దొంగతనం చేశారని మంత్రిగారు ఎట్లా ప్రెజ్యూమ్ చేస్తారు?

శ్రీ డి. నాగేందర్ :- మేము అడిగిన దానికి అసలు సమాధానమే లేదు.

శ్రీ సిహెచ్ విద్యాసాగర్ రావు :- మాకు ఇచ్చిన రెటెన్ రిప్లయిలో అసలేమీ సమాచారం లేదు.

మిస్టర్ స్పీకర్ :- ఓరల్‌గా చెపుతున్నారు కదా, కూర్చోండి.

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ :- మీరు అనేక పాయింట్స్ అడిగారు వాటన్నింటికి సమాధానాలు చెప్పాక మీరు అడగవచ్చు. వర్మిషన్ ఇస్తాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా. మాట్లాడిన సభ్యులకు ఎన్ని మోటార్లు ఉన్నాయో తెలియదు గాని వాకైతే 6 మోటార్లు ఉన్నాయి. నేను రైతులను దెంగలని చెబుతున్నాననీ. దొంగలుగా చిత్రీకరిస్తున్నాననీ చెప్పే మాట వాస్తవం కాదు. అనేక సంవత్సరాలుగా

బోర్డులో ఉన్నలిక్వ్యానీ నిర్లక్ష్యానీ అదేవిధంగ బోర్డు పరిస్థితులనూ సభ దృష్టికి తీసుకు రావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

(అంతరాయం)

శ్రీ యం. కోదండరెడ్డి :- మేము ఇచ్చిన నోటీసుకు సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- సమాధానం చెప్పనివ్వండి. తరువాత మిమ్ములి పర్మిట్ చేస్తాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- రాష్ట్రంలోని రైతాంగం పట్ల, ముఖ్యంగా విద్యుచ్ఛక్తిని వాడుకొనే రైతాంగం పట్ల తెలుగుదేశం ప్రబుత్వానికి ఎంత ప్రేమ అభిమానం ఉందనేది ప్రభుత్వం వచ్చాక తీసుకొన్న చర్యల్ని బట్టే తెలుస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :- రాజకీయాలు చేయకండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని ఎవరిమీదో ఆపాదించాలనే ఆలోచన నాకు లేదు. ఇప్పుడున్న డిమాండును, సప్లయికి మధ్య వున్న వ్యత్యాసాన్ని దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా గతంలో జరిగిన తప్పులు భవిష్యత్తులో జరగకుండా చూపి, విద్యుచ్ఛక్తిని సవ్యంగా వాడుకొనే పద్ధతుల్ని అవలంభించడానికి మనందరం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడున్న లోటును రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని తద్వారా రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశం ఉంది. అదే విదంగాపారిశ్రామికంగా కూడా ఇబ్బందులు లేకుండా చేయాలన్న దృఢమైన సంకల్పంతో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. మీకు తెలుసు, రైతాంగానికి 9 గంటలపాటు విద్యుచ్ఛక్తిని సప్లయి చేసేందుకు చర్యలు తీసుకొంటున్నాం. అవసరమైతే పరిశ్రమలకు కొంత కోత విదించి రైతాంగానికి సప్లయి చేస్తున్నాం. ఈ సంవత్సరం అధిక వర్షాలు పడడం వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగింది. రాయల సీమలోనూ, తెలంగాణాలోనూ అధిక విస్తీర్ణంలో రైతాంగం పంటలు వేసుకున్నారు. అందువల్ల ప్రభుత్వం గాని బోర్డుగానీ వేసిన అంచనాకంటే 30 పర్సంట్ ఎక్కువ లోడ్ ఎగ్రికల్చర్‌కు పోతోంది. అయినాసరే ఎట్టి పరిస్థితులలోనూ పంటల్ని కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకొన్నది. లో వోల్టేజ్ సమస్య ఉంది. అదేవిధంగా తగినన్ని సబ్ స్టేషన్స్ లేకపోవడం, ట్రాన్స్‌మిషన్ ఇబ్బందులు డిస్ట్రిబ్యూషన్ ఇబ్బందులు ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ప్రతిరోజూ ఏ ఫీడర్ క్రింద విద్యుచ్ఛక్తి ఏరకంగా పోతోందో ఏ సబ్ స్టేషన్‌లో ఫెయిల్ అవుతుందో చూసి వెంటనే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొంటున్నాం. మానిటర్ చేస్తున్నాం. ప్రతి రోజూ మానిటర్ చేస్తూ ఎక్కడైనా ఇబ్బందులు వస్తే మరుసటి రోజు తగిన మేరకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

11.20 ఉ॥ దానికి సంబంధించిన చర్యల్లో డిఫెక్టివ్ మీటర్సును అరికట్టడంలోగాని, ఇండస్ట్రియల్, కమర్షియల్, కామెస్టిక్ వాడకంలో గాని ఫీల్‌ఫరేజ్, తెప్ప జరిగే సందర్భంలో విజిలెన్సు దాడులు ఉధృతం చేసి, ఎప్పుడూ లేనివిధంగా కేసులను బుక్ చేయడం జరిగింది. అన్నిరంగాలలో కూడా తెప్ప ఫీల్‌ఫిరేజ్‌ను అరికట్టడానికి ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నాము. డిపార్టుమెంటు కూడా ఎక్కువ శాతం ఆయా రంగాలోపనిచేస్తున్నది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ కార్మిక సంఘాలతో మాట్లాడి క్రింది లెవెల్‌లో మీకు ఉన్న ఇబ్బందులను తొలగించి వారు చెప్పే వాస్తవాన్ని గ్రహించి - కేవల ఐ.ఎ.ఎస్. బోర్డు అధికారులు చెప్పేది కాకుండా పరిశీలించాలని చెప్పారు. మూడు రోజుల క్రితం కార్మికుల సంఘాలతో అదేవిధంగా బోర్డు అధికారులతో ముఖ్యమంత్రిగారు సమావేశమయ్యారు. క్రింద జరిగే ఇబ్బందులను, అక్కడ వున్న ప్రాబ్లమ్స్‌ను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని గమనంలోక్ తీసుకుని రేపు రాబోయే రోజుల్లో మార్చాలని మేనేజ్‌మెంట్ చెప్పే విషయాలు కాకుండా క్రింది లెవెల్‌లో వాస్తవంగా జరిగే పరిస్థితులను గమనంలోక్ తీసుకోమని బోర్డుకు ఆదేశాలు ఇచ్చాము. తద్వారా, ఆ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రేపు రాబోయే రోజుల్లో విద్యుచ్ఛక్తిని ఇంప్రూవ్ చేసే విధానంలో కూడా మీకు అనేకసార్లు చెప్పాము. రేపు కె.టి.పి.ఎస్ 250మె. వా. ఈ సంవత్సరాంతానికి (మార్చిక) తీసుకురావాలని అక్టోబరు, సెప్టెంబరులో తీసుకు రావడానికి ప్రయత్నం జరుగుతున్నది. లేకపోతే ప్రైవేటైజేషన్‌లో గాని రేపు రాబోయే మూడు సంవత్సరాలలో తప్పకుండా 3,000 మె. వా. తక్కువ కాకుండా ఈ డిమాండును అధిగమించడానికి తట్టుకునే విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డును పునర్ వ్యవస్థీకరించడంతో పాటు అన్ని చర్యలు తీసుకుని రైతాంగానికిప్పుడు చేసిన వాగ్దానం ప్రకారం 9 గంటలు తప్పకుండా విద్యుత్తును ఇచ్చి ఈ సంవత్సరం పంటలు కాపాడాలని చర్యలు తీసుకున్నాము. అదేరకంగా అన్ని రంగాలలో ఉన్న బకాయిల లిస్టును శ్రీ వంకా సత్యనారాయణగారు సభముందు వుంచాలని చెప్పారు తప్పకుండా ఆ లిస్టును, వారు ఇండస్ట్రీస్ వారుగాని, ఎవరైనా గాని సభముందు ఉంచుతానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ :- అధ్యక్షా, రాత్రి కరెంటు వుండదు, రాత్రి 9 గంటలా పగలు 9 గంటలా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఆయన నల్లగొండ జిల్లాలో ఉంటారు. నల్లగొండ ఎం.ఎల్.ఎ.లకు అందరికి తెలుసు. అందరు మాట్లాడారు. ఎక్కడ సబ్ స్టేషన్ ఫెయిల్ అయినా, ఇమీడియట్‌గా పవర్ ట్రాన్స్ ఫార్మర్ తరలించి వెంటనే 24 గంటల్లో రెక్టిపై చేసే ఆలోచన ఉన్నది. రాష్ట్రంలో మొత్తం మీద ఎప్పుడు కూడా ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఇంతకు

ముందు నెల, రెండు నెలలు అయిన మార్చలేనటువంటి దుర్గతి నుంచి తప్పించడం జరిగింది. కేవలం 48 గంటల్లో మార్చి రైతాంగాన్ని ఆదుకుంటున్నాము. 1400 ట్రాన్స్‌ఫార్మర్లను రైతాంగానికి ఇచ్చాము. ఇంకా విమర్శల కొరకు మాట్లాడితే మేము చెప్పలేము. ప్రాబ్లమ్స్ ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. బోర్డు యొక్క అస్త వ్యస్థ పరిస్థితిని చక్కదిద్దుకుంటూ రేపు రాబోయే రోజుల్లో.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి పి. భారతి :- స్పీకర్ సార్.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- దయచేసి, గౌరవసభ్యులను సహకరించాలని కోరుతున్నాను. గ్రామాల్లో ఇల్లీగల్ కనెక్షన్స్ గాని, డొమెస్టిక్ విషయంలో గాని మీకు తెలుసు. గ్రామ ప్రాంతాల్లో కుక్కర్స్ వాడుతున్నారు. గ్రామాల్లో వేలాది మంది ఎలక్ట్రిసిటీ మీటర్లు కాకుండా డైరెక్టుగా కనెక్షన్లు ఇచ్చి వాడుతున్నారు.

(ఇంటరప్షన్స్)

వాటర్ హీటర్స్ కూడా ఇర్రెగ్యులర్‌గా, ఇల్లీగల్‌గా వాడుతున్నారు. ఇది కేవలం అందరికి సంబంధించిన విషయం కాబట్టి.ఎక్కడ అయితే, క్రింది లెవెల్‌లో పొరపాట్లు జరుగుతున్నాయో, తప్పులు జరుగుతున్నాయో, దొంగతనం జరుగుతున్నదో, వాటిని మనమందరం కూడా సమీక్షించుకోవలసిన అవసరం ఉన్నది. రాబోయే కొద్ది రోజుల్లో దీనిని మార్చడం జరుగుతుంది. దీన్ని ఒక ఉద్యమంగా చేపట్టడం జరుగుతున్నది. కేవలం దొంగతనం చేసే ఒకరు, ఇద్దరు ముగ్గురు,నలుగురి కోసం తతిమ్మా కన్‌స్యూమర్స్ బాధపడే పరిస్థితి రాకుండా, ఇబ్బంది పడకుండా వారిని శిక్షించవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమర్థించవలసిన అవసరం ఉంది. అందుకు మీరందరూ సహకరించాలని మీకు ఈ సందర్భంగామనవి చేస్తున్నాను. ఇల్లీగల్ కనెక్షన్స్‌కు సంబంధించి రెగ్యులరైజేషన్‌కు సంబంధించి రెండు మూడు సార్లు ఎక్స్‌టెన్షన్ ఆడిగారు. ఆగస్టులో పెట్టుకున్నాము. ఇదివరలో ఈ ఉద్యమాన్ని జనవరి, 97 కు ఎక్సటెండు చేయడం జరిగింది. లక్షా 16 వేల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 3.500 నుంచి 2,000 లకు తగ్గించాము. మళ్ళీ వెయ్యికి తగ్గించాము. జనవరి 15తో రెగ్యులరైజ్‌చేసుకునేవారు చేసుకున్నారు. చేసుకోనివారు చేసుకోలేదు. భవిష్యత్తులో చేసుకోవలసిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో రెగ్యులరైజ్ చేసుకుని ఎక్కడ కూడా ఓవర్‌లోడు పడకుండా చూస్తున్నాము. విద్యుచ్ఛక్తి వాడకం దారుల సంఘాలు , అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు దీని గమనంలోకి తీసుకొని ఈ రైతాంగం యొక్క పంటను కాపాడడానికి సహకరించాలని మిమ్మల్నందరిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, మా ఉద్దేశ్యం ఒకటి ఉంది. అధ్యక్షా, ఈ నోటీసు ఇవ్వడంలో మా ఉద్దేశ్యం ఏమిటంటే, రైతాంగాన్ని కాపాడాలని, రైతాంగానికి తక్కువ టారిఫ్

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక , గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

పెట్టాలని రైతాంగానికి లోవోల్టేజ్ లేకుండా కరెంటు సప్లయి చేయాలని, రైతాంగానికి అడిగినప్పుడు కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వడంగాని మెటీరియల్ గాని వైర్లు గానీ, ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అడిగితే ఇందులో మంత్రిగారు చాలా ఆవేశంతో ఉద్వేగంతో మాట్లాడారు. నేను మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీంట్లో మీరు చూసిన అంశాలు ఈ పర్సెంటేజీలు హెచ్‌టి 28 శాతం ఫీలఫరేజ్ అవుతోందన్నారు. అంటే, తక్కువ ఫీల్‌ఫరేజ్ రైతాంగం చేస్తున్నారనే మాట ఇక్కడ చెప్పారు. ఇది వాస్తవం కాదు. రైతాంగం చేస్తున్నారనే మాట ఇక్కడ చెప్పారు. ఇది వాస్తవం కాదు. రైతాంగంపై అభాండాలు వేస్తున్నారు. అవమానం చేస్తున్నారనే మాట ఇక్కడ స్పష్టంగా మా పక్షాన మంత్రిగారితో మనవి చేస్తున్నాను. ఈ పద్ధతి,మీరు మాట్లాడే పద్ధతి గురించి మనవి చేస్తున్నాను. తెలుగుదేశం అధికారానికి వచ్చేదానికంటే ముందు మిత్రులు ఇక్కడ ఉండి ఏమన్నారు? అధికారంలోకి వచ్చి ఇప్పుడు మీరు ఏమి చేస్తున్నారు ? రైతాంగంపై అన్ని బాధలు పెడుతున్నారు. రైతాంగాన్ని హింసిస్తున్నారు. బాధలు పెడుతున్నారు. తుపాకులతో కాల్చి వేస్తున్నారు. ఇదా మీరు చేసేది? మరీ శాసన సభ్యుల్లో ఎవరు ఎవరు ఎంతెంత బకాయిలు ఉన్నారు. ఏఏ పెద్ద మనుషులు ఎంత బకాయిలు ఉన్నారు? ఇదివరకే అడిగాము : ఇప్పటికవరకూ శాసనసభలో ఆ లెక్కలు పెట్టలేదు. ఇప్పుడు మంత్రిగారు అంటున్నారు. పెడతారని ఎప్పుడు ఎంతకాలంలో పెడతారు?ఇండస్ట్రియలిస్ట్‌లు, పెద్ద మనుషులు ఎంతమంది బకాయిలు ఉన్నారో అన్నీ పెట్టాలి ? మీరందరూ కూడా రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత రైతాంగాన్ని హింసిస్తున్నారు.మీరు ప్రక్క రాష్ట్రాల్లోని లెక్కలు చెప్పుతున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడును, పోల్చి చెపుతున్నారు. మాకు స్పష్టమైన రిపోర్టు రాలేదు. ఈ ప్రభుత్వం విధానం ఏమిటో స్పష్టం చేయలేదు. ఇందులో మీరు ఏమన్నారేంటే ఎలక్రిసిటి బోర్డు అటానమస్ బోర్డు ఏది అయితే చేస్తున్నారో, కార్యక్రమాలు చేస్తున్నదో వాటిని సమర్థించాలని చెప్పారు. కాబట్టి...

మిస్టర్ స్పీకర్ :- ఇక్కడ సబ్జెక్టు ఇల్లీగల్ కన్‌క్షన్స్ - మీరు పవర్ మీద మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- రైతాంగానికి ఎన్ని కనెక్షన్ ఇస్తారు? ఈ మధ్య పంజాబ్‌లో ఎన్నికలు జరిగాయి. ఆ ప్రభుత్వం రైతులకు .....

మిస్టర్ స్పీకర్ :- 304 ఏమిటో చూడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- విద్యుత్తురైతాంగానికి తక్కువ రేటుకు సప్లయి చేయాలని....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- రెండూ వున్నాయి , ఎగ్రికల్చరు టారిఫ్ కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్ :- ఎన్ని కనక్షన్లు ఇచ్చారనేది ఎందు కు వస్తుంది ? కోదండరెడ్డి గారు డీవియేట్ కాకూడదు.

శ్రీ ఎం.బి. చౌహాన్ :- క్లారిఫికేషన్ సార్..

మిస్టర్ స్పీకర్ :- మీకు అనుమతి ఇచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- వ్యవసాయదారులకు తక్కువ టారిఫ్ అని వున్నది.

మిస్టర్ స్పీకర్ :- ఎన్ని కనెక్షన్లు అని ఉన్నదా ?

శ్రీ ఎం. కోదండరెడ్డి :- మంత్రిగారు ఏమన్నారంటే, అన్ని పనులు చేస్తాం. సహకరించాలి అని అడుగుతున్నారు. మేము ఏమైనా చేస్తాము సహకరించాలి అనుకుంటున్నారు.

(ఇంటరప్షన్స్)

11.30 ఉ॥ శ్రీ జూలకంటి రంగారెడ్డి :- అధ్యక్షా 1లక్షా 60 వేల మంది రైతులు కనెక్షన్లు తీసుకుని ఉన్నారు. వీరంతా పేద రైతులు, ఎస్. సి. ఎస్.టిలకు చెందిన వారు. వీరందరికీ మార్చి 31 తేదీ వరకూ హెచ్.పి.కి రు. 1000/- చొప్పున కట్టించుకోవానికి అవకాశం ఇచ్చి, ఆదుకోవాలి. ఎలక్ట్రిసిటీ అధికారులు వెళ్ళి వాళ్ల కనెక్షన్లు కట్ చేస్తున్నారు. హెచ్.పీకి రు. 3,500 కట్టమంటే రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతుల ఎడల సానుభూతితో ఆలోచించి, మార్చి 31 వరకూ టైం ఇస్తే 1,60,000 మంది రైతులు కనెక్షన్లను రెగ్యులరైజ్ చేసుకోవానికి ముందుకు వస్తారు. లేకపోతే రు. 3,500 కట్టాలంటే. ఈ పంటల వరకూ అయినా కనెక్షన్లు తీసేయకుండా చూడండి. తరువాత కడతారు. ఏదో ఒక అవకాశం ఇవ్వండి. లేకపోతే రైతులు నష్టపోయే అవకాశం ఉంది. సానుభూతితో ఆలోచించి, అవకాశం కల్పించాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, వాస్తవంగా రైతులకు కావలసిన అంశం కనుక ఈ 304 లో అది లేకపోయినా. మార్చి వరకూ రంగారెడ్డిగారు అడిగిన ప్రకారంగా ఆలోచించి సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- రెగ్యులరైజ్ అంటే ఏమిటి ? ఉన్నది రెగ్యులరైజ్ చెయ్యాలనే కదా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- ఇది అయోమయ పరిస్థితి . అర్థంకాని పరిస్థితి. మూడు టర్మ్స్ నుంచి నేను ఉన్నా కానీ తెలియడం లేదు. ఎప్పుడు ప్రస్తావించినా కూడా మంత్రిగారు చెప్పేది ఒకటి, మేము అడిగేది ఒకటి. సమస్యని ఏవిధంగా తీసుకుపోతారో మీరు చెప్పాలి. మేము చెప్పే పరిస్థితిలో లేము. ఇందులో పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనెక్షన్స్ గురించి మీరు ప్రస్తావిస్తారా? నేనా ? లేక మంత్రి గారా? ఎన్ని ఇల్లీగల్ కనెక్షన్స్ ఉన్నాయి అనేది ఇండస్ట్రీస్‌కి సంబంధించి చెప్పలేదు. వ్యవసాయ రంగం గురించి, తక్కువ ట్యారిఫ్ గురించి మంత్రిగారు ప్రస్తావించారు. ఎవరి కొంపముంచుకు పోతుందో అని పారిశ్రామిక, గృహ వినియోగదారుల అక్రమ కనెక్షన్స్ గురించి ప్రస్తావించకుండా భయపడ్డారేమో, అటూ ఇటూ చేసి సమాధానం ఇచ్చారు. సరైన సమాధానం ఇవ్వకుండా,

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక , గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

రైతులకు తప్పుడు కనెక్షన్స్ ఇవ్వడం. ఎక్కువ ట్యారిఫ్ కలెక్ట్ చెయ్యడం కోసం బోర్డు వారు వారికి అనుకూలమైన విధంగా సమాధానాన్ని మంత్రిగారి చేత శాసన సభలో చెప్పించారు. ఈ అంశం మీద గంటా, రెండు గంటలయినా చర్చిస్తే బాగుంటుంది. మొత్తం రికార్డ్‌తో మేము ప్రిపేర్‌గా ఉన్నాము. వ్యవసాయానికి 49 శాతం కన్‌సంప్షన్ అన్నారు. అది కాదు. 37 శాతమే కన్‌సంప్షన్. మండల వారీగా 10 మీటర్స్ అని నిర్ణయించారు. ఆ వివరాలు చెప్పకుండా చెప్పమంటే ఆ ప్రస్తావనే లేదు. ఇల్లీగల్ కన్‌క్షన్స్ గురించి 31 జనవరి వరకూ 1.13 లక్షల అక్రమ సెట్స్‌ను రెగ్యులరైజ్ చేశారు. కానీ వైర్, పోల్స్ వంటివి ఇవ్వడానికి కోట్ల రూపాయలుకావాలి. ట్రాన్స్‌ఫార్మార్స్ కావాలి. అవి లేకుండా చేశారు. 31.3.96 వరకూ ఇంకా 3.11 లక్షల ఫ్రెష్ అప్లికేషన్సుకి ఇవ్వాలి. వారంటారు. అక్రమంగా చేస్తే ఇస్తున్నారు కనుక మేమూ వైర్ వేసుకుంటాము అని దానికి సిద్ధంగా ఉన్నారు. ఆ వివరాలు లేకుండా అగ్రికల్చర్‌లో వాళ్ళు కుక్కర్స్ వాడుతున్నారు. టి.విలు చూస్తున్నారు. అంటే అది పద్ధతి కాదు. విద్యుత్‌ని అవసరం అయితే ఉపయోగిస్తారు. చావడానికి కాదు. విద్యుత్ ఇవ్వకుండా కుక్కర్లు వాడుతున్నారు. ఇంకోటి వాడుతున్నారు. అంటూ రాష్ట్రంలోని వ్యవసాయదారులను కించపరుస్తున్నారు. ఇండస్ట్రీస్‌కి సంబంధించిన ఇల్లీగల్ కనెక్షన్స్‌ని గురించి చెప్పరు. ఎన్ని కోట్ల రూపాయలు వారి నుండి బాకీ ఉందంటే చెప్పరు. వ్యవసాయదారులకు వాత పెట్టడానికి చెప్పిన ఈ సమాధానం సరిగ్గా లేదు. ఈనాడు అన్ కౌంటబుల్ పేల్‌పరేజ్‌ని రెగ్యులేట్ చేస్తే రు. 1000 కోట్లు వస్తుంది. రాష్ట్రంలో సెస్ ఉంది. సిరిసిల్లా కో ఆపరేటివ్ సొసైటీ సెస్ ఉంది. రాయలసీమ - కుప్పం, ఆంధ్రప్రాంతంలో అసెస్‌మెంట్ చేశారు. ఏవరేజ్‌గా 18 లక్షల పంప్‌సెట్స్ డీఫంక్ట్ అయి ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :- క్లారిఫికేషన్ ఆడగండి

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- సబ్జెక్ట్ చెప్పాలి. ఏవరేజ్‌గా రాష్ట్రంలో 18 లక్షల పంపుసెట్లు 9 గంటలు కాలినా, ఒక్కొక్క సెట్‌కి అసెస్‌మెంట్‌లో 2,500 మిలియన్ యూనిట్స్ కాలుస్తున్నారని అంటున్నారు. 2,700 మిలియన్ యూనిట్స్ రాయలసీమలో, ఆంధ్రప్రాంతంలో 2,700 మిలియన్ యూనిట్స్ అంటున్నారు. ఏవరేజ్‌గా 2500 మిలియన్ యూనిట్స్ కాలినా, రు. 400 కోట్లు, లేదా రు. 500 కోట్ల భారం కంటే పడదు. కానీ రు. 1000 కోట్లు అంటున్నారు. ఇది కాదు.

(బెల్)

మిస్టర్ స్పీకర్ :- ఏమి అడుగుతున్నారో క్లియర్‌గా చెబితే, వారు చెబుతారు మీరు డిస్కస్ చేసున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- డొమెస్టిక్, ఇండస్ట్రీస్‌కు చెందిన ఇల్లీగల్ కనక్షన్స్ గురించి చెప్పలేదు. ట్యారిఫ్ గురించి తక్కువ వసూలు చేస్తామని అన్నదానికి విశ్లేషణ

చెయ్యలేదు. ఇచ్చిన నోటీసు ఒకటి. చర్చఒకటి. జవాబు ఒకటి. నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. అగ్రికల్చర్ విషయంలో బోర్డ్ ఏం నిర్ణయించారో చెప్పండి. మంచలానికి 10 మీటర్ల లెక్క చెప్పండి. ఈ రాష్ట్రంలో వ్యవసాయ దారులు ఎంత కరెంటు కన్‌సంప్షన్ చేస్తున్నారో చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : - కోదండరెడ్డి గారు టారిఫ్ ఇంకా తక్కువ చెయ్యాలి రైతాంగానికి అన్నారు. మంచిదే గ త 6,7 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వానికి రైతులు ఎంత టారిఫ్‌ను చెల్లించారు. ఇప్పుడు ఎంత అనేది చూస్తే గతంలో చెల్లించిన దానికంటే ఈనాడు చెల్లిచేంది తక్కువ అన్నది గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. అదే విధంగా రంగారెడ్డి అడిగారు. టైం ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలన్నారు. గత అసెంబ్లీలో సభ్యుల డిమాండ్ మేరకు, వారి అవేదన. అందోళన మేరకు కరెక్ట్‌టైం పెట్టి, ఈ టైంలో రెగ్యులేట్ చేయిస్తాము. ఎక్స్‌టెండ్ చెయ్యండి. అని అడిగారు. రాఘవరెడ్డిగారు, నరసింహారెడ్డి గారు అంతా కూడా అడిగారు. మేము విశ్వాసంతో ఒక నెల రోజులు ఇచ్చాము. రెగ్యులరైజ్ అంబడైనలైన్ పోతుంటు అక్కడ బోర్ వేసుకుని, ఫ్రీగా కరెంటు తీసుకుంటే ఆ రైతులకే రెగ్యులరైజ్ చెయ్యాలి. అట్లాకాకుండా, 3.4 పోల్స్ దూరంగా తీసుకున్నా, రెగ్యులరైజ్ చెయ్యమని అంటున్నారు. అరకంగా రెగ్యులరైజ్ చేస్తే. కావలసిన మెటీరియల్ సప్లయ్ చెయ్యాలి. ట్రాన్స్‌ఫార్మర్. పోల్స్ ఇవ్వాలి. దానికి గాను 16 లక్షల మంది రైతాంగానికి సంబంధించిన పంటలు పాడుకావడానికి మేము సిద్ధంగా లేము. సభ్యులు అడిగినట్లు మూడు నెలలు - మూడు సార్లుగా ఎక్స్‌టెన్షన్ ఇచ్చాము. రెగ్యులరైజ్ చేశాము.ఇంకా మిగిలితే మార్చి తరువాత క్రొత్త కనెక్షన్స్ అగ్రికల్చర్‌కు సంబంధించి ఇవ్వడానికి గవర్నర్ ప్రసంగంలో ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. లక్షమంది కోసం చూసుకుంటే ఇప్పుడున్న రైతాంగం యొక్క పంట దెబ్బతినే అవకాశం ఉంది.

11.40 ఉ॥ ఇది నేను అశాస్త్రీయ పద్ధతి అని కాని, లేకపోతే ఆక్యురేట్‌గా 49 పర్సెంట్ అని కాని చెప్పదలచుకోలేదు. నోట్‌లో కూడా అదే చెప్పాను. ఇది అశాస్త్రీయ పద్ధతిలో 3.4 పద్ధతులలో అవలంభించే ఈ పంట విధానం, అదే విధంగా హార్స్ పవర్ యావరేజ్ తీసుకుని ఈ రాష్ట్రంలో ఉన్న 16 లక్షల పంప్ సెట్స్ యావరేజ్‌న ఇంత పని చేస్తాయి. ఇన్ని గంటలు పని చేస్తే ఇన్ని ఎకరాలు పంట సాగవుతుందని నాలుగు పద్ధతులతో లెక్క కట్టడం జరిగింది. పంట విధానం, విద్యుచ్ఛక్తి ఆడిట్, నమూనా మోటారు, సగటు హార్స్ పవర్ ద్వారా వాటిని లెక్క కట్టాము. ఇందులో కొంత పర్సెంటేజ్ తప్పు ఉండే దానికి అవకాశం ఉంది. మేము చెప్పిన పర్సెంటేజ్, మీరు చెప్పిన పర్సెంటేజ్ కాదు. కొంత వరకూ వేరియేషన్ ఉండే దానికి అవకాశం ఉంది. దీని ద్వారా రైతాంగానికి దొంగతనం పేరు పెట్టే ఆలోచన కాని సందర్భం కాని అవకాశం కాని మాకు లేదని, గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీనిలో అనేక రకాలయిన అవకాశాలున్నాయి. ఈ విద్యుచ్ఛక్తిలో మనకు సంబంధించి లెట్. ఫల్చరేజ్ అనేక మార్గాలలో అన్యాయం అయ్యే అవకాశం ఉంది. దానిని కూడ గమనంలోకి తీసుకుని రేపు రాబోయే భవిష్యత్తు కాలంలో కావలసిన మెజర్స్ తీసుకుని తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నాము. అప్లలకు సంబంధించి ఇండస్ట్రీస్‌కు సంబంధించి కమర్షియల్‌కు సంబంధించిన లిస్టును

సభ ముందు పెట్టమన్నారు. ఎవరయితే బకాయిలు ఉన్నారో దాని మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలు మూడు రోజులలో సభ ముందు ఉంచుతాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్యకుర్తి) : - అధ్యక్షా, విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వం రైతుల మీద ప్రేమ ఉన్నదని చెబుతున్నది. ఇచ్చిన సమాధానంలో పారిశ్రామిక వేత్తల గురించి అక్రమవినియోగం గురించి తెలియపరచలేదు. ఈనాడు ప్రత్యేకించి వెనుక బడిన ప్రాంతాలైన తెలంగాణా. రాయలసీమ రైతులకు అనేక ఇబ్బందులు ఉన్నాయి. ఏ మాత్రం నీటి వసతి లేక కరెంటు ఆధారంగా బావులపైన బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతులకు చెప్పలేని కష్టాలున్నాయి. ఒకవైపు పరిశ్రమలకు 24 గం॥ కరెంటు సరఫరా చేస్తు రైతులకు 9 గంటలు కరెంటు ఇస్తున్నామని చెబుతున్నా ఆ 9 గంటలలో మంచి వోల్టేజ్ తో సరఫరా లేక ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్న సంగతి మంత్రిగారికి తెలును. మంత్రిగారు ఒక్క రోజులో ట్రాన్స్ ఫార్మర్స్ కాలిపోతే ఇస్తామంటున్నారు. కాని రైతులు ట్రాన్స్ ఫార్మర్ ట్రాక్టర్ల మీద తీసుకు వెళ్ళితే వారం రోజులయినా కూడా ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- డిసీజ్ నాట్ డిస్కషన్ ఆన్ పవర్

శ్రీ వై. కిష్టారెడ్డి :- రైతుల పంటలు కాపాడటానికి మానవతా హృదయంతో ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఇమీడియట్‌గా అమర్చాలి. అదికూడా మీరు వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ ప్రభుత్వానికి వెనుకబడిన ప్రాంతాల మీద, రైతుల మీద ప్రేమ ఉన్నట్లయితే...

మిస్టర్ స్పీకర్ :- పవర్‌డిమాండ్ మీద డిస్కషన్ కాదు. ఐ యామ్ నాట్‌పర్మిటింగ్ యు. ప్లీజ్ చెక్ యువర్ సీట్. 304 మీద క్లారిఫికేషన్.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, 304 లో క్లియర్ కట్‌గా పారిశ్రామిక గృహ వినియోగ దారులకు, అక్రమ విద్యుచ్ఛక్తి కనెక్షన్ల గురించి అంతే కాకుండా వ్యవసాయం నుంచి తక్కువ టారిఫ్ వసూలు చేయడం గూర్చి అని ఇచ్చారు. రాష్ట్రంలో 1982 లో కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడు కరెంట్ ఎక్సెస్ ఉంది. మన రాష్ట్రం ఆ రోజులలో వేరే రాష్ట్రాలకు పవర్ సప్లయి చేసింది. అంత ఎక్స్‌స్ ఉంది. తెలుగు దేశం ప్రభుత్వ వచ్చిన తరువాత 1989లో మనం వేరే రాష్ట్రాలకు సప్లయ్ చేసేది పోయి వేరే రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి అడిగినా ఇచ్చేపరిస్థితి లేదు. ఇప్పుడు సబ్సిడీ మనం సెంట్రల్ గవర్నమెంట్ మంచి పర్చేస్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- డిసీజ్ 304 ప్లీజ్

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డుకు లాస్ వస్తున్నది అంటున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం ప్రభుత్వ విధానం వల్ల వచ్చింది. ప్రభుత్వమే దీనికి బాధ్యత.

మిస్టర్ స్పీకర్ :- ఏ ప్రభుత్వం అండి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అక్కడ ఉండి పని చేసే కార్మికుల మీద దుమ్మెత్తి పోస్తే ఏమి వస్తుంది సర్ ? ఇప్పుడు మనం సబ్సిడీ బియ్యం సెంట్రల్ గవర్నమెంటు నుంచి పర్చేజ్

చేస్తున్నాము. ఇప్పుడు మనం రు. 3.50 లకు పీరికిసప్లయ్ చేసినా ఏదయితే ధరకు వారు సప్లయ్ చేస్తున్నారో ఆధర ఇచ్చి మనం తీసుకోవడం జరగుతోంది. రు. 6.00 లు. 6.50 లు కాని మనం పర్చేజ్ చేసి రు. 3.50లకు ఇవ్వడం జరగుతోంది. కాని కరెంటు విషయంలో పవర్ సప్లయ్‌లో గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నాము. నుమారు రు. 1000 కోట్లు నుంచి రు. 1500 కోట్ల సబ్సిడీ ఇస్తున్నాము. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 1983 నుంచి ఇప్పటి వరకు సబ్సిడీ చెల్లించడం లేదు. అధికారంలోకి రావాలని ప్రజలకు వాగ్దాన చేసారు. రైతులకు వాగ్దానం చేసి ఓట్లు వేయించుకుని రు. 50 లకుహార్స్ పవర్ సప్లయ్ చేస్తామని ఈమధ్య ఒకహార్స్ పవర్‌కి రు. 400 లు చొప్పున 10 హెచ్.పి.రు. 4000లుఛార్జీ చేసి రు. 3500 లదాకా ఎక్కువ కరెంటుకు ఛార్జ్ చేయడం జరిగింది. దీనికి సబ్సిడీ రూపంలో చెల్లించాలి కదా? ఈ గవర్నమెంట్ సబ్సిడీ రూపంలో చెల్లించ కుండా చేస్తున్నది. రు. 925 కోట్లు ఈ మధ్యన రెండు సార్లు కరెంట్ ఛార్జెస్ పెంచడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- ఐయామ్ నాట్ ఎలవింగ్ యు. బడ్జెటు మీద డిస్కషన్ తీసుకోవాలి ప్లీజ్.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ట్రాన్స్ ఫార్మర్స్ గురించి చెప్పడం జరిగింది. 48 గంటలలోమేము రీప్లేస్ చేస్తాము అంటున్నారు. ఇది అవాస్తవం. దీనిపైన హౌస్ కమిటీ వేయండి. మేము ప్రూవ్ చేస్తాము. వారం రోజులు కాదు, 48 గంటలు కాదు, నెల రోజులైనా ట్రాన్స్‌ఫార్మర్స్ చూసే దిక్కు లేదు. గవర్నమెంట్‌కు చిత్త శుద్ధి ఉంటే హౌస్ కమిటీ వేయండి. మేము నిరూపిస్తాము.ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టాలు రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మామీద చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ఐ హావ్ బీన్ అబ్జర్వ్ది ప్రొసీడింగ్స్ . ఏమీ చెప్పలేదు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మమ్ములను మాట్లాడనివ్వండి. మేము ప్రూవ్ చేస్తామండి. మాకు మైకు ఇవ్వండి. నేను కన్‌క్లూడ్ చేస్తాను. కొద్ది మంది ఇండస్ట్రియలిస్టులు కోట్లాది రూపాయలు బాకీ ఉంటే వారికి కరెంట్ కట్ చేసిన తరువాత కూడా .....

మిస్టర్ స్పీకర్ : - క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఎలక్ట్రిసిటీ బోర్డు కరెంట్ సప్లయ్ ఇవ్వవద్దు అంటే కూడా ముఖ్యమంత్రి గారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన దానిపైన పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులకు కోట్లాది రూపాయలు బాకీ ఉంటే కూడా మీరు ఇవ్వడం జరిగింది. వారి పేర్లు మాకు తెలియ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఆ పేర్లు మీరు చెప్పండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమంటే, ఈరోజు ఇల్లీగల్

కనెక్షన్లు మీరు రెగ్యులరైజ్ చేయండి. ఎందుకంటే మీరు రెగ్యులరైజ్ చేసినా, చేయకపోయినా కరెంటు ఎలాగూ వాడుకుంటున్నారు కనుక బోర్డు మీద భారం పడుతోంది. మీరు టైం కొంచెం ఎక్స్‌టెండ్ చేసి ఇల్లీగల్ కనెక్షన్లు లీగలైజ్ చేస్తే కనీసం బోర్డుకు రెవిన్యూ వస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- ఇల్లీగల్ కనెక్షన్లు ఎలా వాడుకుంటారు?

శ్రీ ఇ.ప్రతాప రెడ్డి :- డైరెక్టుగా దొంగ కనెక్షన్లు తీసుకుని వాడుకుంటున్నారు టాప్ చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు) : - అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని క్లారిఫికేషన్ అడుగుతున్నారు. ఇప్పుడిచ్చిన ఆన్సర్‌లో మాకు ఒక అనుమానం వ్యక్తం అవుతోంది. స్లాబ్ సిస్టం ఎత్తేసి మళ్ళీ ఏమయినా వ్యవసాయ దారులకు మీటర్ సిస్టం పెడతారా? స్పెసిఫిక్‌గా ఆన్సర్ కావాలి. ఈ ఆన్సర్‌లో మాకు అర్థం అవుతోంది. మీటర్లు పెట్టే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని.

శ్రీ గాదె లింగప్ప (గూడి) :- అధ్యక్షా, మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు 1 లక్ష 60 వేల కనెక్షన్లు ఇల్లీగల్‌గా తీసుకున్నారని మంత్రిగారు చెబుతున్నారు. రెగ్యులరైజ్ చేయడానికి జనవరి 15 వరకు టైం ఇచ్చారు. రూ. 5 వేలు కట్టలేక పోయారు. అందువల్ల విజిలెన్స్ వారి ద్వారా స్పెషల్ డ్రైవ్ చేస్తూ అన్ని డిస్‌కనెక్టు చేస్తున్నాము. వారు మళ్ళీ రెగ్యులరైజ్ చేసుకోవాడానికి చర్యలు తీ సుకొంటామని చెబుతున్నారు. 1 లక్ష 60 వేల కనెక్షన్ల కంటే ఒక్కో కనెక్షన్‌క్రింది 10 ఎకరాలు మనం పెట్టుకున్నా కూడా 16 లక్షలు ఎకరాలు పంట ఈరోజు వేసుకున్నారైతాంగం తీవ్ర ఆందోళన చెందుతెన్నారు. నిన్న జీరో అవర్‌లో ఈ విషయం పభదృష్టికి తెచ్చాము.

అంతేకాకుండా జనవరి 15 కి రు. 5 వేలు కట్టలేని రైతులు ఇంతకు ముందు మన సభ్యుడు చెప్పినట్లు రు. 3500 లు హెచ్.పి. అంటే రు.17,500 లు కట్టాలి.నేను రిక్వెస్టు చేసి అడుగుతున్నదేమంటే రైతులకు టైం ఇవ్వండి. రెండు ఇన్‌స్టాల్ మెంట్స్ తో కట్టడానికి టైం ఇవ్వండి. టెంపరరీగా డిస్ కనెక్టు చేయడం వల్ల పంటలంతా పోతాయి. అసలే వర్షాలు పడి, వరదలు వచ్చి వంటంతా పూర్తిగా నష్టపోయి కనీసం రు. 50 వేలు, లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి బోర్స్ వేసుకుని, పైప్స్ వేసుకుని రైతాంగం ఇబ్బంది పడుతోంది. ఆ విధంగా డిస్‌కనెక్టు చేసిన దాని వల్ల నష్టపోతున్నామని రైతులు అడుగుతున్నారు కాబట్టి రైతు క్షేమం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కనీసం సభ్యుల అభిప్రాయంతో మార్చి వరకూ టైం ఇవ్వండి. డిస్‌కనెక్టు చేయకండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి ప్రభుత్వం గతంలో ఎక్కడా లేని విధంగా సప్లయి చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎక్కడా కూడా రోలింగ్ స్టాక్స్ ని కంపల్సరీగా జిల్లాల హెడ్ క్వార్టర్సులో పెడుతున్నాము. అదేవిధంగా ట్రాన్స్‌పోర్టేషన్ కూడా అవసరం అయితే ఎ.పి.ఎస్. ఇ.బి. ద్వారా తీసుకువెళ్లి ట్రాన్స్‌ఫార్మర్స్ ఇమీడియట్‌గా ఎరక్ట్ చేయాలని చెబుతున్నాము. ఎక్కడయినా కమ్యూనికేషన్ గ్యాప్ ఉంటే...

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- హౌస్ కమిటీ వేయండి. మీరు మాట్లాడుతున్నారు కాబట్టి మేము ప్రూవ్ చేస్తాము. ఎందుకు మాట్లాడుతున్నారు ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- వేసిన కమిటీలకు మీరు చాలా ప్రూవ్ చేశారండి.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ జనార్ధన రెడ్డిగారు టేక్ యువర్ సీట్.మీరు మాట్లాడినంత సేపూ వారు మాట్లాడలేదు. లెట్‌హిమ్ రిప్లయి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : - హౌస్ కమిటీ అక్కర లేదు. దగ్గరలో ఎక్కడా కూడా వ్యవసాయ దారులకు ఉన్న ట్రాన్స్ ఫార్మర్స్ అయన దృష్టికే రావు. ఈ ఇస్యూలో చాలామంది మాట్లాడారు.

11.50 ఉ॥ శ్రీ పి.జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, నా దృష్టికి రాలేదు అని వారు చెప్పడం మంచి పద్ధతి కాదు. మంత్రులు యిష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉంటే తమరు ఊరుకుంటే ఎట్లా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- జనార్ధన్ రెడ్డి గారు టారిఫ్ గురించి అడిగారు. కోదండరెడ్డిగారుఅడిగినప్పుడు జవాబు చెప్పాను. గత ఆరు సంవత్సరాల టారిఫ్ కంటే తక్కువే వుందని చెప్పాను. ఇంకా తక్కువ అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కిష్టారెడ్డి గారు ట్రాన్స్ పార్మర్స్ గురించి అడిగారు. కమ్యూనికేషన్ గ్యాప్ వుంటే, స్టాక్ లేకపోతే ప్రభుత్వ దృష్టికి తీసుకు రండి. రిలీఫ్ స్టాక్‌ను అన్ని జిల్లాలో పెట్టాము. రవీంద్రారెడ్డి గారికి నోట్ చూస్తే వచ్చిన సందేహం మాకు రాలేదు. మీటర్లు పెట్టే ఆలోచన మాకు లేదు. గాదెలింగప్పగారు రెగ్యులరైజేషన్ కు సంబంధించి అడిగారు. శాసనసభ్యులు కోరినప్పుడు వారి ఆవేదన. ఆందోళన మన్నించి రైతాంగం కోసం మూడుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చాము. ఇంకా ఎక్స్‌టెన్షన్ ఇస్తూ పోతే క్రొత్త వారు చేరి వెయ్యిరూపాలయకే కనెక్షన్ తీసుకునే అవకాశం ఉంది. విచ్చలవిడిగా విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చి ధనం వృధా చేసే ప్రయత్నం చేయవద్దని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ క్రాప్ పాట్రన్ తరువాత రు. 3,500 చొప్పున చేయడానిక ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇన్‌స్టాల్‌మెంట్స్ విషయంలో ముఖ్యమంత్రిగారితో సంప్రదించి చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :- ఇప్పుడు బడ్జెట్ మీద డిస్కషన్ తీసుకుందాము.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, ప్లీజ్, ఒక్క నిమిషం.

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక , గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్లను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

మిస్టర్ స్పీకర్ :- వాట్‌ఈజ్ యువర్ ప్లీజ్ .

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :-అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం సరిగా లేదు. పార్టీలకు అతీతంగా చర్చ జరగాలి. ఇది తెలుగుదేశం పార్టీకి మాత్రమే చెందిన అంశం కాదు. మంత్రిగారు సమస్య పరిష్కార మార్గాన్ని చూడాలి. అధ్యక్షా, తమ ప్రాంతంలో ఎక్కువ వ్యవసాయ కనెక్షన్స్ లేవు, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మొత్తం మీటర్లు, మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, రైతుల కష్టడీలో ఉన్నాయి. ఎక్కువ ఫిల్‌ఫిరేజ్ వున్నందున ఎక్కువ కనెక్షన్స్ ఉన్నందున మోటర్లు నడిచే పరిస్థితి లేదు. కోట్ల రూపాయల భారం రైతాంగం మీద పడుతోంది. ఇది చాలా దారుణమైన విషయంరు. 250 కోట్లు విద్యుత్ బోర్డుకు ఇచ్చిట్రాన్స్‌ఫార్మర్ల వైరు ఇస్తే తప్ప తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఉన్న అస్థవ్యస్థ పరిస్థితి చక్కబడదు. రైతులకు తృప్తిగా కలిగించే విధంగా చేయవలసింది కోరుతున్నాను. అధ్యక్షా. 50 యూనిట్స్ కు ఇంత చార్జ్ 100 యూనిట్స్ కు ఇంత ఛార్జ్ అనేది డొమెస్టిక్ విద్యుచ్ఛక్తి విషయంలో ఉంది. 101 వ యూనిట్ వాడుకుంటే రు. 150 చెల్లించవలసి వస్తున్నది. ఒకవైపు బోర్డువారు డబ్బు దోచుకుంటూ ఉండగా మరొకవైపు ప్రభుత్వం కూడా రైతు దగ్గర డబ్బు దోచుకుంటూ పరియగు కేటాయింపులు చేయడం లేదు. రాష్ట్ర శాసనసభలో మరొకసారి రైతును అవమాన పరిచే విధంగా జవాబు ఉంది. శాసనసభ్యులు అడిగిన ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. రాష్ట్ర రైతాంగానికి వ్యతిరేకంగా ఈ యొక్క ప్రయత్నం చేస్తున్నారు కనుక. దానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది

(భారతీయ జనతా పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీయం. కోదండరెడ్డి :- అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

Mr. Speaker :- I do not allow any clarification . If you want to protest you can express your protest .

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ అవసరమంటే వెంటనే ఏర్పాటే చేస్తాము అని అన్నారు, కమ్యూనికేషన్ గ్యాప్ వుంతే చెప్పలేనని అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని సింగారం గ్రామంలో హరిజనులు కమ్యూనిటీ వెల్‌కు ట్రాన్స్‌ఫార్మర్ కావాలని అడుగుతే సంవత్సరం గడిచినా ఇంకా అందలేదు. సిపియం సభ్యులు శ్రీ పి. రాములు అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కావాలంటే వారిని అడగండి. ఒక ఉదాహరణగా చెబుతున్నాను. ఏదిఏమైనా రైతులకు మీరు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు. కండక్టర్లు, వైరు, పాల్స్ ఇవ్వడం లేదు. రైతుల పైన భారం వేస్తున్నారు. ఫిలఫరేజ్ విషయంలో ఏదైనా చేస్తే మేము కూడా సహకరిస్తాము, కానీ రైతులకు మాత్రం భారం కలగకూడదు. అడిగిన వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తామని అంటున్నారు. ఎన్ని ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చారు ? ఎన్ని అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయనేది చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- డిస్కషన్ ఆన్ బడ్జెట్ రాజేశ్వరరావు గారూ మాట్లాడండి.

శ్రీ పి. రాములు (అచ్చంపేట) :- రెండు యిన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చి ఆదుకునే ఏర్పాటు చేస్తామనేది ఎస్యూరెన్సా?

మిస్టర్‌స్పీకర్:- ముఖ్యమంత్రితో మాట్లాడి చెబుతానని మంత్రిగారు అన్నారు. ఇంకా ఏవయినా ఉంటే బడ్జెట్ డిమాండ్స్ సందర్భంగా మాట్లాడండి.

శ్రీ పి. రాములు :-అధ్యక్షా, మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- రాజేశ్వరరావు గారూ, మాట్లాడండి. The issue is one and the Minisster has already told the House.

శ్రీ పి. రాములు :- అధ్యక్షా, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, క్రొత్తగా రెగ్యులరైజేషన్ చేసే విషయం రామయ్య గారు, రంగారెడ్డి గారు అడిగారు. ముఖ్యమంత్రిగారితో సంప్రదించి క్రొత్తగా రెగ్యులరైజేషన్ చేయవలసి ఉంటే ఏ పరిస్థితిలో చేయాలనేది చేయడం కోసం చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ :- డిబేట్ ఆన్ బడ్జెట్.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- చెప్పండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మేము 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసుకు సంబంధించి ప్రశ్న ఒకటైతే జవాబు మరొకటిగా ఉంది. ట్రాన్స్ ఫార్మర్స్‌కు సంబంధించి 48 గంటలలోపల రిప్లేస్ చేస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. ఇది అవాస్తవం, కోదండరెడ్డిగారు ఉదాహరణ కూడా చెప్పారు. చాలా చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, కండక్టర్లు, ఇన్సులేటర్లు, పాల్స్, ఏవీ లేవు. ముఖ్యంగా దీనిపైన హౌస్ కమిటీ చేయవలసిందిగా కోరుతున్నాము. కానీ హౌస్ కమిటీ కూడా వేయడం లేదు. కొంతమంది ఇండస్ట్రియలిస్టులు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- లిస్టు పెడతామన్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఎలక్ట్రిసిటీ బోర్డు డిస్‌కనెక్ట్ చేసిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు కావలసిన వారికొరకు కనెక్షన్స్‌ఇప్పిస్తున్నారు.

(బెల్)

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం : "పారిశ్రామిక , గృహ వినియోగదారులకు అక్రమ విద్యుత్ కనక్షన్స్‌ను గూర్చి వ్యవసాయ రంగం నుండి తక్కువ టారిఫ్ వసూలు చేయుటను గూర్చి"

ప్రాబెన్సు చేస్తున్నా సందర్భంగా మాట్లాడనీయండి . రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇల్లీగల్ కనెక్షన్స్ ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ఎలిగేషన్ చేయాలంటె నోటీసు ఇవ్వాలి.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- ముఖ్యమంత్రికి కావలసిన ఇండస్ట్రియలిస్టులకు ఇల్లిగల్‌గా కనెక్షన్ ఇవ్వడం జరుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు వన్ హెచ్.పి. మోటార్‌కు రు. 50 వసూలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈనాడు అధికారం వచ్చాక రైతులు వాడుకునే కరెంట్ పైన ఛార్జెస్ ఏవిధంగాపెంచాలి . రెగ్యులరైజేషన్ చేయడానికి ఎట్లా అధిక మొత్తం వసూలు చేయాలనే ఆలోచన చేస్తున్నది. ఇకరైతులను ఆ దేవుడే కాపాడాలి. ఎక్స్‌టెన్షన్ చేయమంటే చేయడం లేదు., ప్రజలపైన రు.920 కోట్ల పన్నుల భారం వేశారు. వీరు ఎన్నో వాగ్దానాలు చేశారు. సబ్సిడీ కూడా చెల్లించకుండా రైతుల పైన భారం వేయడంజరుగుతోంది. హౌస్ కమిటీ వేయయంటే వేయడం లేదు. డొమెస్టిక్ కనెక్షన్ విషయంలో కూడా విధానం సరిగా లేదు. వీరి నిజ స్వరూపం ప్రజల ముందు బయటపెడతాము. వారి తప్పులు బయటపెడతాము. హౌస్ కమిటీ వేయమనండి. చిత్తశుద్ధి ధైర్యం దమ్ము ఉంటే హౌస్ కమిటీ వేయమనండి. ప్రూవ్ చేస్తాము. హైస్ కమిటీ వేయనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

12.00 మ॥ శ్రీమతి యన్ లక్ష్మీ పార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ఇది రైతుల సమస్య ఇది రాజకీయాలకు అతీతంగా చర్చించవలసిన సమస్య. ఈరోజు ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రైతుల జీవితం అస్తవ్యస్తం అయ్యే పరిస్థితి వచ్చింది. యన్. టి. రామారావు గారు తెలుగు దేశం ప్రభుత్వంలో రైతులకు అనేక రాయితీలు కల్పించారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి హార్స్ పవర్‌కు రు. 50 మాత్రమే వసూలు చేయడం ద్వారా, ప్రతి ఏటా లక్ష విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం ద్వారా వ్యవసాయాభివృద్ధి జరగడమే కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కూడా జరిగింది. రు. 900 కోట్లు విద్యుత్ ఛార్జెస్ పెంచి దానికి తగు వనరులు ప్రభుత్వం చూపించలేని ఈ పరిస్థుతుల్లో రైతులు ఎదుర్కొంటున్న దారుణమైన ఇబ్బందులను ప్రభుత్వం గమనించలేని పరిస్థితుల్లో ఉంది. ఎవరో సామెత చెప్పినట్లు ఒకచోట గాయమైతే మరొక చోట మందు వేసినట్లు. విద్యుత్ అక్రమ వినియోగానికి రైతులే కారణం అనే విధంగా ప్రభుత్వం వ్యవహరించే తీరు చాలా దురదృష్టకరం, పారిశ్రామికవేత్తలు కోట్ల రూపాయలు విద్యుత్తును అక్రమంగా వినియోగిస్తూ ఉండగా ప్రభుత్వం ఆవిషయంలోఎంక్వయిరీ చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నిర్దుష్టమైన ప్రణాళికను రూపొందిస్తుందా? కమిటీని ఏర్పాటు చేస్తుందా ? ఎక్కడెక్కడ పారిశ్రామిక వేత్తలు అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తున్నారనే దానిమీద చిత్తశుద్ధితో వ్యవహరించడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా? తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతంలోని రైతులకువిద్యుత్ కనెక్షన్స్

విషయంలో విద్యుత్ ఛార్జెస్ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం రాయితీలు ఇవ్వలేక పోయింది. ప్రభుత్వం సరియగు సమాధానం చెప్పలేక పోయింది. ఈనాడు రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్స్ విషయంలో ఇంత డబ్బు ఒకేసారి కట్టాలంటే రైతులకు ఇబ్బందిగా ఉంది. రైతులకు ఒకవైపు ట్రాన్స్‌ఫార్మర్లు పోల్స్ ఇవ్వలేని ప్రభుత్వం విద్యుత్ ఛార్జెస్ మాత్రం విపరీతంగా పెంచుతోంది. రైతు సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదనేది వాస్తవం. విద్యుత్తును సరఫరా చేయలేని ప్రభుత్వం పార్లమెంట్ ఎలక్షన్స్‌ముందు ఒకమాట చెప్పడం జరిగింది.

(బెల్)

రోజుకు 12 గంటలపాటు రైతులకు విద్యుత్తును ఇస్తామని అవసరమైతే పొరుగు రాష్ట్రాల నుండి తెస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ప్రకారంగా రైతులకు ఇవ్వలేకపోయింది.

Mr Speaker :- This is not with regard to power supply but regarding illegal connections. You confine to the subject.

శ్రీమతి ఎన్. లక్ష్మి పార్వతి :- ఏనుగులు పోయే దారిని వదిలి చీమలు పోయే దారిని పట్టినట్లుగా ప్రభుత్వ విధానం ఉన్నది. కోట్ల రూపాయల అక్రమ విద్యుత్తును వాడుతున్న వారిని వదలిపెట్టి సామాన్య రైతులు, రు. 10 విద్యుత్తును కాల్చే వారిని పట్టుకొంటాము. చర్యలు చేపడతామని ప్రభుత్వం. విధానాన్ని నిరసిస్తున్నాను. మంత్రిగారిని జవాబు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు జవాబు చెప్పారు.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి :- సరియగు జవాబు రాలేదు.

Mr Speaker :- Already discussions have gone. They (BJP & Congress) have made walk - outs . please.

1997-98 సంవత్సరమునకు బడ్జెట్ పై సాధారణ చర్చ

శ్రీ సిహెచ్ . రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈ సంవత్సరపు బడ్జెటును గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు రు. 565 కోట్ల లోటుతో ప్రవేశపెట్టారు.

మిస్టర్ స్పీకర్ :- 40 నిమిషాల్లో ముగించండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఇందాక మనం విద్యుచ్ఛక్తి సమస్యపైన చర్చించిన సమస్య రాష్ట్రం యొక్క ఆర్థిక సంక్షోభం కారణంగా విద్యుచ్ఛక్తి రంగంతోబాటు మొత్తం ఉత్పత్తి రంగం, పరిశ్రమలు వ్యవసాయం వాణిజ్యావ్యాపారాలు, అనేకానేక విధాలుగా స్థంభించబడిన పరిస్థితుల్లో ఎంత పురోగమనం సాధించాలో అంతగా సాధించలేక పోయిన పరిస్థితుల్లో మన రాష్ట్రం వున్నది అనే విషయాన్ని మీకు ప్రధమంగా గుర్తు చేయకతప్పదు. అధ్యక్షా, ఈ రాష్ట్రం 20 ఏళ్ళ నాడు యావత్ భారతదేశంలో అక్షర క్రమంలో ఉన్నట్లుగానే అగ్ర రాష్ట్రంగా అనేక సందర్భాలలో అనేక అంశాలలో అభివృద్ధిని సాధించిన విషయంచూశాము.

దురదృష్టవశాత్తు ఈనాడు ఆంధ్ర రాష్ట్రం పరిస్థితి తలసరి ప్రణాళికా కేటాయింపులను బట్టి చూస్తే ఎంత తగ్గిందనేది తెలుస్తుంది. ఇదంతా మంత్రిగారు ఇచ్చిన లెక్కల్లోనే స్పష్టంగా ఉంది. నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు గవర్నర్ గారి ప్రసంగానికి సమాధానం చెబుతూ చాలా అంకెలు చెప్పారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. అదనంగా మరికొన్ని విషయాలను వారి దృష్టికి తమ ద్వారా తీసుకురాదలచుకున్నాను. అధ్యక్షా, తలసరి ప్రణాళికా కేటాయింపు ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో రు. 301. 3 పైసలు మాత్రమే ఉంది. అదే కర్నాటకలో రు. 684 ఉంది. యావత్ భారతదేశంలోని రాష్ట్రాలన్నింటితో కంపేర్ చేసి సమయం ఎక్కువ తీసుకోను. ముఖ్యమైన దక్షిణాది రాష్ట్రాలు మహారాష్ట్రతో మాత్రమే పోలుస్తాను. ఆంధ్ర రాష్ట్రంలో 301.3 పైసలు కర్నాటకలో రు. 684 కేరళలో రు. 410 తమిళనాడులో రు 469 మహారాష్ట్రలో రు. 526 పశ్చిమ బెంగాలులో మనకంటే తక్కువ అంటే రు 235 మాత్రమే ఇవన్నీ తలసరి ప్రణాళికా కేటాయింపులు. ఈ యొక్క ప్రణాళికల కేటాయింపులు క్రమేణా తగ్గుతున్నాయనే విషయం గమనంలో పెట్టుకోవడం అవసరం. దానికి కేంద్రం, రాష్ట్రం బాధ్యత వహించాలి. కానీ ఏవిధంగా బాధ్యత వహించబడలేదనేది చర్చిద్దాము. అదేవిధంగా నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ 1981-82లో ఆంధ్రప్రదేశ్‌లో రు 7,324 కోట్లు యావత్ భారతదేశంలో రు 1లక్ష 10 వేల 343 కోట్లు 1985-86 నాటికి 9,047 కోట్లకు పెరిగింది. 1981-85 మధ్య అంటే 5 సంవత్సరాల తరువాత 2 వేల కోట్ల పై చిలుకు పెరిగింది. 5 సంవత్సరాల తరువాత అంటే 1990-91 లో రు. 11.783 కి వచ్చాము. 1995-96 రు. 11 వేల కోట్ల నుండి రు. 13 వేల కోట్లకు పెరిగాము. ఈ పెరుగుదల పూర్తిగా నత్తనడక మాత్రమే తప్ప ఇతర రాష్ట్రాతో పోల్చినప్పుడు యావత్ భారతదేశంతో పోల్చినప్పుడు ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్నదేశాల గమనంతో పోల్చినప్పుడుమన పోలిక సంతృప్తికరంగా లేదు.చాలా నత్తనడకలో ఉన్నాము. వెనుకబడిపోవడానికి కారణం అదే అని మనవి చేస్తున్నాము. బడ్జెటరీ కేటాయింపులు చూస్తే పర్ క్యాపిటా స్టేట్ బడ్జెటరీ కేటాయింపులు వివిధ పద్దుల క్రింద ఆంధ్రప్రదేశ్‌లో రు. 1536.8 పైసలు ఉంది. అందులో మెడికల్ అండ్ హెల్త్ పైన రు. 73 విద్యపైన రు 262 కేటాయించబడింది.గుజరాత్‌లో పర్ క్యాపిటా బడ్జెటరీ కేటాయింపులు రు. 1979.3 పైసలు మెడికల్ అండ్ హెల్త్ పైన రు.87 విద్యపైన రు. 345 కర్నాటకలో రు. 2,115 మెడికల్ అండ్ హెల్త్ పైన రు. 111 విద్యపైన రు. 451 ఈ విధంగ ఆ వివిధ రాష్ట్రాలతో పోల్చినప్పుడు మెడికల్ అండ్ హెల్త్‌కు మనం కేవలం రు. 73 మాత్రమే కేటాయిస్తున్నాము,. మిగతా రాష్ట్రాలు రు. 300, రు. 337 రు. 380 రు. 400 ఈ విధంగా కేటాయించడం జరుగుతోంది మనకంటే అత్యధికంగా కేటాయిస్తున్న పొరుగు రాష్ట్రాలు దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి బీహార్, ఒరిస్సాలలో మనకంటే తక్కువ ఉందని సంతృప్తిపడవచ్చు. యావత్ భారతదేశంలో విద్య వైద్యం పైన మనకంటే ఎక్కువ ఖర్చు పెడుతున్నారు. ఇతరత్రా జీవితవసరాలపైన మనకంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారనేది దృష్టిలో వుంచుకొని ఈవిధంగా తగ్గిపోవాడానికి కారణాలు ఏమిటో క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప రాష్ట్రాభివృద్ధి గురించి మనం ఆలోచించలేము.

(శ్రీ జి. అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

12.10 మ॥ శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఇదే సందర్భంగా మన రాష్ట్రం యొక్క ఆదాయాన్ని ఒకసారి పరిశీలన చేయండి. మంత్రిగారు చాల చెప్పారు. చాలా వివరాలు చెప్పారు. వాటిని పరిశీలించండి. వాటి నుండి మనం గుణపాఠాలు నేర్చుకోవాలి. ఆదిశగా విధానపరమైన వ్యవస్థాపరమైన చర్యలు తీసుకోండి. ఆ విధంగా చేస్తేనే మనరాష్ట్రం యొక్క అభివృద్ధి జరుగుతుంది అనే విషయాన్ని బాధ్యతగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

1989-90 వ సంవత్సరములో మన రాష్ట్రం యొక్క వనరులు ఆదాయాన్ని చూసినట్లయితే 3285.97 కోట్ల రూ. లు అయితే, 88-89 లో 2934.18కోట్ల రూ.లకు తగ్గింది. 89-90 కి అంటే 351.79 లక్షలు ఉన్నమాట. ఈవిధంగా ప్రతి సంవత్సరం లెక్కలు తీసినట్లయితే - వారు ఆ ప్రయత్నం చేయలేదు. మన డిపార్టుమెంట్ వారు కూడా చేయ లేదు. నేను హోమ్ వర్క్ చేసి చెపుతున్నాను. 89 కి 90 కి పోల్చి చూసినట్లయితే 508 కోట్ల రూ.ల ఆదాయం పెరిగింది. అట్లాగే, 90 నుండి 91కి చూసినట్లయితే 556 కోట్ల రూ.లు పెరిగింది. అట్లాగే 92 కి 93 కి పెరుగుదల చూస్తే 585 కోట్ల రూ.లు పెరిగింది.అట్లాగే 93 నుండి 94 వరకు చూస్తే 591 కోట్లు రూ.లు పెరిగింది. అట్లాగే 94 నుండి 95 వరకుపెరుగుదల చూస్తే 572 కోట్ల రూ.లకు పెరిగింది. ఈ 500. 525,550 కోట్ల రూ.ల చుట్టే పెరుగుదల పెరిగింది. వాటన్నింటిని మీరు గమనంలోకి పెట్టుకోండి. 1996-97 చూసినపుడు, అంటే ఇప్పుడు అంచనాలు చేస్తున్నాం కదండీ, దాదాపు 1189 'కోట్ల రూ. లుపెరిగింది. 500 కోట్ల రూ.లు. 600, 700 కాదు, ఒక్కసారిగా 1189 కోట్ల రూపాయల ఆదాయం పెరిగిందని అంచనా వేశారు. ఎప్పుడూ, 1986-87లోనే. 1189 కోట్ల రూ.లు అంకెల గారండీ అని ప్రపంచంలో పత్రికలు వ్రాస్తూ ఉంటే, ఉపన్యాసాలు చేస్తూ ఉంటే. కాదు, కాదు అని మంత్రులు చెపుతూ ఉంటారు. నేను ఆడుగుతున్నాను పదేళ్ల లెక్కలిచ్చారు. ప్రతి సంవత్సరం 500,520, 530 కోట్ల రూపాయలు మాత్రమే పెరుగుతూ ఉంటూ, పోయిన సంవత్సరం యొక్క అంకాలు ఇంకా రానపుడు రివైజ్డ్ ఎస్టిమేట్ పార్ట్ మాత్రమే వచ్చినప్పుడు దేనిపైన ఆధారపడి మీరు 1189 కోట్ల రూ. ల ఆదాయం రాష్ట్రంలో పెరిగిందని, ఏ అంకెలపైన ఆధారంగా చేసుకొని వ్రాసినారు.? కేవలం ఆదాయాన్ని ఎక్కువ వేసి చూపించుకొని ఆ తరువాత ఖర్చులు పెరిగి బడ్జెటులోటు తగ్గింది అని చెప్పుకొనే ప్రయత్నం కాదా ఇది. ఈ ప్రయత్నానికి ఏమి సమాధానం చెపుతారు మంత్రిగారు.ఆట్లాగే మళ్ళీ గత సంవత్సరం ఏమో రివైజ్డ్ ఎస్టిమేట్ ఈ సంవత్సరం ఏమో బడ్జెట్ ఎస్టిమేట్ ఇంకా మన చేతుల్లోకి రాలేదు.కాబట్టి వాస్తవం ఏమిటో చెప్పాలి. దేనికొంత పెరుగుతుందో వ్రాశారు. ఇప్పుడు 1997-98 సంవత్సరానికి 1236 కోట్ల రూ.ల ఆదాయం పెరుగుతుందని అంచనా వేశారు. గత సంవత్సరం 1189 కోట్ల రూ.లు అన్నారు. 500, 525 కోట్ల రూపాయలు అంటే అర్థం ఉంది కాని ఈ విధంగా ఒక్కసారే 1189, 1236 కోట్ల రూ.లు అంటే అర్థం కావడం లేదు. ఈ లెక్కలు వేసేందుకు ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో మనకు ఒక యంత్రాంగం ఉంది. ఒక రేషియో ప్రకారంగా ఒక క్రమంగా ఈ విధంగా లెక్కలు వేసుకొని అడ్జస్ట్ చేసుకోవచ్చు. అంకెల్ని సవ్వబాటు చేసుకోవచ్చు. ఇది ఉద్దేశపూర్వకంగా అశాస్త్రీయంగా మన రాష్ట్రంయొక్క ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా వనరుల్ని దృష్టిలో పెట్టుకోకుండా అంకెల గారడీ ద్వారా మొత్తం లోటును తగ్గించేటటువంటి ఒక ప్రయత్నం

ఫైనాన్స్ డిపార్టుమెంట్ వారు చేస్తున్నారు.దానికిఆధారం లేదు. అంతా అశాస్త్రీయమే అనే విషయాన్ని మనం గమనించాలి. వాస్తవం ఏమిటో దయచేసి మంత్రిగారు సమాధానంలో చెప్పాలి అని నేను మనవి చేస్తున్నాను.

అట్లాగే రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడానికి కారణం పెట్టుబడి ఖాతాలో రెవిన్యూ ఖాతాలో ఖర్చులు పెరిగిపోయి కేంద్రంనుండి వచ్చే ఆదాయం కూడా చాలకొద్దిగా మాత్రమే పెరగడం. ఆ పెరుగుదల కూడా మీ అందరికీ తెలుసు. యావత్ ప్రపంచంలో మన భారతదేశాన్ని చూసినట్లయితే ద్రవ్యోల్బణం పెరుగుదల 14,15,16 శాతం వరకు ఉంటున్నది. దానిని తట్టుకొనే విధంగా రాబడి పెరగడం లేదు. ప్రపంచమంతట ఏదో పెరుగుతున్నది కాబట్టి ఇక్కడ కూడా అదే విధంగా పెరుగుతూ పోతున్నది..

ఇందాక చెప్పినట్లుగా 1988-89 నుండి 89-90 వరకు లెక్కలు చూసినట్లయితే కేంద్రం నుండి మన రాష్ట్రానికి వచ్చే డబ్బు 89 కోట్ల 55 లక్షలు రూ.లు మాత్రమే పెరిగింది. తరువాత 90 - 91 నాటికి 245 కోట్ల 26 లక్షల రూపాయలు, ఆ తరువాత సంవత్సరానికి 149 కోట్ల 13 లక్షల రూపాయలు, ఆ తరువాత సంవత్సరానికి 249 కోట్ల 20 లక్షల రూపాయలు, మరొక సంవత్సరానికి 140 కోట్ల 81 లక్షల రూపాయలు, ఆ తరువాత 196 కోట్ల 52 లక్షల రూపాయలు పెరిగింది. తరువాత అమాంతంగా మరి ఏ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు వల్లనో ఏమో, 1995-96 సంవత్సరానికి 679 కోట్లరూపాయలు పెరిగింది. ఇప్పుడు మళ్ళీ బడ్జెట్ ఎస్టిమేట్ వచ్చింది. ఈ సంవత్సరం మళ్ళీ రివైజ్డ్ ఎస్టిమేట్, తరువాత మళ్లీ బడ్జెట్ ఎస్టిమేట్స్ వేస్తున్నారు. 1996-97వ సంత్సరానికి 320 కోట్ల 93 లక్షల రూపాయలు కేంద్రం నుండి వస్తుందని చెప్పారు. అట్లాగే ఈ సంవత్సరం అంటే ఇప్పుడు మనంచర్చిస్తున్న 1997-98 సంవత్సరానికి కేంద్రం నుంచి 430కోట్ల 56 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. అంచనా వేశారు. మొదట్లో 200, 150 కోట్ల రూ.ల ఉన్న ఆదాయాన్ని ఎట్లా 320 కోట్ల రూ.లకు పెంచారు. ఎట్లా 432 కోట్ల రూ. లు వస్తుందని అంచనా వేశారు? అదికూడా సందేహాస్పదంగావే ఉంది. మన అవసరాల్ని వాస్తవాల్ని చూసుకోవాలే తప్ప ఉజ్జాయింపులతో అంచనాలు వేస్తే బడ్జెట్ సరిపోదని మీకు మనవి చేస్తున్నాను.

ఇక రోడ్ల విస్తీర్ణం విషయం చూసినట్లయితే ప్రతి వేయి కిలోమీటర్ల విస్తీర్ణానికి ఆంధ్రప్రదేశ్ 266 కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయి. కర్ణాటకలో 408, కేరళలో 762 మహారాష్ట్రలో 413 తమిళనాడులో ఆంధ్ర రాష్ట్రం కంటె వాలుగు రెట్లు ఎక్కువ అంటే 814,. యుపిలో 256, వెస్ట్ బెంగాల్‌లో 304 కిలోమీటర్ల విస్తీర్ణంలో రోడ్లు ఉన్నాయి. ప్రతివేయి కిలోమీటర్ల విస్తర్ణంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 266 కిలో మీటర్ల విస్తీర్ణంలో రోడ్ల పరిస్థితి ఇలా ఉంది. ఎప్పుడు బాగుపడతాయి? ఎట్లా బాగువడతాయి? పెట్టుబడి లేకపోతే వనరులు లేకపోతే వనరులపైన దృష్టి లేకపోతే ఎట్లా? ప్రతి సందర్భంలోనూ రాజకీయాలు, రాజకీయాలు మీకంటె మేము పెద్ద, మాకంటె మీరు పెద్ద అంటూ దూషణలు, భూషణలు, తప్ప, వాస్తవంగా రాజకీయాలకు అతీతంగా ఈ రాష్ట్రాన్ని బాగు చేయడానికి ఎట్లా వనరులు సమీకరించుకోవాలో

మీరు, మేము, మనమంతా చర్చించడానికి అవకాశం లేదా? ఈ దృక్పథంతో పని చేయకూడదా? అనే విషయాన్ని మరొక్కసారి నేను హెచ్చరికగా మాత్రం నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. రాజకీయాలు మూలమే. అన్నిటికి మూలమే. కాని సమస్యల పరిష్కారం కోసం మీరు ఆలోచించి చేయకపోతే లాభం లేదు.

అట్లాగే విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే మన రాష్ట్రం కొద్దిగా మెరుగ్గానే ఉంది. మొత్తం పర్ క్యాపిటా కన్‌జంప్షన్ ఆఫ్ పవర్ విషయాలో ఆంధ్రప్రదేశ్ 344.17 కిలోవాట్స్ పర్ అవర్, కర్నాటక లో 323.24 కేరళలో 216 ఎం.పి.లో 310 మహారాష్ట్రలో 459 పంజాబ్‌లో 702, వెస్ట్ బెంగాల్‌లో 163, యు.పిల్లో మాత్రం 59 కిలోవాట్స్ పర్ అవర్ కన్జంప్షన్ ఉన్నది. అన్నిట్ కన్న కొద్దిగా మనం పైనే ఉన్నాం. అయితే ఇంకా మన రాష్ట్రం యొక్క విద్యుచ్ఛక్తి అవసరాలను బట్టి చూస్తే చాల వెనుకబడి ఉన్నాం. భారతదేశం మొత్తం చూసినట్లయితే ఏవరేజ్‌గా 299 కె.హెచ్, కన్జంప్షన్ ఉన్నది. ఆ విధంగా చూస్తే మనం ఆల్ ఇండియాకు దగ్గర్లోనే ఉన్నాం.

ఇక రాష్ట్రంలో సాగు భూమి విస్తీర్ణం చూసినట్లయితే కాలువల ద్వారా 15.39 లక్షల హెక్టార్ల భూమి సాగులో ఉన్నది. చెరువులద్వారా 7.47, బావుల ద్వారా 16.56 ఇతర సాగు పద్ధతుల ద్వారా 1.81 లక్షల హెక్టార్ల భూమి, మొత్తం 41.23 లక్షల హెక్టార్ల భూమి ప్రస్తుతం సాగులో ఉన్నది. ఇంకా మనరాష్ట్రంలో 82 లక్షల హెక్టార్ల భూమి సాగులోనికి రావడానికి సావకాశం ఉంది. ఇప్పుడు సాగులో ఉన్న భూమి శాతం కంటె రెట్టింపు భూమిని వ్యవసాయానికి యోగ్యంగా సాగులోకి తెచ్చే అవకాశాలుంటె, ఇక ప్రాజెక్టుల సమస్య లేదు. ప్రాజెక్టులు నిర్మించాలంటే రాబడిపెరగాలి. రాబటి పెరగాలంటే టాక్సెస్ రావాలి.అనేక రంగాల్లో అటు పారిశ్రామిక ఇటు వాణిజ్య రంగాల్లో సేల్స్ టాక్స్‌లు అదేవిధంగా సేల్స్ ట్యాక్స్ వంటి ఇతర ట్యాక్సుల రూపంలో కేంద్రం నుండి రావలసినవి చాల ఉన్నాయి. ట్యాక్స్‌ల పెరుగుదల విషయం చూసినట్లయితే చాల ఆశ్చర్యకరమైన పరిస్థితి ఉన్నది. 1988-89నుండి లెక్కలు తీస్తే, ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్నది. 1989-90లో 130కోట్ల 73 లక్షల రూపాయలు మాత్రమే పెరిగితే 1990-91 సంవత్సరానికి చూస్తే 198 కోట్ల రూ. లవరకు పెరిగింది. 12.20 | 1991-92 నాటికి రూ. 248 కోట్లకు పెరిగింది. 1992-93 నాటికి రూ. 172 కోట్లు మ॥ | మాత్రం పెరిగిండి. 1993-94 కి రూ. 474 కోట్లకు పెరిగింది. 1994-95 కు రూ. 503 కోట్లకు పెరిగింది 1995-96 లో రూ 97 కోట్ల వరకూ పెరిగింది.మళ్లీ ఈ బడ్జెట్ నాటికి 1996-97కు రూ . 592 కోట్లు అంటున్నారు. రేపటి సంవత్సరానికి రు. 593 అంటున్నారు. ఇది ఎంతవరకూ నమ్మవచ్చును? రాష్ట్రంలో సేల్సుటాక్సు ఇంకా రూ. 3 వేల కోట్లు రావాల్సింది రావడం లేదు. ఎగనామం పెడుతున్నారు. ఆ చర్చలకు పోనక్కరలేదు. మార్గం సేల్సుటాక్సు పద్ధతిలోనే, ఆ సిస్టంలోనే ఉంది. ఒక వంద మీకు లంచం ఇస్తాం,. ఒక వంద ఎగనామం పెడతామనే పద్ధతి ప్రతి డిపార్టుమెంటులోను ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో రూ 3 వేల కోట్లు రావడంలేదంటే ప్రతి సంవత్సరంవెయ్యి కోట్లు, మీరు వందో రెండువందలో చూపించారు. ఇప్పుడు రూ 500 కోట్లన్నారు. గత సంవత్సరం ఇదే మంత్రిగారు వాగ్దానం చేశారు. మేము

కనీసం రూ 2 వేల కోట్ల వరకూ పోతామని వెయ్యికోట్లు అదనంగా చేస్తామని అన్నారు. ఏమయింది ? వేయ్యి కోట్లు! రూ 500 కోట్లు కాదు. అంతకు ముందు 300 కోట్లనుంచి 200 కోట్లు పెంచారు. వ్యాపారం, వాణిజ్యం పెట్టుబడులు రవాణా అన్నీ పెరుగుతున్నాయి. కాని మన రాష్ట్రానికి రావలసిన సేల్సుటాక్సు మాత్రం రాకూడదా? రావడానికి ఏ ంప్రయత్నం చేస్తున్నారు ? పాత ప్రయత్నాలే తప్ప వకర్నుండీగా రాష్ట్రంలో పెట్టుబడి దొరువర్గాల పైన పన్నులు వేసి పెంచు కోవడంలో వైఫల్యం చెందుతున్నారు. ఖచిచతంగా మన రాష్ట్రం మరొక రూ 2 వేల కోట్లు ఎగనామం పెట్టే సేల్సుటాక్సును వసూలు చేస్తే తప్ప ఈ రాష్ట్రానికి వనరులు ఉండవు. ప్రభుత్వం వనరులను పెంచుకోకపోతే ఎక్కడ నుండి వస్తాయి ? అభివృద్ధి మరి సాధ్యకాదు. ఇది ప్రభుత్వం గమనించాలి.

ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం భారతదేశంలో పన్నుల ఎగవేత వల్ల సేల్సుటాక్సు గాని ఇన్‌కంటాక్స్‌గాని రూ. 2 లక్షల కోట్ల నల్లధనం చెలామణీలో వున్నదని. భారతప్రభుత్వం యొక్క బడ్జెటు రూ. 1 లక్షా 70 వేలు కోట్లు. భారతప్రభుత్వం యొక్క సంవత్సర బడ్జెటు కంచే మించిన డబ్బు బ్లాకుమార్కెట్‌లోచలామణీ అవుతోందని ఆర్థిక నిపుణుల అంచనా. ఆంధ్రరాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ 20 వేల కోట్లు పన్నుల ఎగనామం వెడుతున్నారు. మన బడ్జెటు అంతా రూ 15 వేలు కోట్లు లేక రూ 16 వేల కోట్లు పోనీ ఏ రూ. 10 వేల కోట్లో 5 వేల కోట్లో అనుకుంటే మాత్రం అందులో ఎంతవసూలు చేస్తున్నాం ? పచ్చగా ఉన్న గడ్డిని గాడిదలు మేసేస్తే అవులు ఏం తిని పాలిస్తాయి ? రాష్ట్రం ఎట్లా అభివృద్ధి చెందుతుంది ? విద్యుచ్ఛక్తి గాని, ఇతర ప్రాజెక్టులు గాని ఎట్లా నిర్మిస్తారు రాష్ట్రం ఏ పద్ధతిలో సంపూర్ణ అభివృద్ధిని సాధిస్తుంది అందుకొరకు ప్రభుత్వం వనరుల సమీకరణపైన దృష్టి సారించాలి. ఇందాక చెప్పినట్లు ఉదాసీన వైఖరి గాని ఏదో నడుస్తోందిలే అని అనుకోవడం గాని చేయకూడదు. అలా అనుకుంటే వాగ్దానాలు చేసిన దానికి,ప్రజల అవసరాలు తీర్చడానిక వీలు లేక సమస్యల పరిస్కారం చేయలేకపోతారు. ఈ రాష్ట్రంలో ఎంత మంచి ఉద్దేశాలు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి ఎంత మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నప్పటికీ, అభివృద్ధి వేగంగా ముందుకుసాగకపోతే ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వస్తుంది. ఎంతో త్వరగా సమస్యలు పరిష్కారం చేసుకొని, ప్రజల విశ్వాసం సంపాదించుకొని ప్రభుత్వం ముందుకు పోకపోతే రాష్ట్రానికి మంచి జరగదని మా పార్టీ నమ్మకం. మంచి ఉద్దేశాలు చెప్పడం వరకూ వాగ్దానాలు చేయడం వరకూ కాదు. రాష్ట్రం యొక్క వనరులను సమీకరించుకోడానికి పెట్టుబడులు సమీకరించుకోడానికి ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోక తప్పదు. దానిపైన దృష్టి కేంద్రీకరించండి. నడుస్తోంది కదా నడిపిద్దమని చెప్పడం కాదు. దాని వల్ల అభివృద్ధి కాదు. దెబ్బ తింటాం.

మన ఓవరాల్ బడ్జెటులో ఆదాయ వ్యయాలు రూ. 562 కోట్లు లోటు ఉంది. నా లెక్క ప్రకారం అయితే మరో 500 లేక 600 కోట్లు లోటు ఉంది. అవి గల్లంతు చేసి అంకెల గారడీ చేశారు. ఇప్పుడు దానిని పట్టుకున్నా పట్టుకోకపోయినా లోటు లోటే. తెచ్చే వాడెక్కడ ఒకే ఒక పరిష్కార మార్గం ఉంది. లోటు బడ్జెటు దృష్టిలో వుంచుకొని కేటాయించిన పద్ధతులను

ఖర్చు పెట్టకుండా జాగ్రత్తపడమని ఫైనాన్సు డిపార్టుమెంటు వాళ్ళ చేస్తూ ఉంటారు. ఇది మనకు తెలియనిది కాదు. శాసనసభ్యులకు ఇచ్చే డబ్బు మొదలుకొని కాంట్రాక్టర్లకు ఇచ్చే 5 లేక 10 వేల రూపాయల వరకూ ఫైనాన్స్ కంట్రోలుచేసే పరిస్థితి. కలెక్టరు గారు వాగ్దానం చేస్తారు. కాని డిపార్టుమెంటు వాళ్లు చెప్పేది ఎల్.ఓ.సీ వచ్చింది అని చెబుతారు. సమయానికి ట్రెజరీకి వెడితే డబ్బులు లేవని చెబుతారు. ఇందాకా ముఖ్యమంత్రిగారిని అడిగితే రాష్ట్రంలో రు. 1300 కోట్లు బాకీ పడ్డామని అన్నారు. ఇది ఏ ప్రపంచ బ్యాంకుకో కాదు. ఈ దేశంలోనే ఉన్న కాంట్రాక్టర్లకు. ఈ రాష్ట్రంలోని ప్రజలకు రూ. 1300 కోట్లకు బిల్లులు చెల్లించలేకుండా ఉన్నాం. ఇక ఎక్కడ పరపతి? 6 సంవత్సరాల క్రిందట నేను పని చేశానని 50 వేలో ఎంతో రావాల్సి ఉందని కాంట్రాక్టర్లు అంటే ఇంజనీర్లు ఎస్.ఇ., ఇ.ఇ.తిప్పించుకుంటున్నారు. 50 వేలో 70 వేలో బాకీల విషయంలో అశోకగజపతి రాజు గారికి ఉత్తరాలు రాశాను. కాని సమాధానం లేదు. రెండు లక్షలూ, 3 లక్షలూ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా బకాయిలు పెట్టి పరపతి కాపాడు కోవాలంటే ఎట్లా ? ప్రభుత్వం ఆర్థిక విషయాలలో రావాల్సిన చోట రాబట్టుకొని చెల్లించవలసిన చోట బకాయిలు పూర్తిగా చెల్లించి కేంద్రం నుంచి తెచ్చుకుని అవసరమైతే కొత్త పంథాలు తొక్కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యసంబంధాలలో మార్పులు తెచ్చి మందుకు పోవాలే కాని ఆర్థిక విషయాలలో ఆర్థిక స్పష్టవం లేకపోతే లాభం లేదు. గత జూన్ నెలలో వైట్ పేపర్ ప్రకటించి ఆంధ్రప్రజలకు అందజేశారు. సంతోషమే మన పరిస్థితినిబాగా ఆకళింపు చేయించారు. మనమంతా డబ్బు సమకూర్చుకోవాలని ఆర్థిక వనరులు కాపాడుకోవాలని. ఖర్చులు తగ్గించుకోవాలని చెప్పారు.బాగానే ఉంది. కాని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నంచేయాలి. ఎంత చర్చించినప్పటికీ ఎన్ని రాజకీయ విమర్శలు చేసినప్పటికీ ఎన్ని శాపనార్థాలు పెట్టినప్పటికీ అభివృద్ధి లేనిది సమస్యలు పరిష్కారం కావు. గ్రోత్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆ గ్రోత్ వుంటేనే వనరులు వస్తాయి. వనరులు వస్తేనే సమస్యలు పరిస్కారం అవుతాయి, ప్రాజెక్టులు వెడతాము. పరిశ్రమలు వెడతాము. అభివృద్ధి కొరకూ, గ్రోత్ కొరకు మనం చేసే ప్రయత్నాలు ఏమిటి? ఇది మౌలికమైన సమస్య. అవసరమైతే చేయాల్సింది ప్రాణత్యాగం కాదు. ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వాల సంబంధాలలో మార్పులు చేయండి. రాష్ట్రానికి రావలసిన నిధులు సమీకరించి, పెద్ద ఎత్తున ముందడుగు వేయాలి. అందుకు కేవలం; నేను చెప్పినట్లు రూ. 500 కోట్లు పెంచడం,రూ. 200 కోట్లు పెంచడం అభివృద్ధి కాదు. అది అభివృద్ధి నిరోధకం. అభివృద్ధిని అడి వెనుకకు లాగుతుంది, సంవత్సరానికి వేల కోట్ల రూపాయలు అదనంగా వనరులను సమీకరించుకునే ప్రక్రియ చేపట్టి, ధైర్యంగా ముందుకు పోగలిగితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోగలుగుతాము. వాగ్దానాలు చేసేవాడు తాత్కాలికంగా ఏ మునిసిపల్ ఎన్నికలలోనో, బై ఎలక్షన్సులోనో పార్లమెంటు ఎలక్షన్సులోనో ఓట్లు సంపాదించుకోవచ్చును గాని , రెట్టింపో. లేక మూడు నాలుగు రెట్ల రియాక్షను వచ్చి ఆ నాయకులకు పార్టీలకు తర్వాత అప్రదిష్ట వస్తుంది. చరిత్ర అవిధముగా చెబుతోంది. ఆ అవకాశం ఉంది కాదనలేము. అనుభవించక తప్పదు. లలాట లిఖితము. ఎవరూ దానిని మార్చడానికి వీలు లేదు. అందుకనే దూరదృష్టితో సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించే

ఉద్దేశంలో వయనించాలని ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రి గారికి, తెలుగుదేశం ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను.

12.30 మ॥ ఆవిషయంలో ఎవరి సహకారం కోరేది ఉండదు. ఎవరు సహకరిస్తారు? మరి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు ముందడుగు వేయాలని కోరుతున్నాను. గ్రోత్‌రేటు పడిపోయింది. 10 సంవత్సరాల నాడు 5. 2 శాతం ఉంటే ఈరోజు 3 శాతం వరకు పడిపోయింది. గ్రోత్ పర్సంటేజ్ పెరగలేదు. ఆదాయ వనరులు పెరిగాయి కానీ ఉత్పత్తి కొరకు పెరగలేదు. అది పెరిగిన ఇన్‌ఫ్లేషన్‌కంటే తక్కువే . గ్రోత్ లేకపోవడం వలన చాలా నష్టపోతున్నాము. దీని వలనప్రమాదం జరగడానికి అవకాశం ఉంది.

ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. వ్యవసాయ అభివృద్ధి మనకు ప్రధాన అదాయం. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి పంటలు పండించే ఇక్కడి రైతులు సంతృప్తిగా సంతోషంగా ఉంటే ప్రభుత్వానికి పన్నులు ఇస్తారు. అప్పుడు ప్రభుత్వానికి సమస్య ఉండదు. సమస్య లేకుండా ప్రభుత్వానికి సహకరిస్తారు. మరి సాగులోకి వచ్చిన భూములకు సగం మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉంది. సగానికి లేదు. అదికావాలంటే ప్రాజెక్టు కావాలి. ఈపెండింగ్ ప్రాజెక్టులు ఒక ప్రహసనంగా మారింది. పిల్లలు కూడా పెండింగ్ ప్రాజెక్టు అనే మాటను వాడుక పదంగా వాడుతున్నారు.అలాంటి పెండింగ్ దురవస్థ రాష్ట్రాన్ని ఆకట్టుకొంది.మళ్ళీ బడ్జెట్‌లో ఎస్. ఆర్. ఎస్.పికి 111 కోట్లు కేటాయించారు. ఒక్కొక్క ప్రాజెక్టు చరిత్ర చూస్తే కర్ణ కఠోరంగా ఉండి హృదయవిదారకంగా ఉంటుంది. 25 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వానికి వీటి గురించి మెమోరాండం ఇచ్చే అదృష్టం నాకు కలిగింది. 40 లక్షల ఎకరాలు ఈ ప్రాజెక్టు మీద ఆధారపడి ఉంది. చిన్న ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టులు హైలెవెల్ పెడతాము 16 లక్షలలో వస్తుంది. అని ఒక మాట అన్నారు. 16 లక్షల సంగతి దేవుడికెరుక. హైలెవెల్ దేవుడికెరుక. 16 సంవత్సరాల నాటి నుండి రెండున్నర మూడు లక్షల ఎకరాలకు మాత్రమే నీటి పారుదల జరుగుతోంది. 16 లక్షలు లేదు. మూడు లక్షలు కాలువలకు లేదు. పెద్ద కాలువలు లేవు. వరంగల్ జిల్లాకు పోవాలంటే దానికి ఫస్ట్‌ఫేజ్ పూర్తి కావాలంటే దాదాపు 500 కోట్లు కావాలి. వరల్డ్ బ్యాంక్ ఇచ్చే డబ్బు ఖర్చుపెట్టి చేయాలి అది చేయలేము. ఎందుకంటే అందులో మన వాటాగా మనంసగం డబ్బు ఖర్చు పెట్టాలి. మనం ఖర్చు చేస్తేనే వారు డబ్బులు ఇస్తారు. ఎస్. ఆర్. ఎస్. పికి 111 కోట్లు ఫస్ట్‌పేజ్‌కు సెకండ్ ఫేజుకు 300 కోట్లు వరల్డ్ బ్యాంకు ఇచ్చే 150 కోట్లు పెడితే ఇది పూర్తవుతుంది. దీనికి సమాధానం లేదు. ఎవరన్న రాజకీయం చేస్తున్నాము అంటే తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని అంటే తెలంగాణా ప్రాంతీయతతో చెప్పాము అంటారు. మరి రాయలసీమ గతి ఏమిటి? మరి ఆ రాయలవారు ఎక్కడ సంతోషపడుతున్నారో ? రాయలసీమలో ఆ గతి తెలంగాణాలో ఈ దుర్గతి మెట్ట ప్రాంతాలకు అదే గతి ఈ రాష్ట్రంలో అభివృద్ధి లేదు. ప్రణాళికలో నీటిపారుదల కొరకు ఎందుకు కేటాయించలేదు. ? ఎస్. ఆర్. ఎస్.పి కి 111 కోట్లు జూరాలకు 27 కోట్లు జూరాలకు ఇంకా 20, 30 కోట్లు పెడితే పూర్తయ్యే పరిస్థితిలో వుంది, కనీసం వచ్చే సంవత్సరానికయినా పూర్తి కావచ్చు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్‌కు సంబంధించి నల్గొండ జిల్లా క్షామపీడిత ప్రాంతం

తరతరాల నుండి గుట్టలు ఉద్యమాలు, విప్లవాలు, ఉద్యమాలు, తప్ప ప్రజలు, కష్టం చేసుకొని పండించుకొని సుఖంగా తిందామనే పరిస్థితి లేదు. వారికి 51 లక్షలు కేటాయిస్తారా? మూడులక్షల ఎకరాలు సేద్యం కావాలంటే మీరు 51 లక్షలు పెడితే ఎన్ని సంవత్సరాలు ఈ విధంగా పెడితే నల్గొండ జిల్లా బాగుపడుతుంది? ఎందుకు పెట్టడం లేదు ? డబ్బు లేదంటారా ? డబ్బు లేని వాగ్దానాలు ఎందుకు ? డబ్బులేని ప్రాజెక్టుల నిర్మాణం ఎందుకు ? డబ్బులేని ప్రభుత్వం ఎందుకు? డబ్బులేనప్పుడు శాసనసభ్యులు చర్చించడం ఎందుకు? 51 లక్షలు ఇప్పుడు పెట్టారు. అలాగే వచ్చే సంవత్సరం మరో 51 లక్షలు. ఈ విధంగా దానికి కావలసిన 800 కోట్లు ఎప్పటికి పూర్తి కావాలి? అది వడ్డీతో సహా 1000 కోట్లు అవుతుంది.. ఎస్. ఆర్. ఎస్.పి. లేదు సెకండ్ స్టేజికి రెండు సార్లు శంకుస్థాపన చేశారు. లాంచన ప్రాయంగా పెట్టారు. ఈ ఎస్. ఆర్. ఎస్.పి. ఎస్. ఎల్.బి.సి. పరిస్థితి ఈవిధంగా ఉంటె భీమా ప్రాజెక్టుకు 20 లక్షలుపెట్టారు. మహబూబ్ నగర్ జిల్లా క్షామ పీడిత ప్రాంతం. భారతదేశం మొత్తం మీద భిక్షాటన చేసుకొనే ప్రాంతం ఇదే. దీనికి ఎస్టిమేట్ లేదు. శాంక్షన్ లేదు 20 లక్షల పెట్టారు ఎస్. ఆర్. ఎస్. పి కి 20 కోట్లు పెట్టారు. ఈపద్ధతిలో తెలంగాణా ప్రాంత ప్రాజక్టుల సమస్య పరిష్కారం కాదు.

పరిశ్రమలు ఏవో వచ్చినా అవి ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు కావు. ఆదనంగా పరిశ్రమ ఉత్పాదకత ఉండవచ్చు గానీ ఉపాధికల్పన ఉండదు. అదికూడా వందల మందికి మాత్రమే తప్ప వేలాదిమందికి ఉండదు. వ్యవసాయం మాత్రమే వేలాదిమందికి ఉపాధికల్పించే బ్రహ్మాండమయిన సహజ సిద్ధమయిన పరిశ్రమ. భూమి మన్నడానికి నీటిసౌకర్యం కావాలంటే లేదు. విద్యుచ్ఛక్తి కావాలంటే అనేక సమస్యలు.

ఇక రాయలసీమ తీసుకొంటే కె.సి కెనాలకు 25 కోట్లు రైట్ బ్రాంచికి 40 కోట్లు, తెలుగు గంగకు 150కోట్లు. దీనికి తమిళనాడు వారు కూడా డబ్బులు ఇస్తున్నారు. కాబట్టి దేనికి పెంచారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం 150కోట్లు కేటాయిస్తే రెండు మూడు సంవత్సరాలలో పూర్తిచేయవచ్చు. తెలుగు గంగ అభివృద్ధి అవుతుంది అని చెప్పడానికి మాకు సంతోషంగా ఉంది, మాకు లేకపోయినా ఎక్కడయినా ఉంది కదా అనే సంతృప్తి ఉంది.గాలేరు - నగరికి 25 కోట్లు హంద్రీ -నీవాకు 20 కోట్లు, వీటి కొరకు అందోళనచేస్తూ మొన్న వచ్చి ఇక్కడ కూర్చున్నారు. ఏమయింది. అంటే ఏమీ లేదు హంద్రీ -నీవా, సుజల- స్రవంతి కాదు అది కన్నీటి స్రవంతి అన్నారు. చక్కటి భాషలో విషయాలకు మెరుగులు దిద్ది వాగ్దానాలు చేయడంలో సిద్ధహస్తులయ్యారు. ఆచరణలో ఏమీ లేదు. కష్టం చేసి పోరాటం చేసి రాష్ట్రాభివృద్ధి అనే ధ్యేయం కోసం కంకణం కట్టుకున్నామని రుజువు చేసే ఈ శక్తి ఈ రాష్ట్రంలో ఏదయినా ఉందా? ముందుకు రండి గద్దెలు అధికారాలు శాశ్వతం కాదు. ఎవరితో పోరాడాలో పోరాడండి. దేనికోసం పోరాడాలో పోరాడండి. అంతేకాని మోసం మాటలు చెప్పి కాలం గడపవద్దు, ఖచ్చితంగా రాయలసీమకు తెలంగాణా ప్రాంతానికి రెండువేల సంత్సరం నాటికి ఈ సర్‌ప్లస్ వాటర్ - ఇది అసలు సిసలైన నీళ్ళు కాదు. కేవలం సర్‌ప్లస్ వాటర్. ఈ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి. ఆ యుద్ధంలో న్యాయంగా మనకు రావలసిన వాటను సంపాదించండి. ఆ తరువాత బంధువులో మిత్రులో, వరల్డ్ బ్యాంకుగానీ, ఇంటర్నేషనల్ మానెటర్ ఫండ్

గానీ, ఏషియన్ కమ్యూనిటీ గానీ ఏషియన్‌బ్యాంకు గానీ, జర్మనీ బ్యాంకు గానీ ప్రపంచ సంస్థలు అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. కొంత సోదరులునాతో ఈ ప్రపంచ బ్యాంకు అంటే ఐ.ఎం.ఎఫ్ అంటే అలర్జీ వస్తుంది అన్నారు. అలర్జీ అక్కరలేదు. ఇది భారత భూమి. పది సంవత్సరాలు స్వాతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న

12.40 మ॥

ప్రవిత్ర భూమి. పేదరికం ఉన్నంత మాత్రాన, దారిద్ర్యం ఉన్నంత మాత్రాన మన వేల సంవత్సరాల సంస్కృతికి, సాంప్రదాయానికి, నీతి నిజాయితీలకి గౌరవ ప్రతిపత్తికి భంగం వాటిల్లలేదు. భంగంరాలేదు. రాకూడదు. రానివ్వము.

ఎవరో మల్టీ నేషనల్ అప్పులిస్తే వారి షరతులకు మనం లొంగి, వరల్డ్ బ్యాంకు అప్పులిస్తే వారి షరతులకు మనం లొంగిస్వాతంత్ర్యాన్ని కోల్పోతామని మనం భయపడవలసిన అవసరం లేదు. అలా భయపడవలసిన ప్రజలు కాదు. చాలా పెద్ద పెద్ద వారు అప్పులు తీసుకొంటారు. అసలు మన దేశం సామ్రాజ్య వాద పుణ్యమా అంటూ 300 సం॥ల వెనుకబాటుతనం వల్ల స్వాతంత్ర్యాభివృద్ధిలేకపోవడం వల్ల ఆర్థికంగా దిగజారిపోవడం వల్ల ప్రపంచంలో 175వ పేద దేశంగా వున్నది. చివరకు పాకిస్తాన్ కంటె శ్రీలంక కంటె ఇండోనేషియా కంటె, పేదవారమట. ఔను నిజమే. చాలా తెలివిగలవారం. మేధాశక్తిలో బ్రహ్మాండంగా ధనవంతులము. ప్రపంచంలో 3వ కోవకు చెందిన వారం విజ్ఞానంలో. పాండిత్యంలో. పాండిత్యం పనికి రాదు. ఆకలి సమస్య పరిష్కారం కావాలి. ఆకలి సమస్య పరిష్కారం కావాలంటే ఆర్థికాభివృద్ధి తప్ప మార్గం లేదు. ఆర్థికాభివృద్ధి తోనే పన్నులు వస్తాయి. పన్నులు వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి.ప్రభుత్వాలు నడుస్తాయి. అందుచేత ఈ వైపు మీరు ఆలోచన ప్రారంభించారు. సంతోషం గత జూన్ నుంచి వైట్ పేపర్ ఇచ్చేసి. సమస్యలు ఎంత లోతుగా ఉన్నాయో, గంభీరంగా ఉన్నాయో రాష్ట్రానికి ప్రపంచానికి చెప్పారు. చాలా సంతోషం గత జూన్ నుంచి వైట్ పేపర్ ఇచ్చేసి సమస్యలు ఎంత లోతుగా ఉన్నాయో గంభీరంగా ఉన్నాయో రాష్ట్రానికి ప్రపంచానికీ చెప్పారు. చాలా సంతోషం అభినందనీయం. కాని పరిష్కార మార్గం ఏమిటి? పరిష్కార ప్రయత్నం ఏమిటి ?

2,000 సం॥ లోపల రాయలసీమ ప్రాజక్టులు కాని, తెలంగాణా ప్రాజక్టులు కాని లేక గోదావరి ప్రాజక్టులు కాని వీటి విషయంలో కాని సగానికంటె మించి ముందడుగు వెయ్యాలి. ఈవాళ మీరు కేటాయించింది రాయలసీమ ప్రాంతానికి రు. 320.00 కోట్లు తెలంగాణా ప్రాంతానికి రు. 200.00 కోట్లు అన్ని కలిపితే 500 లేక 600 కోట్లు ఈ 500 లేక 600 కోట్లు కాదు.కనీసం ఈ సంవత్సరమే రు. 1500.00 కోట్లు పెట్టడానికి ప్రయత్నం చేయండి. ఇప్పుడు ఉన్న వాటికి మూడు రెట్లు చేయండి. అవసరమైతే బెత్తం పట్టుకుని బయలు దేరండి ప్రపంచం అంతా. మీకు వస్తాయి డబ్బులు. నేను అప్పు ఇచ్చే వారిని, తీసుకుని ముఖ్యమంత్రి గారికి పరిచయం కూడా చేయించాను. 30 ఏళ్ల మీద వడ్డీ చెల్లించమంటున్నారు. 6 శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని అంటున్నారు. మీరు ఇంత దరిద్రంలో ఉంటే చూడలేమని

అంటున్నారు. వారు సామ్రాజ్యవాదులని చెప్పడం లేదు. మానవతా వాదులూ ఉన్నారు. అభివృద్ధి చెందే దేశాలకు సహాయం చేసేవారున్నారు.

మనకు రాజకీయాలనుంచే తీరిక లేదు. తెల్లవారి లేస్తే ఎన్నికలు.పార్టీ మీటింగులు. ఆ మీటింగులు. ఈ మీటింగులు నేను మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారికి - ఈ ఆర్థిక సమస్య మీద ముఖ్యమంత్రిగారు స్వయంగా తన సహచరులను తీసుకుని దీనిపై దృష్టి కేంద్రీకరించి అవసరమైతే ప్రపంచ పర్యటన చేసి ఈ రాష్ట్రాభివృద్ధి కొరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరొక రు. 1000 లేక రు. 1500 కోట్ల మేరకు సంపాదిస్తే తప్ప ఈ బడ్జెట్‌కు ఏమాత్రం సార్థకత ఉండదు. ఏ మాత్రం ప్రయోజనం ఉండదు. ప్రజలను సంతృప్తిపరచదు. అభివృద్ధి సాధ్యం కాదు. అనిఘంటాపథంగా చెప్పదలచుకున్నాను. ఇక అయన ఇష్టం చెప్పలేదనిఅనకుండా ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ విషయాన్ని ఇంతకంటే గట్టిగా నేనుచెప్పలేను.

అప్పులు, అప్పులని అంటూన్నారు. రు. 17,853. 62 కోట్ల అప్పులలో ఉంది ఈ రాష్ట్రం ఎవరికండీ అప్పు ? నాకుమారుడు నాకు అప్పు ఉన్నాడనుకోండి ? భయపడతాడా ? నాన్నగారికి అప్పు ఇవ్వాలి, వడ్డీ కట్టాలని బెంబేలు పడతాడా? మనం కేంద్ర ప్రభుత్వానికి రు. 12,336 కోట్ల మేరకు అప్పు తీర్చాలి. మనం మొత్తం అప్పులు రు. 17, 853.00 కోట్ల లో రు. 12,336.00 కోట్లు కేంద్రానికి ఇవ్వాలి. ఎవరు ఆ కేంద్రం వారు? ఎక్కడిది ఆ డబ్బు ? అడగవలసిన సమయం వచ్చింది? 300, 400 కోట్ల రూ॥ లవడ్డీ కడుతున్నాము ప్రతి సంవత్సరమూ. ఈ వాళమనం చెప్పే పునర్నిర్మాణం ప్రకారం, నర్సారియా కమీషన్ చేసిన నిర్ణయం ప్రకారం కేంద్రం మనకు తరలించే ప్రతి ప్రక్రియా మార్చాలనుకుంటున్నాం.

దాని ప్రకారం నిజంగా 10 ఏళ్లనాడు జరిగివుంటే ఈ 12 వేల 13 వేల కోట్ల రూపాయలు బాకీ ఉండేవారము కానేకాదు. అందుకోసం ఈలెక్కలు ఎవరు చెబుతున్నారండీ. పసిపిల్లలం కాదు. కేంద్రానికి మనం ఇచ్చే డబ్బు కాగితం మీద తప్ప - దానికి సంబంధించి భయపడవలసిన పని లేనేలేదు. మిగతావి ఉద్యోగులకు పి. ఎఫ్. వంటి అప్పులు చెల్లిస్తున్నాము. వడ్డీ చెల్లిస్తాము, సాధ్యమైనంతవరకూ అసలు చెల్లిస్తాము. ఈ అప్పులను భయంకరమైన అప్పులని అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామని ఏవోసొత్ అమెరికా దేశాలలాగ మనదేశం కూడా పాడై పోతుందని భయపడవలసిన అవసరం లేదని సోదరులకు మనవి చేస్తున్నాము. ఈ రాష్ట్రం కేంద్రానికి బాకీ వుంటే కేంద్రం మన రాష్ట్రానికి అనేక పాత బాకీలు ఇవ్వవలసి ఉంది. వాటిని లెక్కలు చూసుకుందాం, జమ చేసుకుందాం సమస్యకాదు కాబట్టి ఈ పరిస్థితులలో అప్పులకు భయపడి ఇంకా ఏదో జరుగుతుందని భయపడి ఉత్పాదకత్‌ను పెంచడానికి ఇరిగేషన్ ప్రాజక్టులను కట్టడానికి పరిశ్రమలు పెట్టమని ఆహ్వానించడానికి విద్యుచ్ఛక్తి పరిశ్రమలు పెట్టమని ప్రైవేటు రంగాన్ని ఆహ్వానించడానికి, వెనుకంజ వేయవలసిన అవసరం లేదు. భయపడవలసిన పరిస్థితి లేదని స్పష్టంగా నేను మనవి చేస్తున్నాను.

ఫైనాన్సియల్ కన్‌స్ట్రయింట్స్ ఉంటాయి. ఏ కుటుంబానికి లేవు. సమస్యలు? అభివృద్ధి చెందేటపుడు , వ్యవసాయం చేసే వారు మనకు బాగా తెలుసు. ఎద్దులు

కొనుక్కుంటే కరెంటు మోటారు కొనుక్కోవాలి. మోటారు కొనుక్కుంటే బిల్లు కట్టాలి. రోజూ సమస్యలు ఉంటాయి. సమస్యలు ఉన్నాయని భయపడకూడదు. సమస్యలకు పరిష్కార మార్గం కావాలి. బారికేడ్స్ బ్యారియర్స్ కాకూడదు. సమస్యలకు బ్రిడ్జిలు కట్టుకోవాలి, ఏదో అర్థం వచ్చేసింది. సమస్య వచ్చేసిందని కాదు.ప్రతి సమస్యకూ బ్రిడ్జిలు కట్టుకుని పరిష్కారం చేసుకుంటూ పోవాలి.

మూడున్నర పంచవర్షప్రణాళికల తరువాత, 1965 నాటికి మన పెద్దలు, పారిశ్రామిక వేత్తలు, లేకపోతే రాజకీయ నాయకులు కేంద్రాన్ని ఏకత్రాటిమీద పాలించిన రాజకీయ నాయకులు పరిశీలించుకుంటే అభివృద్ధి జరగుతోంది. జరుగుతున్న అభివృద్ధి ఫలితాలు కొంతమందికే చెందుతున్నాయి. తప్ప సామాన్య ప్రజానీకానికి అందడం లేదు అనే విషయాన్ని యావత్ ప్రజల పోరాటాలవల్ల ఈ దేశంలో 30, 40,50 సంత్సరాల చరిత్ర కలిగిన సమరశీల పోరాటాల చరిత్ర కలిగిన కార్మికవర్గ రైతాంగం అనేకానేక పోరాటాలు చేసి తిరుగుబాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఈ అభివృద్ధి మార్గాన్ని మార్చక తప్పదు. కేవలం పరిశ్రమలు పెట్టుకు పోతూ ఫ్లంటే నిర్మాణాలు చేస్తూ పోతూ ఉంటే లాభం లేదని అంటే పేదవాడికి ఫలితాలు దక్కవని చెబితే, ప్రజల వత్తిడి వల్లనో, లేక వారి ఆలోచనల వల్లనో వారు ఒక కొత్త వ్యూహం వేశారు.కేవలం అభివృద్ధే కాదు. సాంఘిక న్యాయాన్ని కూడా చెయ్యాలి. పేదరికం మీద అటాక్ చెయ్యాలి. పేదరికాన్ని పూర్తిగా తొలగించడమో లేక తగ్గిస్తూ పోవడమో చెయ్యాలనేది మన వ్యూహాత్మకంగా మార్పు తేవడం జరిగింది. అదికూడా వస్తే ఈ పెట్టుబడి దారీ దృష్టి భూస్వామ్య మనస్తత్వం ధనార్జన తత్వం - ఎంత దుర్మార్గమైందంటే డబ్బు ఎక్కడ ఉంటె అక్కడ చెయ్యి పెడతాము అంటారు. ఎవరి కొరకు ఏడబ్బు కేటాయించినా అందులో నా వాటా ఎలా వస్తుంది. నేను ఎలాసంపాదించుకోగలనని రంధ్రాన్వేషణ చేసి దానిని దుర్వినియోగం చేసే అలవాట్లు వున్నాయి.

ఈ దేశంలో గత 25 సంవత్సరాల నుంచీ క్రమక్రమంగా ఈ సబ్సిడీలు పెట్టి పేదరికాన్ని తొలగించడం అంటే, ప్రజల ఒత్తిడివల్ల వచ్చిన సిద్ధాంతాన్ని నమ్ముకుని కొన్ని మార్పులు తీసుకువస్తే, విద్యుచ్ఛక్తి సబ్సిడీ ఇచ్చినా వ్యవసాయానికి, నీటి పారుదలకు సబ్సిడీ మెట్టభూములకు కిస్తు లేకుండా చేసినా లేక రైతులకు చౌక ధర దుకాణాల ద్వారా సబ్సిడీ ఇచ్చిన ధరకు బియ్యం ఇవ్వాలన్నా - చూచారు, ఓహో, ఓట్లు దండుకోడానికి చక్కని రామబాణం లాంటిదని మళ్లీ దీనిని ఉపయోగిద్దామని ధనార్జన వర్గాలు అటు కాంగ్రెసు పార్టీ అని ఇటు మరొకరు పార్టీ అని పేరు పెట్టుకుని విచ్చల విడిగా ఈ సబ్సిడీ వ్యాపారం సాగించారు. పంటలు పండితే పేద వాడిని దోపిడీ చేస్తారా ? పేదవారికోసం సబ్సిడీ ఇస్తే పేదవారికి అది దక్కకుండా చేస్తారా? ఏమి జరిగింది మీకు? లెక్కలు కావాలంటే చెబుతాను.

2 రకాలు సబ్సిడీలున్నాయి. ఒకటి డైరక్ట సబ్సిడి ఇంకొటి ఇన్‌డైరెక్ట సబ్సిడీ ప్రాజక్టులు కట్టడం వల్ల రోడ్లు వేయడం వల్ల విద్యుచ్ఛక్తి వేయడం వల్ల రవాణా సౌకర్యం పెరగడం వల్ల దేశ ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. దానికి పేదవాడు ధనికుడూ సమస్య అక్కరలేదు. కాని నిర్దిష్టంగా పేదవారికి కేటాయించి సబ్సిడీ వారికి చెందకుండా చేసి, పైగా

విచ్చలవిడిగా అందరికి పంచిపెట్టి, ఎన్నికల ప్రయోజనం కొరకు, రాజకీయ స్వార్థంకోసం అధికార దాహంతో చేస్తున్న ఈ వ్యవహారాల వల్ల దేశంలో కొన్ని వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నాయి. ఈ దరిద్రానికి అది కూడా ఒక పెద్దకారణం. దరిద్రం తొలగించడం మాట అటుంచితే ఈ పేదవారి పేరుతో ధనార్జన వర్గాలు డబ్బు దండుకుంటున్నాయి.

ఇక మన ఆంధ్ర విషయానికొస్తే, సీటి తీరువా తగ్గించాలంటే అప్పుడు ఎన్.టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడువారుఅనేక సందర్భాలలో సమావేశాలు పెట్టినపుడు మేము తిరిగి తిరిగి చెప్పాం.మీరు పేదవాడిని దృష్టిలో పెట్టుకుని తగ్గించండి. తగ్గించకుండా తప్పదు, మెట్ట శిస్తు కాని మాగాణి శిస్తు కాని తగ్గించండి. కాని అందరికి కాదు, రెండున్నర ఎకరాల మాగాణి, 5ఎకరాల మెట్ట ఉన్నవారికి తగ్గించమని అన్నాము. లేదు లేదు అందరికి లేకపోతే ఎవరికి లేదు అన్నారు. విద్యుచ్ఛక్తి గురించి కూడా మేము చెప్పాము. హెచ్.పి.కి ఇంత అని పెట్టండని చెప్పాము. రాయలసీమలో చాలా లోతైన బావులున్నాయి. చూడండి. మీరు ఒకసారి వెళ్ళి. రాయలసీమకు ఒక రేటు పెట్టండి , తెలంగాణాకు ఒక రేటు పెట్టండి, డెల్టా ప్రాంతాలకు వేరే రేటు పెట్టండి, లోతునుబట్టి రేటుపెట్టండని చెప్పాము. ఏదో క్రమంలో

12.50 | అంటే పేదవారికి రక్షణ, ధనికులపై భారం ఉండే విధంగాచేయాలి. కాని అలా
మ॥ | ఏమీ లేదు. కాని మన సిద్ధాంతాలన్నీ సమానం అనే విధంగాచేస్తే ఎలా విద్యుచ్ఛక్తికి సంబంధించి రాయితీ ఇచ్చారు. హార్స్ పవర్‌కి సంవత్సరానికి రు. 50/- ఇలా పదిసంవత్సరాలు ఉపయోగిస్తారా?విద్యుచ్ఛక్తి బోర్డ్ పూర్తిగాదివాళా తీసింది. రాజకీయాల కోసం విద్యుచ్ఛక్తి బోర్డ్‌ని ఆర్.టి.సిని ఉపయోగించుకుంటారు. ఈ ప్రజా సంస్థలను ఉపయోగించుకుని తప్పులు చేసి, దివాళా తీయించి చేతులు ఎత్తితే ఎవరు రక్షిస్తారు? ఈ ఆంధ్ర రాష్ట్రంలో సబ్సిడీల పేరుతో ధనవంతులకు అనవసరంగా ఇవ్వ డం జరుగుతోంది. విద్యుచ్ఛక్తి రెండు రూపాయలకు కిలో బియ్యం మరొకటి ఈవిధంగా అన్నిట్లో సబ్సిడీని అందరికి ఇవ్వడం మూలంగా ఓట్లు రావచ్చేమో, మరొకసారి గెలవవచ్చేమో కాని ఈ రాష్ట్రం ఓడిపోయింది. దివాళా తీసింది. ఈనాడు రాష్ట్రం దివాళా తీసింది వైట్ పేపర్ చెబుతోంది. ఈ వైట్ పేపర్ వెనక ఉన్న బ్లాక్ తింకింగ్ ఏమిటి ? పేదవారికి ఉన్నవారికి తేడా లేదా? పేదవారికి న్యాయం జరగాలని దృష్టిలో పెట్టుకోమా? ఈనాడు సబ్సిడీ బియ్యానికి 1200 కోట్ల రూపాయలు. ఈనాడు నూటికి 30 మంది ఈ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు స్పష్టంగా దీనికి అర్హులు అని తెలుస్తుంది. కనీసం 40 శాతం అనుకున్నా మిగతా 60 శాతం ప్రజలకు ఈ సబ్సిడీ అనవసరంగా ఇస్తున్నారు. మేము గ్రామాలకు వెళితే చెబుతుంటారు. వీరికి చెప్పడం లేదేమో? పోనీలే మాకెందుకని ఊరుకుంటారు. దూరదృష్టి అవసరం లేదా, భవిష్యత్తు గురించి ఆలోచించరా? ఈనాడు రాష్ట్రంలో 600 కోట్ల రూపాయలు ఆదా చేయవచ్చు. మాకు ప్రాజెక్ట్‌కి సంబంధించి 100 కోట్లు కేటాయించమని అడిగితే ఏడిపిస్తారు. ఊరేగింపులు చేసి చావాలా? లాఠీ దెబ్బలతో చావాలా? జైళ్ళలో వేస్తే వెళ్ళాలా? స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా మా ఊరికి నీరు లేదని నల్గొండవారో రాయలసీమ వారో అడిగితే వారికి అలా ఆడగడానికి హక్కు లేదు, కానీ కూర్చున్నవారికి

వేలాది కోట్ల రూపాయల సబ్సిడీ లభించే అధికారం ఎవరు ఇచ్చారు? ఇది ప్రజల సొమ్ము. అందులోనూ పేదవారిది వారికే చెందవలసిన సొమ్ము. దానిని విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ ఉంటే క్రమించానికి వీలులేదు. వీటన్నింటిని పంచాయితీరాజ్‌కి అప్పచెబితే బాగుంటుంది. నిజమయిన పేదకు ఇచ్చినట్లయితే సంతోషం. ఈ విధంగా గ్రామాల అభవృద్ధికి తోడ్పడితే ఓట్లు వస్తాయి. మండలాలను, గ్రామాలను అభివృద్ధి చేయమనండి. ఆవిధంగా డబ్బును ఆదా చేయవచ్చు. ప్రజాకర్షనివాదాలు పెద్ద మోతాదులో ఆర్థిక స్థితికి నష్టకారకం అయినాయి కాబట్టి వెంటనే పునరాలోచించి పనులు చేపట్టాలి. నిర్భయంగా కఠినమయిన నిర్ణయాలు చేస్తామని అన్నారు. కఠిన నిర్ణయాలు చేసే సమయం ఆసన్నమయింది. రాజకీయంగా ఎవరయినా దేనినయినా ఉపయోగించుకున్నట్లయితే ఖండించండి. వైట్ పేపర్‌లో చెప్పలేదా? సీటీతీరువ సబ్సిడీ బియ్యం విషయంలో జంకు, బొంకు లేకుండా ధైర్యంగా పేదవారికి ఇచ్చే 40 శాతం సబ్సిడీ వారికే అందేలా చేయండి. మిగతా వారికి లేకుండా చేయండి. అశోకగజపతిరాజు గారి ఉపన్యాసంలో సబ్సిడీ 'లూజ్ టార్గెట్' అని అన్నారు. బ్యాడ్ టార్గెట్. అందుకొసం లూజ్ టార్గెట్ బైట్ చేయండి. సవరించండి. దాని వల్ల పేదవారికి నష్టం లేదు. లాభం వేకూర్చండి. టాక్స్ కలెక్షన్స్‌ను పెంచమనండి. టాక్స్ విషయం చెప్పాను. ఎక్కువగా చెప్పదలచుకోలేదు. రు. 1500 కోట్ల టాక్స్ ఎగవేతను అరికట్టడానికి గాను ఏమి చర్యలు చేస్తారో చెప్పమనండి. ఎక్స్‌పర్ట్ కమిటీని పెట్టండి. సాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను. వేస్ట్‌పుల్ ఎక్స్‌పెండిచర్ ప్రభుత్వ రంగంలో ప్రభుత్వ సిబ్బందికి సంబంధించి విపరీతంగా ఉంది. మనం ఇప్పుడు శాసనసభలో ఎంతో బాధ పడుతున్నాము. కలెక్టరేట్‌కి వెళ్ళి నట్లయితే ఈ ప్రభుత్వ ఉద్యోగులు దాన్ని వారి స్వంత ఆస్థిగా భావిస్తారు. పాడుపు చేసే ఆలోచన లేదు. ఈరోజు బడ్జెట్ చూసినట్లయితే మన లెక్కలు పన్నుల ద్వారా సేకరించే డబ్బు అన్ని చూసినట్లయితే అందులో 55 శాతం ఉద్యోగస్తుల జీతాలకు ఖర్చు పెడుతున్నాము. సెంట్రల్ ఇచ్చేది అప్పులు, గ్రాంట్లు అన్ని కలిపి రు 17,000 కోట్ల బడ్జెట్‌లో నగానికి నగం జీతాల మీద ఖర్చు పెడుతున్నాం. కొందరు దీనిని హక్కుగా అంటున్నారు. వారు మన సిబ్బందే అని అనుకుంటున్నాము. వారి కాంట్రిబ్యూషన్ సమాజానికి ఏమిటనేది చూడాలి. గుమాస్తాలను మినహాయించి డాక్టర్లు, ఉపాధ్యాయులను చూసినట్లయితే, వీరు తమ శక్తిని వినియోగించి తమ విద్యు ధర్మాన్ని నిర్వర్తించి ఎన్ని కోట్ల మంది విద్యార్థులకు ఉపయోగ పడుతున్నారు? విద్యార్థులకు తోడ్పాలనే బాధ్యత వారికి ఉండాలి.అలా ఉన్నట్లయితే వారు ప్రైవేట్ ప్రాక్టీసులు పెట్టుకోరు. ప్రభుత్వం క్రింద పని చేసే ఉపాధ్యాయులు ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టుకుంటే ఎలా? కాలేజీ టీచర్స్ ప్రక్కనే స్వంత కాలేజీ పెట్టుకుంటారు. వారిని విమర్శిస్తున్నానని కోపడితే వారికి నమస్కరించడం తప్ప క్రమించలేను. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ విలువయిన ధనాన్ని ఖర్చు పెడుతూ పేదవారిని ఉద్ధరించకుండా ఈ విధంగా జీతాలిస్తూ ఉంటే దానిని గ్రహించే కొద్ది వారు తమ విద్యుక్త ధర్మాన్ని గ్రహించలేరు. అటువంటి ఉద్యోగుల పట్ల కఠినమయిన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వానికి ఎప్పుడు ముహూర్తం దొరకుతుంది? అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇవ్వడం కాదు. ఏ చర్యలు గైకొవాలో గైకొనమనండి. అటువంటి వాటిని క్షాళనం చేయమనండి.

1.00 మ॥ అసెంబ్లీలో ఉపన్యాసాలతో కాదు. ఏమి చర్యలు తీసుకోవాలా తీసుకోండి. ప్రక్షాళనం చేయండి అదిగో ప్రభుత్వం వచ్చింది జాగ్రత్త అనే భయంతో అంతా ఉండాలి. గవర్నమెంట్ అంటే ఎందుకో - తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం ఎక్కువై పోయింది. సమస్త ప్రజలు ఇందులో ఉన్నారు కాబట్టి అంతా మన వారే మనలనెవరూ ఏమీ అనరు అనే బాధ్యతా రాహిత్యం పెరిగింది. కాంగ్రెస్‌వారు ఉన్నప్పుడు అదో విధంగా ఉండేది. అంతకంటే ఎక్కువ మనవి చేయదలచుకోలేదు. వందల, వేల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. దాని ప్రతి ఫలం సమాజానికి చిక్కక పోతే అందకపోతే ఏర్పాటు చేయకపోతే మీ ప్రభుత్వాన్ని నేను క్షమించను. క్షమించడానికి వీలు లేదు. త్వరగా చర్యలు తీసుకోండి.

సబ్సిడీల విషయమై ఇందాక మనవి చేశాను. లూజ్ ఎండ్స్ అన్నారు. లూజ్ టార్గెట్స్ అన్నారు. దానిని టైట్ చేయండి. త్వరగా ఆ డబ్బు ఆదా చేసి సద్దినియోగం చేయమని మనవి చేస్తున్నాను. రాష్ట్ర బడ్జెటు ప్రసంగంలో డబ్బు వచ్చే 10 అంశాలు చాలా చక్కగా చెప్పారు. కొంత మంది తత్వ శాస్త్రముగా వివరించారు. బడ్జటు ప్రసంగంలో ఇలాంటి మౌలిక మైన మార్పులు రాకపోతే కష్టం. 10 పాయింట్లు చెప్పారు. వాటిని నేను హృదయ పూర్వకంగా ఆమోదిస్తున్నాను. వాటిని అమలు చేయాల్సినదిగా కోరుతున్నాను.. సబ్ విషన్ చెపితే లాభం లేదు. ఆచరణలో సాధించే మార్గాలు చూడండి. సెంటర్, స్టేట్ రిలేషన్స్‌లో మార్పులు రావాలి. సర్కారియా కమీషన్ పాత పడిపోయింది. సర్కారియా కమిషన్, సంపూర్ణంగా సవరిస్తామని కామన్ మినిమం ప్రోగ్రాంలో ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఐక్య సంఘటనా ప్రభుత్వం రావడం దేశానికి ఒక మూల మలుపు అని తెలియజేస్తున్నాను. దీంట్లో 13,14 పార్టీలు ఉండవచ్చు. అనేక అభిప్రాయ బేధాలు ఉండవచ్చు. భారతదేశాన్ని దాదాపు 50 సంవత్సరాలు ఏకధాటిగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి మొదలు క్రింది స్థాయి వారి వరకు అనేకానేక దురదృష్టకర సంఘటనలలో ఇరుక్కొన్నారు. అవినీతికరమైన 'స్కామ్' లలో కూరుకుపోయి దేశాన్ని భ్రష్ట పట్టించారు. యావత్ ప్రపంచంలో భారతీయులంటే తలెత్తుకొని తిరగలేకుండా చేసిన ఆ పార్టీని ఓడించి అధికారంలోకి వచ్చిన ఐక్య సంఘటన ప్రభుత్వానికి జేజేలు పలకడం కంటే వేరే ఏమీ లేదు. ఐకమత్యం ఎన్నాళ్ళుంటుందనవచ్చు. కుదరకపోతే మళ్లీ ఐక్యమౌతాము. ఈ దేశంలో, రాష్ట్రంలో ఐక్య సంఘటన ప్రభుత్వాలు, మిత్ర పక్షాలు రాజ్యం చేస్తున్నాయే తప్ప ఏ ఒక్క పార్టీ రాజ్యం చేయడానికి వీలు లేదు. తెలుగు దేశం అంటున్నాము అనుకొంటే తెలుగు దేశం చేయండి. మీరు కూడా గమనంలో పెట్టుకోండి. కనీస కార్యక్రమాలు ప్రజాహిత కార్యక్రమాలు, దారిద్ర నారాయణున్ని ఉద్ధరించేకార్యక్రమాలతో ఈ దేశాన్ని అభివృద్ధి చేయాలి. అలా చేయకపోతే అభివృద్ధి సాధ్యం కాదు. రాజకీయం సాధ్యం కాదు.అందుకే ఐక్య సంఘటిత ప్రభుత్వాన్ని చరిత్ర నిర్ణయం చేసింది. ఇంక వేరే ప్రభుత్వం రానే రాదు. దానిని మనం శిరసావహిస్తాము. ఇంకేదో వస్తుంది అనుకొంటే అది రానే రాదు. కాంగ్రెస్ పార్టీ వారు చీలిపోతున్నారు. చీలిపోతారు. వీరు కూడా ఐక్య సంఘటనలో కలవవచ్చు. ఏ ఐక్య సంఘటనలో కలుస్తారో అది వారి ఇష్టం. ఈ మిత్ర పక్షాల కలయిక మాత్రం తప్పదు. మార్పులు తప్పవు. మిత్రపక్షాలు దేశాభివృద్ధి లక్ష్యంగా పేదవారి సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు పోయే కాలం వచ్చింది. ఐక్యసంఘటన ప్రభుత్వం మన దేశంలో చర్యలు

తీసుకొంది. మొదటి చర్యగా పార్లమెంటులో మహిళలకు రిజర్వేషన్, అలాగే వ్యవసాయ కార్మికులకు కనీస జీతాలు, సర్కారియా కమీషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోమార్పులు తీసుకురావాలనీ, తెస్తామని అంటున్నారు. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఏమిటండి? మా ఊరులో తట్టెడు మన్ను పోయడానికి కేంద్రం నుంచి జీవోలు రావాలా? డి. ఆర్.ఎ. పథకాలు, ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్, అలా మరో 16 స్కీమ్‌ల పేర్లు ఉన్నాయి వీటిని క్రోడీకరించమని ఏకీకృతం చేయండి. రాష్ట్రం ద్వారా చేసేవి రాష్ట్ర పంచాయతీల ద్వారా చేయాలి. ఈ మాత్రం ప్రజాస్వామ్యం పై నమ్మకం లేకపోతే చేసేది ఏమీ లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలలో మార్పులు రావాలి. సర్కారియా కమీషన్ ద్వారా మార్పులు తీసుకువచ్చి వనరులను రాష్ట్రానికి తరలించాలి. ఈనాడు వచ్చే రెండు మూడు వేల కోట్ల రూపాయలే కాదు, 8 నుండి 10 వేల కోట్ల రూపాయలు అప్పుడు వస్తాయి. ఇన్‌కం టాక్స్ ద్వారా, ఎక్సైజ్ డ్యూటీ ద్వారా ఆదాయం వస్తుంది. డబ్బు సమస్యలు పరిష్కారమవుతాయని తెలియ చేస్తున్నాను.

ఎన్. ఆర్. ఐ. కాని వా బార్డ్ కాని యూరోపియన్ కమ్యూనిటీ కాని, మల్టీ నేషనల్ కార్పొరేషన్ కాని, కె. డబ్ల్యు ఎఫ్. జర్మని తదితర బ్యాంకులు వారు సహాయంచేయడానికి ముందుకు వస్తున్నారు. వారు మన బంధువులు కారు. కానీ రాష్ట్రాభివృద్ధికొరకు పేదరిక నిర్మూలన కొరకు,. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీలు లేని దేశాలకు డబ్బు సహాయం చేయాలి ఆయా దేశాల వారు శాసనాలుచేసుకొన్నారు. డబ్బులు అందచేస్తున్నారు. కె. డబ్ల్యు ఎఫ్. వారు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రిగారితోఇంటర్వ్యూ ఇప్పించమని వెయ్యి కోట్ల రూపాయలు అప్పు ఇవ్వడానికి వచ్చామని, అన్నారు. ఎందుకంటే వారు పెట్టుకొన్న నియమాల ప్రకారం డిసెంబరు మాసం కల్లా వారు ఎన్నో దేశాలకు అప్పులు ఇవ్వాలి అని నిర్ణయించుకొన్నారు. ఆ విధంగా అవకాశాలు ఉన్నాయి. వారికి సిద్ధాంతాలు ఉన్నాయి. అలా సహాయం చేసే ప్రజా సంఘాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకొందామని మనవి చేస్తున్నాను. కన్‌స్ట్రక్షన్స్ చేద్దాము. తక్షణం అమలు చేసే కార్యక్రమాలకు పెట్టుకొందాము.

పంచాయితీ రాజ్ విషయమై ప్రభుత్వాన్ని గట్టిగా అడగదలచు కొన్నాము. పంచాయితీ రాజ్ చట్టంలోని 73 మరియు 74 సవరణల ప్రకారం విధిలేని పరిస్థితిలో ఎన్నికలు జరిపాము. అది ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకత. మాండలిక దృష్టి లేదు. మాండలిక దృష్టి పెట్టు కొన్నాము. ఒక బ్లాక్‌లో రావలసిన 50 మంది నాయకులకు బదులు 150 మంది వచ్చారు. సంఖ్యాబలం పెరిగింది. ఎం.పి.టి.సిల, జడ్‌పి.టిసిల వారికి బాధ్యతలు ఇవ్వకూడదా? వారి గురించి కమీషన్ ఏర్పాటు చేశారు. వారికి కాగితాలు వెళ్లడం లేదు. వారు ఈగలు దోలుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ శాఖ వారు డబ్బులు ఇవ్వడం లేదు. పంచాయతీ రాజ్ వారికి ఎంత డబ్బు ఇస్తారు. మండలాలలో పంచాయతీలకు డబ్బు చట్టబద్ధంగా ఇవ్వాలి. రాజ్యాంగం చెపితే ఇప్పటికి కమీషన్ వేశారు. కమీషన్‌కి కూడా పని లేదు. ఎన్నడు మీరు ఇస్తారు? కేంద్రాన్ని ఎలాగూ వికేంద్రీకరణ గూర్చి అడుగుతున్నాము. వికేంద్రీకరణ అభివృద్ధికి రాచమార్గమని చెబుతున్నాను. మన రాష్ట్రంలో వికేంద్రికరణ ప్రధానమైన ప్రజాస్వామ్యానికి

మార్గం. పంచాయితీలను గౌరవించండి. నిధులు ఇవ్వండి. వారి సమస్యలు పరిష్కరించుకుంటారు. తమ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. మంత్రులనో ఎం.ఎల్.ఎ.లనో పట్టుకొని అప్లికేషన్ పెట్టుకొని నిరుత్సాహం పడిపోకుండా వారు ఒక వ్యవస్థకి నాయకులని అభివృద్ధి చేయాలన్న బాధ్యతతో పనిచేస్తారు. వారికి డబ్బులు కేటాయించి పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

అడ్మినిస్ట్రేటివ్ రిఫాంల గురించి మనవి చేస్తాను. అలసత్వం, ఉదాసీనత, అవినీతి, పక్షపాతం వీటికి మారుపేరు ప్రభుత్వ యంత్రాంగం. దీనిపైన ఏలిన వారు కూర్చొన్నారు. ఎప్పుడో భగ్న మంటుంది. మిమ్ములను నడవనీయదు. ఈ విషయాన్ని నేనే కాదు అనేక మంది చెపుతున్నారు. మొన్న ఢిల్లీ వెళ్ళినప్పుడు మా హోం శాఖ మంత్రిగారి కథ విన్నాను. సి.పి.ఐ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన నేత హోం శాఖ మంత్రి హోం శాఖలో ఒక బంధీ అయి కూర్చొన్నారు. చుట్టూ బ్రహ్మాండమైన ఏర్పాట్లు ఉన్నాయి. కాగితాలు రావడం, పోవడం ఆయన తెలుసుకొని బ్రహ్మాండమైన అవాస్తవాల పాలౌతున్నారు. ఈ వ్యవస్థ సామ్రాజ్య వాదులు సమస్యా పరిష్కారం కొరకు కాదు. సమస్యలు సృష్టించి చివరకు సమస్యలు పరిష్కారం కాకుండ అనవసరమైన పకడ్బందీయుతమైన అలసు. పారలు నీతులు నియమాలు, చేసిన కట్టుదిట్టమైన చట్టం చేసిన ఉక్కు చట్టం ఈ వ్యవస్థ. దానిని పట్టుకుని మనం ఈ 50 ఏళ్లుగా సాధించింది ఏమీ లేదు. ఒక కాయితం పెడితే పని పూర్తి కావడానికి కొన్ని నెలలు సంవత్సరాలు పడుతుంది. ముఖ్యమంత్రి గారు ఇక ఇష్యూలో విచారణకు రాస్తే ఆ ఫైల్ నెలరోజులకు సంబంధిత కార్యదర్శికి పంపడం జరిగింది. జవాబు రాలేదు. మంత్రులకు వారికి ఇది కొత్త కాదు. మంత్రుల, ముఖ్యమంత్రుల పరిస్థితే ఇలా ఉంటే ఎంఎల్‌ఏలకు న్యాయం ఎలా జరుగుతుంది.

1.10 మ॥

ఒకప్పుడు అంటే 1960 లో ఆల్ ఇండియా లెవల్‌లో సంతానం కమిటీ డెమొక్రసీ గూర్చి వ్రాశారు. 1986లో ఎం.కె. రుస్తుంజీ వ్యవస్థాగత ప్రభుత్వాన్ని గూర్చి రిపోర్టు రాయడం జరిగింది. అది ఇంతవరకు ఏమీ కాలేదు. 1990 లో ఎస్. ఆర్ మూర్తిగారు సర్కారియాకమీషను పేరిట సంస్కరణలు చేపట్టాలని చర్యలు తీసుకోవాలని, ప్రజల వద్దకు పాలన తేవాలనీ చెప్పారు. ఆయన ఇప్పుడు ఎంపీగా ఉన్నారు. వారి రిపోర్టు ఏమైంది? ఏమీ లేదు.

ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు శాంక్షను కావాలి అంటే అప్లికేషను పెడితే అది 18 చోట్లకు వెళ్లి తిరిగి రావలసి ఉంటుంది. అలా ఆ ఫైలు తిరిగి వచ్చే పని పూర్తి కావాలంటే సంత్సరాల కాలం పడుతుంది. ఈ రోజు సెక్రటేరియట్‌లో దాదాపు 3 లక్షల ఫైళ్ళు మూలుగుతున్నాయి. ఒక అర్జంటు ఫైలు కావాలంటే అదీ మన హైటెక్ ముఖ్యమంత్రిగారు అడిగితేనే అక్కడ ఉన్న పరిస్థితి ఎలా ఉందంటే ఆయన అడిగిన ఫైలు ఆ ఆఫీసులో దొరకలేదు. మొత్తం ఆఫీసంతా గాలిస్తే దొరక లేదు సంబంధిత అధికారి కూర్చునే కుర్చీకి మూడే కాళ్ళు ఉన్నాయి. అందుకని నాలుగో కాలుగా కొన్ని ఫైల్సుపెట్టారు. ఆ కాలుని తొలగించి చూసినప్పుడు అందులో ముఖ్యమంత్రిగారు అడిగిన ఫైలు దొరికిందట. ఇది నిజం వాస్తవమైన విషయం.

ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయం చెప్పారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు తెలియాలి. నేను ఎవరినీ అధిక్షేపించడం లేదు. సి.ఎం ను గానీ. మాధవరెడ్డి గారిని కానీ అధిక్షేపించడం లేదు. మన వ్యవస్థ పరిస్థితి ఇలా ఉందని తెలియ చేస్తున్నాను. సెక్రటేరియట్‌లో మూడు లక్షల ఫైల్స్ మూలుగుతున్నాయి. అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ రావాలని నేను చెపుతున్నాను. ఒక ఫైలు కోసం 15 రోజులు, రెండు నెలలు టైము పడుతోంది. ముఖ్యమంత్రిగారు పనులు త్వరగా పూర్తికావాలని ప్రయత్నం చేస్తున్నారు. వారితో మనమంతా సహకరించాలి. సహాయం చేయాలి. రూల్స్‌కు నిబంధనలకు వ్యతిరేకంగా ఉండే వారికి సహకరించకుండా, అడ్మినిస్ట్రేషన్‌లో మార్పులు తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

మన సెక్రటేరియట్‌లో వున్న ఫైల్స్‌లో 30 శాతం ప్రజల సమస్యలకు సంబంధించిన ఫైల్స్ ఉన్నాయి. మిగిలిన 70, 80 శాతం అధికారుల ప్రమోషన్స్‌కు బదిలీలకు పింఛన్స్‌కు సంబంధించిన ఫైల్సే ఉన్నాయి. అది వాస్తవం. ఈ సందర్భంలో మనం ఆ విధానానికి స్వస్థిపలికి నూతన విధానాన్ని సంస్కరణలను సవరణలను, తేవాలన్న ఉద్దేశ్యంతో నేను ఈ విషయం చెపుతున్నాను.

ఇక పోలీసు డిపార్టుమెంటులో తేవలసిన రిఫార్మ్స్ గూర్చి చెప్పాలి. ఈ విషయంలో పోలీసుల దౌర్జన్యాల గూర్చి చెప్పవలసిన అవసరం లేదు. అది ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. నిజానికి గ్రామాలలో వారు చేస్తున్న దౌర్జన్యాలు 10 శాతం అక్కడ జరగుతున్నాయి. తప్ప మిగిలిన 75, 80 శాతం దౌర్జన్యాలు పోలీసు స్టేషన్స్‌లో జరగుతున్నాయి. నిజానికి పోలీసులంటే అన్యాయాలు చేసేవాడికీ. న్యాయంగా ఉండే వాడికి కూడా భయమే. ఈ విషయంలో హోం మినిష్టరుగారు ఒక కాన్ఫరెన్స్ పెట్టి చర్చించారు. వారిని శాంతి భద్రతల పేరిట ఏమి చేస్తున్నారని అడిగితే ఏమీ కనపడటం లేదు. ఏదో క్యాబినెట్‌లో చెప్పడం కాదు. హోం మినిస్టరుతో చెప్పడం కాదు. జిల్లా పరిషత్తులోను, మండలాలలోనూ వాళ్ల పాత్ర ఏమిటన్నది మనకు తెలియాలి. వారు కూడా సాంఘిక సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించేలా చేయాలి. అదో క్రొత్త ప్రక్రియ అవుతుంది. వారలా చేసినప్పుడు ప్రజాహిత కార్యక్రమాలలో వారు పాల్గొనవచ్చు.

ఇలా నక్సల్స్ గూర్చి చూసినట్లయితే వారు వారి సిద్ధాంతాన్ని మార్చుకోరు హింసాత్మక చర్యలు చేపడుతున్నారు. వారు జన సమూహాలలో కలువరు. పోలీసులు వీరు బాహాబాహీగా పోరాడడం, ఎన్‌కౌంటర్స్ జరగడం వంటిని కనిపిస్తాయి. బెదిరింపులు, కాల్పులు అన్నవి సమస్యలకు పరిష్కారం కాదు, నిర్మాణాత్మకంగా ఆలోచించినప్పుడే సమస్యలపరిష్కారం జరుగుతుంది.

ఇక భూ సంస్కరణల గూర్చి మాట్లాడాల్సి వస్తే, ప్రభుత్వం అది పెద్ద సమస్య కాదు అంటున్నారు. ప్రభుత్వం పార్టీ అంటూ అనుకుని ఈ విషయం ఆలోచించాలి. భూములను అమ్ముకున్నారు. పంచుకున్నారు. సీలింగు చట్టం ఇందుకు ఉపకరించేలా చేసుకున్నారు.

ఒకప్పుడు భూములపై సీలింగు చట్టాన్ని తెచ్చేందుకు మేము ఎంతో పోరాటం చేయవలసి వచ్చింది. రెండు, మూడు లక్షల ఎకరాల భూమిని సీలింగులోకి తెచ్చి బంజరు

భూములను, అటవీ భూములను వెలుగులోకి తెచ్చి వాటిని పంపకం చేస్తే వాటవల్ల ప్రతి మండలం, ప్రతి జిల్లా అభివృద్ధి సాధిస్తుంది. అటువంటి కమీషనును వేయండి. నిజాముకు వ్యతిరేకంగా ల్యాండు కమీషనును ఎక్కడెక్కడి సమస్యలను పరిష్కారం చేసి మేము ప్రజల సమస్యలను పెట్టి ఎక్కడెక్కడి పరిష్కరించి వందలాది వేలాది ప్రజల సానుభూతిని, సహకారాన్ని సంపాదించుకున్నాం. ప్రజలు మిమ్మలను ఆమోదిస్తారు. వారి ఇబ్బందులను
1.20 | చెప్పుకొంటారు, పరిష్కారం చేయాలంటే భూమి సమస్య తరోగా పరిష్కారం చేయాలని
మ॥ | మనవి చేస్తున్నాను. యావత్ భారతదేశంలో పైపై వర్గాల అభివృద్ధి వల్ల పాశ్చాత్య దేశాలతో సంపర్కం వల్ల ఒక దుర్మార్గమైనటువంటి సంస్కృతి సాంప్రదాయం మనతో వచ్చింది. దాని పేరే కన్స్యూమరిజం, ధనార్జన వర్గాలు బాగా డబ్బు సంపాదించుటకు రాజమార్గాన వ్యాపారం ద్వారా, వాణిజ్యం ద్వారా ఉత్పత్తి ద్వారా కాకుండా దొంగ వ్యాపారాల ద్వారా తప్పుడు పనులు చేసి పార్టీ కట్టుకొట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేటటువంటి దుష్ట సంస్కృతి ఈనాడు రాజ్యమేలుతోంది. ఇది అధికారులను మొదలుకొని శాసనసభ్యులు, పంచాయితీరాజ్ వ్యవస్థలో ఎన్నికైన కార్యకర్తలో, అందరిలో కొద్దో గొప్పో ప్రవేశిస్తున్నది ఇది. ప్రజాస్వామ్యానికి హానికరం. ప్రజాస్వామ్యం గురించి పెద్దలు ఇక్బాల్ కవి చాలా చక్కగా చెప్పారు.

جمہوریت میں لوگوں کو گنا جاتا ہے لیکن تولا نہیں جاتا ۔

ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే ప్రజలను లెక్కకడతారు కాని తూకం వేయరు. వారి మనస్సుని నీతి నియమానికి, సాంఘిక దుస్థితికి, కొలబద్ద కాదు. ప్రజాస్వామ్యం జయప్రదం కావాలనే కానిస్టిట్యూషన్ వచ్చింది. ప్రజాస్వామ్యం వచ్చింది. పంచాయతీ రాజ్ వచ్చింది ఎన్నుకోబడ్డాము. అయిపోయింది. అనుకోవడం పొరపాటు ప్రజాస్వామ్య వాదులలో ఎన్నుకోబడ్డ వారిలో మార్పులు రావాలి. దేశం పట్ల దేశభక్తి కలగాలి. తోటి ప్రజలతో స్నేహ సంబంధాలు కావాలి. పేదప్రజలను ఉద్ధరించే సంస్కృతి రావాలి. ఆ మార్పులు రావాలంటే ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. దీని గురించి కూడా మనం సాంఘికంగా పెద్ద ప్రయత్నం చేయడం లేదు. మనకు ప్రజాస్వామ్యాన్ని విఫలం చేసేటటువంటి ప్రక్రియ, పరిస్థితి వచ్చింది. ఈ డేంజర్సు పరిస్థితిని వెంటనే మార్చాలి. సాంకేతికవిద్యను కల్పించి 10 సంవత్సరాలు చదువుకొన్న తరువాత సొంత కాళ్ల మీద నిలబడి ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తారని చెప్పారా ? ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషన్ సిస్టంను మార్చాలని చెబుతున్నారు. ఎవరు ఆపుతున్నారు. మిమ్ములను, ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో మార్పు రావడం లేదు. ఎవరికి కోపతాపాలు వచ్చినా నేను నిర్భయంగా మనవి చేయక తప్పదు. క్రిమినల్ జస్టిస్ ద్వారా నేరస్థులను రక్షించడం జరగుతున్నది. మన విద్యావిధానం ద్వారా నిరుద్యోగుల ఉత్పత్తి పెరుగుతున్నది. ఈ రెండు సంస్కరిస్తేనే ఈ రాష్ట్రాన్ని నూటికి 90 పాళ్ళు సంస్కరణ వచ్చినట్టు, ఆలోచనలో నైతికంగా జీవితంలోమార్పు వచ్చే దానికి మనం ఘనుకోకూడదా. కేంద్రానికి రాష్ట్రానికి ఏమన్నా ఇబ్బందులు ఉంటే చర్చించుకుందాము. ఈ దేశంలో మౌలికమైన మార్పులు తీసుకు రాకపో

నైతిక విలువలు పడిపోతున్నాయి. పతనం అయిపోతున్నాయి. అథ: పాతాళానికి పోతున్నాయి. వీటిని ఆరికట్టకపోతే ప్రజాస్వామ్యం మనలేదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నైతిక విలువలు కావాలి. రైలు బండి పట్టాల మీద పోతుంది. రైలు బండి అనే అభివృద్ధికావాలంటే ముందుకు వెళ్లాలి. అంటే పట్టాలు అనేటటువంటి నైతిక విలువలు కావాలి. నైతిక విలువలు లాంటి పట్టాలు లేకపోతే అభివృద్ధి జరగదు. పట్టాలు తప్పిపోతే ఏమీ మిగలదు. నైతిక విలువలకు పునరుజ్జీవనం అభివృద్ధికి మూలకందం. ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకుపోవడం అనేది అత్యవసరం. అప్పుడప్పుడు మీలోను మాలోను ప్రజలందరిలోను ఒకభావన వస్తుంది. నైజాం నవాబు పరిపాలన బాగుంది అంటాడు ఒకడు. హిట్లర్ లాంటి డిక్టేటర్‌షిప్ వస్తే బాగుంటుంది అంటాడు ఇంకొకడు. డిమోక్రసీ పేలు అయిపోయినది అంటున్నారు. కారణం తరాచిగాదు చేసి కాదు అనుభవించి చెబుతున్నాను. డెమాక్రసీ వాళ్ళ రెప్‌క్యూక్ రావడం లేదు. వాళ్ళ సమస్యను పరిష్కరించడం లేదు. కష్టాలను పెంచుతూఉన్నది అందుకొరకు ఆ భావన వస్తున్నది. ఆ భావన పైదొలగాలంటే గ్రామాలలో శ్రమదానం, ప్రజలవద్దకు పాలన, ప్రభుత్వం దగ్గరకు ప్రజలు పోవడం పరస్పర అవినాభావ సంబంధం కలిగి ఉండాలి. దేశం అంటే మట్టి కాదోయి అన్నాడు ఒక మహానుభావుడు ఆక్షరాల చూస్తున్నాము. దేశం అంటే మానవులు,మానవులు సామాన్య మానవులు శ్రమదానం జన్మభూమి కార్యక్రమాలు చాలా ఉత్కృష్టమైనవి అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను, గర్విస్తున్నాను. జన్మభూమి శ్రమదానం గ్రామీణ ప్రజల దగ్గరకు వెళ్లడానికి పరిపాలకులు హంగామా అంతా వదలి ప్రజా సేవకులవలె మానవతావాదాన్ని అర్థం చేసుకోవానికి గ్రామాలకు వెళ్లాలి. మీరే దేవుళ్ళు, మీరే దైవం మీ సమస్యల కొరకు, మీ సేవ కొరకే ఉన్నామని ప్రజలకు తెలియాలి చక్కగా సేవ చేయడానికి చక్కని అవకాశం. ప్రతి మూడు నెలలకు విర్వహిస్తామన్నారు. మంచిది తప్పకుండా ఉపయోగించు కొందాము. జన్మభూమి సిద్ధాంతం గురించి బారతదేశంలో చాలామంది చెప్పారు. మన ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. గాంధీగారి గ్రామోద్యమం భారతదేశంలో 600, 700 సంవత్సరాల క్రితమే గ్రామాల్లో జన్మభూమి సిద్ధాంతం ఉండేది. వాళ్ళ సమస్యలను వాళ్లే పరిష్కరించుకొనే వాళ్ళు. ఐక్యంగా ఉండి వాళ్ళ సమస్యలు అక్కడే పంచాయితి ద్వారా తీర్పు చెప్పేవారు. పంచాయతిరాజ్ సృష్టి అక్కడి నుంచే వచ్చింది. జన్మభూమి వాతావరణాన్ని మళ్ళీ ఒకసారి పైకి తీసుకొచ్చే రకంగా బాగా చేసి మనందరం ప్రోత్సాహం, ఉత్సాహం ఇచ్చి దానిక్ ఒక క్రమపద్ధతిలో చేయాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మళ్ళీ మర్చిపోయి జన్మభూమి కార్యక్రమం ఒక ట్రిక్కు అనుకొంటే ఒక యుక్తిగాచేయదలచుకొంటే ప్రజలను తాత్కాలికంగా ప్రక్కదారి పట్టించడానికి ఏమైనా ఉపయోగకరం అనుకొంటే ఘోరమైన అపచారం. జన్మభూమి విజమైన కృషి విజమైన దేశభక్తి. అంకితభావం ప్రజాభివృద్ధి కొరకు వనరులు పేకరించే తత్వం, దోపిడి, దుర్మార్గాలకు వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ దీక్ష దక్షత ఉంటేనే జన్మభూమి అర్థం సార్థకం అవుతుంది. లేకపోతే జన్మభూమి అపార్థానికి గురై మళ్ళీ తరువాత ఎవరైనా చెప్పిన కాని ప్రజలు పట్టించుకోరు. అందుకొరకు బరువుబాధ్యత ముఖ్యమంత్రిగారి మీద, తెలుగుదేశం పార్టీ మీద

మంత్రివర్గం మీద అంతకంటే మించి మామీద ఉన్నది. మిమ్ములను విమర్శించే వాళ్లంగాక ఏమన్నా సూచనలు చేసి మాట్లాడే వాళ్లంగా మేము అందులో భాగస్వాములము. విజయవంతమైన మీకు తప్పులు చూపే పద్ధతిలో ఉండాలి తప్ప మిమ్ములను ఏదో విమర్శించాలని విమర్శిస్తే సాధ్యం కాదు. నిబంధనలు మార్చుకొందామని రూల్సు కమిటీలో చర్చించుకొన్నాము. దయచేసి ఆ నిబంధనలను పాటిద్దాము. ఈ అసెంబ్లీలో ప్రతి నిమిషానికి మూడు వేల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఆ వెల సంగతి దేవుడు ఎరుగు. మనయొక్క విలువైన సమయాన్ని ప్రజల సమస్యలను చర్చించడానికి చక్కగా అర్థం చేసుకోడానికి సద్వినియోగం చేసుకోడానికి అవసరమైన గుణపాఠం నేర్చుకోడానికి ఉపయోగపడాలి తప్ప వృధా చేసే పద్ధతిలో కాదు. అధికార పార్టీని నిందిస్తే మళ్ళీ 5 సంవత్సరాల తరువాత అధికారంలోకి వస్తామని, వాళ్లు ఇక్కడ కూర్చునప్పుడు కాంగ్రెస్ పార్టీని నిందిస్తే ప్రజలు వాళ్ళకు ఓట్లు వేశారు. కాబట్టి ఈసారి మేము నిందిస్తే మళ్ళీ అధికారం మాకు వస్తుంది. అనేటటువంటి షార్టకట్ ఆలోచనవరికైనా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రజలు ఆలోచించి ఆచి తూచి నిర్ణయం చేస్తారు, తప్ప గాలివాటంగా పోయే వాళ్ళు కాదు. శ్రీ ఎన్.టి. రామారావు గారితో పెద్ద గాలి వాటం పోయింది. మీ అదృష్టమో మా అదృష్టమో ఆయన అధికారంలోకి వచ్చారు. చక్కగా మాట్లాడారు చక్కగా వాగ్దానాలు చేశారు. మూలవర్ధ నమస్యలను ముందుకుపడవేశారు.వెనుకబడిన కులాలను ముందుకు తీసుకొచ్చారు. ఆయనకు జోహార్లు కాని ఇంతవరకు బ్రతకలేకపోయారు. ఆయన వదిలిపెట్టిన కర్తవ్యాలు మనం నిర్వహించాలి. ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేసే పద్ధతిలోశాసనసభ సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొంటూ నిబంధనలు పాటించుకొంటూ నాతో సహా అందరూ అధ్యక్షుని ఆజ్ఞలు పాటించుకుంటూ ముందుకు పోవాలని మనవి చేసుకొంటూ ఈ సమయం ఇచ్చినందుకు తమకు హృదయ పూర్వక అభినందనలు తెలియ చేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

1.30 మ॥ శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి :- అధ్యక్షా, పెద్దలు శ్రీ రాజేశ్వరరావు గారినే నేను వ్యక్తిగతంగా బాగా అభిమానిస్తాను. ఆయనంటే మాకు ప్రేమ, గౌరవం ఉంది. ఆయన తరువాత మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ముందు ఈ చర్చను ప్రారంభించినప్పుడు రవీంద్రా రెడ్డి గారు చెప్పిన సుదీర్ఘమైన ఉపన్యాసంను వెతికితే 10 నిమిషాలు కూడా అందులో సమ్ అండ్ సబ్‌స్టెన్స్ లేకపోవడం అత్యంత బాధ కలిగించింది. ప్రత్యేకించి బడ్జెట్ మీద మన ఫైనాన్స్ మినిస్టర్ అశోక్‌గజపతిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నేను పూర్తిగా మద్దతు తెలుపుతున్నను. చాలాకాలంగా మన దేశంలో, మన రాష్ట్రంలో ఒక చర్చ జరుగుతోంది. ఉత్పాదక పెట్టుబడి లేకపోతే ఏదైనా ఎసెట్ డెవలప్ చేసి పెట్టుబడి పెట్టాలని ఒకవైపు ప్రభుత్వం వెల్ఫేర్ యాక్టివిటీస్ డెవలప్ చేయాలని మరో వైపు చర్చ జరుగుతున్నది. మన రాష్ట్రం ప్రస్తుతం క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో ఉంది. అయినప్పటికీ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ యాక్టివిటీస్ ముమ్మరం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది. శ్రీ రామారావుగారు తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాటినుండి ఈ రాష్ట్రంలో ప్రత్యేకించి బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యేకించి సబ్సిడీ బియ్యం, సగం ధరకే బట్టలు నీడనిచ్చే ఇళ్ళ నిర్మాణం వృద్ధులకు పెన్షన్ కార్యక్రమాలు అవేక

ప్రారంభించబడెను. ఏ రూపకంగా తీసుకున్నా ఆట్టడుగున ఉన్న తాడిత, పీడిత, బడుగు వర్గాల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టడం జరిగింది. వోకల్ పెక్షన్ వారిని చూస్తే డబ్బు అంతా తీసుకుపోయి పల్లెల్లో పారేస్తున్నారు..బియ్యం పేరు మీద వేస్ట్ చేస్తున్నారని అంటూ ఈ డబ్బుతో ఎన్ని డామ్‌లు కట్టేవాల్లమని రకరకాలుగా చెప్పి ఈస్కీమ్స్ ముందుగా మేమే స్టార్ట్ చేశామని, ఇది మా ఆలోచనే అని అంటున్నారు. మన రాష్ట్రంలో ఉన్న పేదలను విస్మరించి వాళ్లకు ఓటు వేసే యంత్రాలుగా ప్రజలను తీసుకోవడం వలన దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రజల సంఖ్యను అంకెలలో మరియు కాగితాలలోక్రింద వున్నట్లుగా చూపిస్తున్నారు గాని, వాస్తవ రూపకంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య చాలా ఎక్కువని పల్లెలను చూస్తే తెలుస్తుంది.

సబ్సిడీ రుజాలు చూసినట్లయితే 1975-79 మధ్య కాలంలో 1.2 శాతం ఆంధ్ర ప్రదేశ్‌లో సబ్సిడీ ఇవ్వగా, 1986 -91 లో ఇది 3.8 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో 14 పెద్ద రాష్ట్రాలను చూసినట్లయితే వాటి సబ్సిడీ 0.8 నుండి 1.8 శాతానికి పెరిగింది. పెరుగుదలను సాధించిన 6 రాష్ట్రాలైన పంజాబ్ హర్యానా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, మద్రాస్‌లలో సబ్సిడీ రేటు 0.9 నుండి 1.9 శాతం కు పెరిగింది. మన రాష్ట్రానికి సబ్సిడీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లో 2.2 శాతం పెరుగుదల ఉంచే పైన పేర్కొన్న 6 రాష్ట్రాలలో అది 3,2 గా ఉంది. అంటే ఒకవైపు సబ్సిడీలనుగాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లను డెవలప్ చేయడం గానీ తీసుకొంటే, ఈరాష్ట్రంలో గతంలో విస్మరించబడిన సంక్షేమ రంగానికి కొంత పెద్ద పీట వేయడం జరిగిందని గుర్తు చేస్తున్నాను. ఉన్న డబ్బంతా రెండు రూపాయల కిలో బియ్యం మీద వేస్టు చేస్తున్నారనే వారికి ఒక సమాధానం. మన రాజ్యాంగం శ్రేయో రాజ్యాంగం సంక్షేమ ప్రభుత్వం. దానిని విస్మరించి ఎన్నికలకు మాత్రమే ఎన్నికల ప్రణాళికను పరిమితము చేసి అయిపోయిన తరువాత ఒక్కసారి కూడా ప్రణాళికలను చదువుకోకుండా చిత్తు కాగితాలుగా కిలోల లెక్కన అమ్ముకునేవారు ఉన్నారు. 1952 నుండి మొదలుపెడితే రకరకాల ప్రయోగాలు చేసి ఎట్లానో అధికారం సంపాదించిన తర్వాత ప్రజలను విస్మరించినవారు ఉన్నారు. దానికి భిన్నంగా ఎన్నికల ప్రణాళికను అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. 2 రూపాయల కిలో బియ్యంను రూ. 3.50కి పెంచడం కల ప్రణాళికను అతిక్రమించడం ఎట్లా అవుతుంది? 1983లో 2 రూపాయల కిలో బియ్యంకు ప్రభుత్వం రూ. 70 కోట్ల సబ్సిడీని భరాయించింది. అదే ఇప్పుడు రూ 3.50 కిలో బియ్యంకు ప్రభుత్వం రూ 700 కోట్లు సబ్సిడీ భరాయిస్తోంది. దానికి కూడా ప్రభుత్వం సిద్ధపడి పేదవాడికి న్యాయం జరగాలి సంక్షేమానికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో పని చేస్తోంది. ఈ మార్పును కూడా మేధావులతో చర్చించి పత్రికల వారితో చర్చించి, వైట్ పేపర్స్ ద్వారా ప్రజానీకంకు చెప్పి ఒక టోటల్ ట్రాన్స్‌పరెన్సీని చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో తీసుకువచ్చి, ప్రజలకు నచ్చిన రీతిలోనే నచ్చచెప్పి అమలు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండూ కూడా సమతుల్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రజలను వీడి ప్రజలను మరచి, నేలను వీడి సాముచేసిన వారుగా కాకుండా ప్రజల ఆమోదంతో ప్రజల ఇష్టంతో ప్రజలయొక్క ఇన్‌వాల్వ్‌మెంట్‌తో ప్రభుత్వం కార్యక్రమాలను తీసుకుంటోంది. దానికి తాజా ఉదాహరణ జన్మభూమి కార్యక్రమం. ప్రభుత్వం వివిధ రకాలైన వైట్ పేపర్స్ ద్వారా ఎ.పి.ఎస్.ఇ.బి మరియు ఇతర

సంస్థ లయొక్క ఆర్థిక స్థితి గురించి దాపరికం లేకుండా అన్ని విషయాలను ప్రజల ముందు పెట్టడం జరిగింది, వాళ్ళ ఇన్‌వాల్వ్‌మెంట్ ద్వారా జన్మభూమి కార్యక్రమం ఒక వినూత్న కార్యక్రమం, పెద్దలు శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పినట్లు దీనిని కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ బడ్జెట్‌లో దీనికి పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇచ్చినందున ఆర్థికమంత్రిగారిని అభినందించక తప్పదు.

ఈ రాష్ట్రంలో ప్రజలయొక్క ఇన్‌వాల్వ్‌మెంట్ లేకపోతే స్కీమ్స్ ఎట్టా ఫెయిల్ అయిపోతాయో గతంలో మనం చూశాము. దీనికి ఒక చిన్న ఉదాహరణగా ఒక సంఘటన జరిగింది. ఇది కాంగ్రెస్ గవర్నమెంట్‌లో జరిగింది. ఒక నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సుపైన ప్రజల బస్సు ప్రజలది' అని రాసి వుంటే బస్సులో ఉన్న సీట్లు కూడా మనవే కదా అనుకొని బస్సులోని సీట్లన్నీ తీసుకుపోవడం జరిగింది. 'మనది' అన్న పదానికి గతంలో ఉన్న అర్థం వేరు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో దానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం దీనికి కల్పించడం వల్లన 26 లక్షల మంది ప్రజానీకం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దలు విద్యాసాగర్‌రావు గారి వెంట ఆయన కాన్‌స్టిట్యూయన్సీ పర్యటించినప్పుడు తన కాన్‌స్టిట్యూన్సీలో రాష్ట్రంలో ఎక్కడా జరగనంత ఎక్కువగా జన్మభూమి కార్యక్రమం జరిగిందని చెప్పడం జరిగింది. శాసనసభలో ఒప్పుకోకపోయినా ఈ విషయాన్ని బయట ఒప్పుకున్నందుకు ఒక రకంగా ఆయనను అభినందించక తప్పదు. సోషియో ఎకనమిక్ సర్వేలో 27 లక్షల కుంటుంబాలు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిసింది. 26 లక్షల గ్రామాలకు ఎసె ట్స్ క్రియేట్ చేయడం కూడా జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడు గ్రామీణ ప్రాంత ప్రజలు తప్పకుండా రియాక్ట్ అవుతారు. నా కాన్‌స్టిట్యూయెన్సీలో ని ఒక విలేజ్‌లో ఒక డైనేజ పాడైపోయి రోడ్డు మీదకు నీళ్ళు వస్తుంటే అక్కడ ఉన్న అమాయక ప్రజలు మెదలకుండా చూస్తుంటే, నేను మొదట పార తీసుకుంటే, అప్పుడు మిగిలిన ప్రజలు దాంట్లో ఇన్‌వాల్వ్ అయి పని చేశారు. అప్పుడు ఒక మహిళ వచ్చి ఇది అయిన తరువాత మా వీధికి కూడా రండి అని చెప్పింది. అది వాళ్ళ అమాయకత్వం. తెలియనితనం. గవర్నమెంట్ అనేది బయట ఎక్కడో ఉంది అనే అభిప్రాయం గతంలో ప్రజానీకంలో ఉండేది. కాని చంద్రబాబునాయుడు గారి యువనాయకత్వంలో నూతన విధానాలతో ప్రయోగాత్మకంగా పల్లెలలో ఒక కొత్తకల్చర్‌ను డెవలప్ చేయడం జరిగింది. పల్లెలలో పనులు ప్రత్యేకించి ఇరిగేషన్‌కు సంబంధించినవి. ఇప్పటికే అన్ని గ్రామలలో కూడా యువకులు, రైతులు ప్రోగ్రామ్స్ చేసుకుంటున్నారు. ఫీడర్ ఛానెల్స్ ఇరిగేషన్ ఛానెల్స్ స్ట్రెంగ్తనింగ్ ఆఫ్ ఫండ్స్ విషయంలో గవర్నమెంట్ యొక్క సహాయం అవసరం అవుతుంది. అవసరమైతే ఇప్పుడు ఇచ్చిన కేటాయింపులను రివైజ్ చేసి పబ్లిక్ పార్టిసిపేషన్ ఉండే పనులకు కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను. రాజేశ్వరరావుగారు ఒక కుర్చీకి కాలు లేకపోతే ఫైల్స్ పెట్టారని చెప్పారు. ఇఫెక్టివ్, రెస్పాన్సిబుల్ అడ్మినిస్ట్రేషన్‌కు అనుగుణంగా ముఖ్యమంత్రిగారు దాపరికం లేకుండా ఉన్న ప్రభుత్వంగా ఈ ప్రభుత్వంను పేర్కొనటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆస్పత్రికి పోతే అదోసంచలనం కాదు. వాస్తవాలను దాచటం లేదు. ఎవరో చేసిన తప్పులను ఇంకొకరు మోయవలసిన అవసరం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల బాధ్యత ఎంత ఉందో అధికారుల బాధ్యత కూడా అంతే ఉంటుంది.ఇఫెక్టివ్ రెస్పాన్సిబుల్ అడ్మినిస్ట్రేషన్ లేకుండా ఇంప్లిమెంటింగ్ ఏజన్సీ

ఎవరు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు -: కుర్చీ సంగతి ఏమయింది? కుర్చీ కాలు పెట్టలేదా?

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- కుర్చీకి కాలు పెట్టడం జరిగింది సర్.

1.40 | ముఖ్యమంత్రిగారి ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ అనేదానికి ఇటీవల సైక్లోన్ సందర్భంగా
మ్ము | మనకు తెలుసు. ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేకించి ఆరు, ఏడు జిల్లాలలో ఈ సైక్లోన్ హరికేన్ ఉధృతంగా వచ్చి వేలాది మంది కుటుంబాలు నష్టపోయిన సందర్భంలో ముఖ్యమంత్రిగారే స్వయంగా అక్కడికి వెళ్ళి రిలీఫ్ ఆపరేషన్స్‌ను స్వయంగా పర్యవేక్షించారు. దానిని ఇవాళ దేశ వ్యాప్తంగానే కాదు బయటి దేశాల్లో ఉన్న వాళ్ళు సైతం అభినందించారు. ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం ఉండడం వల్ల 60 కోట్ల రూపాయల పైబడి ఇవ్వాలని సి.ఎం రిలీఫ్ ఫండ్‌కు డబ్బులు వచ్చాయంటే ఈ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకం, విశ్వాసాన్ని ఈ సందర్భంగా నేను మీకు గుర్తు చేస్తున్నాను. గతంలో నేను ఒకసారి చెప్పాను. పెద్దలు విద్యాసాగర్ రావు గారు ఉన్నారో లేదో ! నేను చిన్నప్పుడు స్కూల్లో చదివేటప్పుడు ఒక కార్టూన్ చదివాను సార్. ఒక నాయకుడు ఇంటికి వచ్చి, భార్యకు ఒక చిన్న ఉంగరం ఇస్తే భార్య అడుగుతుంది సర్ ! ఇంతపెద్ద వరద వస్తే చిన్న ఉంగరం తెచ్చారేమంటే, ఈసారి సైక్లోన్ వస్తుంది వజ్రాణం తెస్తానులే అని గతంలో ఒక కార్టూన్‌లో చదివాను సార్. దీనికి భిన్నంగా రాజకీయ నాయకులకు కూడా అకౌంటిబిలిటీ ఉంది. మా పార్టీ కాని, ఎవరు అధికారంలో ఉండనీ. ఉండనీ ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ప్రజలు ఎక్కడ ఏది జరిగినా నిలదీసి అడగడంలో ఈవిషయంలో ప్రజలను చైతన్యవంతులను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి తెలుగు దేశం ప్రభుత్వానికి దక్కిందని కూడా ఈ సందర్భంగా. మీకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం) గౌరవ కాంగ్రెస్ సభ్యులు ఏదో మాట్లాడబోయారు, వారినుద్దేశించి...

సార్, బియ్యాన్ని కూడా మిమ్మల్ని నమ్మి ఇవ్వలేదు. కోడెల శివప్రసాద్ గారి మీద ఉండే అపారమైన గౌరవంతో ఆ బియ్యాన్ని ఇచ్చారు. అయనకున్న గౌరవం అయనకున్న ఇమేజ్‌కు ఇట్లాంటి చిన్నప్రశ్న వేయడం మీరు సాహసం చేయడం నిజంగా గర్హించదగ్గ విషయం. అయనకున్న ఇమేజ్ వల్లవే దాదాపు రెండు వేల క్వింటాళ్ల బియ్యాన్ని ఆ జిల్లాలో ఇస్తే, పంపిణీలో అక్కడ అవరమ్ముందా లేదా అని చెప్పి 150 సంచులు నిల్వ ఉన్నప్పుడు దానిని మీరు తప్పు పడితే..

(అంతరాయం)

మిమ్మల్ని చూసి వారు 60 కోట్లు ఇవ్వలేదు. వారు రెండువేల క్వింటాళ్ల బియ్యం గతంలో ఇవ్వలేదు. భవిష్యత్తులో కూడా ఇవ్వరు అని చెప్పి ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

సార్ ప్రజలిచ్చిన బియ్యం.. దానికి జవాబుదారీగానే కలెక్టరు గారికి అప్పచెప్పడం జరిగింది. ప్రత్యేకించి గుంటూరు జిల్లాలో ఆయనకున్న ఇమేజ్‌ని మనం ప్రశ్నించవలసిన అవసరం లేదు. ప్రజలు ఎవరి వెంటపడుతున్నారో, ప్రజలు ఎవరిని అభిమానిస్తున్నారో అందరికీ అర్థమైన

విధంగానే ఉంది.

ప్రత్యేకించి ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు మహబూబ్‌నగర్ వంటి పేదజిల్లాల్లో జూరాల ప్రాజెక్టు ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉంటున్నది. ముఖ్యమంత్రిగారు పోయిన సంవత్సరంలో చాలా చొరవ తీసుకొని దానికి 40 వేల ఎకరాలకు వ్యవసాయానికి నీరు ఇవ్వడం జరగింది సార్,. దాని క్రింద పంటలు...

(అంతరాయం)

జూరాల ప్రాజెక్టు 1981 లో అంజయ్య గారు శంఖుస్థాపన చేస్తే నేటివరకూ కూడా రాయి రాయిగానే ఉంది గాని ఒక్క రాగి పైప కూడ దాని మీద ఖర్చు పెట్టలేదు. ఎన్. టి. రామారావుగారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరినేజూరాల ప్రాజెక్టు పనులు ప్రారంభమయిన విషయాన్ని కూడా నేను పెద్దలు శ్రీ కోదండ రెడ్డి గారికి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను సార్.

శ్రీ యం. కోదండరెడ్డి :- సార్, శ్రీ చంద్రశేఖరరెడ్డి గారంటే నాకు అపారమైన గౌరవం నేను అభిమానిస్తాను. ఎందుకంటే మంచివాడు కరువు జిల్లా నుంచి వచ్చినవాడు. ఒకసారి దయచేసి జూరాల ప్రాజెక్టుకు ఏ ప్రభుత్వం ఎవరి హయాములో ఎంతెంత ఖర్చు చేసింది అవేది మీరు చెబితే నిజాలు బయట పడతాయి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- నేను కాంట్రడిక్ట్ చేయబ్లేదు సార్. 1990 వ సంవత్సరం నుండి ఈ శాసనసభలో గొప్ప ఉపన్యాసాలు ఇచ్చిన శ్రీ సమరసింహారెడ్డి గారు మా జిల్లాలో ప్రతి సంవత్సరం జూన్‌లో నీళ్ళు వదులుతామని 1990 నుండి 1992 దాకా తాత్సారం చేసి, ఒక్క నీటి బొట్టు కూడా వదలలేదు. చంద్రబాబుగారు వచ్చిన తరువాతనే పోయిన సంవత్సరం నీళ్లు ఇప్పించాము. దానికి అవసరమైన డబ్బునుగాని, అవసరమైన సిబ్బందిని గాని కేటాయించి 40 వేల ఎకరాలకు మొత్తము 200 కోట్లు ఖర్చు పెడితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాకనే జూరాల ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయనేది విర్వివాదాంశం. మీరు ఈ జిల్లాలో ఎవరినడిగినా చెబుతారు సార్, ఇన్‌క్లూడింగ్ శ్రీ సమరసింహారెడ్డి గారిని అడిగినా, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే జూరాల ప్రాజెక్టుపనులు ప్రారంభమయ్యాయని ఇది నిజమని కూడా మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి జూరాల ప్రాజెక్టు పనులు ఇంకా జరగవలసి ఉంది. కెనాల్స్ గాని, అదే విధంగా ఫీడర్ ఛానల్స్. ప్రత్యేకించి ఇరిగేషన్ ఛానల్స్ త్రవ్వవలసిన అవసరం ముంది. గనుక కేటాయింపులను ప్రత్యేకించి మరొకసారి సమీక్షించవలసిన అవసరముంది. దానితో బాటు భీమా లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సెంట్రల్ వాటర్ కమీషన్ సిందాలిక్‌గా అంటే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. దానికి కేటాయింపులను అంటే ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 2500 ఎకరాలకు నీరు అందించవలసిన జూరాల ప్రాజెక్టును భీమా ఎత్తిపోతల పథకానికి కూడా కేటాయింపులు పెంచవలసిన అవసరం ఉన్నది. అవసరమైతే ఇతర నిధులను మళ్ళించి అయినా సరే నీటి పారుదల వ్యవస్థను మెరుగు పరచుకోవాలి. రైతాంగం ప్రత్యేకించి 35 లక్షల ఎకరాల వ్యవసాయయోగ్యమైన భూమి వున్న మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు భారీ ప్రాజెక్టులు

జూరాల ఒకటి. భీమా ఎత్తిపోతల పథకం ఒకటి, ఈ భీమా ఎత్తిపోతల పథకానికి కేటాయింపులు పెంచవలసిన అవసరముందని చెపుతూ, అట్లే కల్వకుర్తి, ఎత్తిపోతల పతకానికి కూడా ఎప్పుడో సర్వే జరిగింది. ఇంకా సర్వే కొనసాగుతోంది. దానికి కూడా కేటాయింపులు చేయాలి. మా జిల్లాను సందర్శించినప్పుడు సందర్భం సమయం వచ్చినపుడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2 లక్షల ఎకరాలకు నీరు అందించే ఈ పథకానికి కూడా ఆలోచన చేస్తామని చెప్పిన విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కల్వకుర్తి ఎత్తి పోతల పథకాన్ని అమలు చేసినట్లయితే ఐదు నియోజక వర్గాల్లో రెండు లక్షల ఎకరాలకు వ్యవసాయానికి నీరు అందుతుంది కనుక ఈ ప్రాజెక్టును కూడా సత్వరమే సర్వే పూర్తి చేయించి దానికి నిధులు అందించి పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకొనవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతూ అదేవిధంగా ఈ శ్రీశైలం ఎడమవైపు పవర్‌హౌస్ కోసం పవర్ ప్రాజెక్టు కోసం తీసుకొనే నీరును ఇప్పటికే 1100 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయి. ఈ మధ్య నేను కన్వీనర్‌గా ఫ్లోర్ లీడర్స్ అందరినీ మెంబర్స్‌గా పెట్టి ఒక కమిటీని వేయడం జరిగింది. అందరం వెళ్ళి చూసి వచ్చాము. 1100 కోట్లు ఇప్పటికే ఖర్చు అయ్యాయి. మరో 500 కోట్ల రూపాయలకు సంబంధించిన మెషినరీకి ఆర్డర్స్ ఇచ్చారు. మెషినరీ కూడా ఇక్కడకు వస్తోంది. ఆమెషినరీని మనం రిటర్న్ చేసే పరిస్థితిలో లేము. అదంతా కూడా టైలర్‌మేడ్. కాబట్టి దానిని వారిని రిటర్న్ చేసి ఈ ప్రాజెక్టును నలిపివేసేది సరియైనదికాదు. దానిని కొనసాగించవలసిన అవసరం ఉంది. 1100 కోట్లు ఖర్చు అయిపోయాయి. 5 వందల కోట్లు కమిట్ అయ్యాము. మరో ఏడువందల కోట్లు దీనిమీద ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. కొందరు అంటున్నారు ఇది వయబుల్ కాదని, ఇన్ ఎకనామిక్ అని, యూనిట్‌కు మూడున్నర రూపాయలు పడుతుందని కష్టకాలంలో రివర్సబుల్ టర్‌బైన్‌తో దీన్ని ఉపయోగించుకొని ఉన్న నీటిని తిరిగి వెనక్కు రప్పించుకోవడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకొనే ప్రక్రియ ఒక ఆరుదైన ప్రక్రియగా ఉండబోతోంది. కష్ట కాలంలో ఆవసరమైన విద్యుత్తును జనరేట్ చేసే ఈ ప్లాంట్‌ను మనం సత్వరమే పూర్తి చేసుకొని పీటికే కమిట్ అయిన ఎక్స్‌పెండిచర్‌ను మనం చెల్లించకపోతే దానిమీద వడ్డీలు పెరిగిపోయి మనకు తీర్చలేనంత పెనుభారం అయిపోయే అవకాశముంది. అదేవిధంగా ఇప్పుడున్న టన్నెల్స్ అన్నింటిని త్రవ్వి పెట్టారు అవన్నీ వదిలివేసినట్లయితే భవిష్యత్తులో శ్రీశైలం డాంకు ప్రమాదం ఏర్పిడే పరిస్థితి ఉంది కనుక ఇట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టును కొనసాగించి తీరవలసినదేనని నేను ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడికి మేమందరము వెళ్లినపుడు ఉద్యోగ సంఘాలు, తదితరులు ఈ ప్రాజెక్టును మూసివేస్తారేమోనన్న భయాందోళనలు వ్యక్తం చేశారు. కాని ఈ సందర్భంగా నేను సంతోషాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును కొనసాగించడం జరగుతుందని ఒక మాట చెప్పారు. కేటాయింపుల విషయంలో కూడా తగురీతిన ఆలోచన చేసి వెంటనే పూర్తి చేసేటందుకు అవసరమైన నిధులను మళ్ళించి సాధ్యమైనంత తొందరలో పూర్తి చేస్తే ఈ కష్ట సమయంలో మనకుపవర్ వస్తుంది. మామూలుగా థర్మల్ స్టేషన్‌కి ఇబ్బంది వచ్చినప్పుడు లేకపోతే హైడల్ జనరేషన్ సాధ్యం కానప్పుడు కూడా ఉన్న తక్కువ నీటిని కూడా రివర్సబుల్ టర్‌బైన్స్ ద్వారా ఇరిగేషన్ పవర్ జెనరేట్ చేసే ప్రక్రియ బయటి దేశాల్లో ఉంది. మన దేశంలో కూడా ఇది పెద్ద ప్రాజెక్టుగా ఉందబోతుంది. దయచేసి ఈ

ప్రాజెక్కును మనం నిలిపి వేయకుండా ప్రజల్లో ఉన్న బయాందోళనలను తొలగించవలసిన అవసరముంది. ఈ విషయమై ఆర్థిక మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వవలసిన అవసరముందని నేను చెబుతున్నాను. అదేవిధంగా మనకున్న పవర్ ప్లాంట్స్‌లో ఈ సంవత్సరం జనవరి మాసంలో మాక్సిమం పి.యల్. ఎఫ్. 88.53 శాతం జెనరేట్ చేసి ఒక రికార్డును దేశంలోనే సృష్టించడం జరిగింది. ఒక మెటిక్యులస్ ప్లానింగ్‌తో మానిటరింగ్‌తో ముఖ్యమంత్రిగారు స్వయంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల పరిశీలించడం వల్ల ఉన్న తక్కువ విద్యుత్తును హైయస్ట్ జనరేషన్ చేసుకొని మన రాష్ట్రంలోని రైతాంగం కోసం రోజుకు 9 గంటల కరంట్ అని కమిట్ అయి దాదాపు 14 వేల ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేయించాము.

1.50 మ॥ అదేవిధంగా డ్రింకింగ్ వాటర్ విషయానికి వస్తే ప్రత్యేకించి మన రాష్ట్రంలో అన్ని హేబిటేషన్‌లలో ఖచ్చితంగా మనం కాన్‌సెన్‌ట్రేట్ చేసి ఇచ్చినాం. అదేవిధంగా ఈసారి బడ్జెట్‌లో ప్లాన్డ్‌లో 125 కోట్లు పెట్టుకోవచ్చు. అది కాకుండా నాన్ ప్లాన్‌లో కూడా మనకు డబ్బులు ఉన్నాయి. మరి ఈ రూపకంగా అత్యంత ప్రయారిటీని డ్రింకింగ్ వాటర్‌కు యిచ్చి, 89-94 కాలంలో హైదరాబాదులో నీళ్ల కోసం కుండల ప్రదర్శన చేసినవాళ్లు, గవర్నమెంట్ వచ్చిన తర్వాత కన్వీనియంట్‌గా మరచిపోయి మళ్లీ ఒకసారి కుండలకోసం వెతుక్కోవలసి వచ్చిన సందర్భంలో, ఈ ప్రభుత్వం మరి అదనంగా నీళ్లు తీసుకు వస్తామని చెప్పి మోహన్‌రెడ్డిగారు గతంలో మంత్రిగా ఉన్నపుడు ఆయన చెప్పిన హామీని నిలబెట్టుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్న దశలో బడ్జెట్ ప్రసంగం ఉండడం అత్యంత హర్షదాయకమని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇండస్ట్రీస్ కోసం కూడా మరి గవర్నమెంట్ ఒక కాంక్రీట్ ప్రపోజల్‌తో క్లియర్‌కట్ ఆలోచనతో ఇండస్ట్రియల్ పాలసీని పెట్టడం, టార్గెట్ 2000 అని పెట్టడం ఒక 8 పట్టణాలలో ఇండస్ట్రియల్ పాలసీలు పెట్టి, అభివృద్ధిచేసి , ఇండస్ట్రీస్‌లో పెట్టుబడులు పెట్టేవారిని ఆకర్షించి ఇక్కడకు రప్పించడం ఇండస్ట్రీస్‌లో ఫ్రెండ్లీ వాతావరణం క్రియేట్ చేయడం వంటిది ముఖ్యమంత్రిగారిని అభినందించదగ్గ విషయం.

దానితో బాటు నేను కోరు తున్నాను. మహబూబ్ నగర్ జిల్లా హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉంది. చాలామంది ఇండస్ట్రియల్ సబ్సిడీ కోసం మహబూబ్ నగర్‌ను చూపించడం మహబూబ్‌నగర్‌కు దగ్గరలో ఉన్న కొత్తూరు. షాద్ నగర్‌లలో ఇండస్ట్రీస్ పెట్టి సబ్సిడీ వచ్చిన తర్వాత ఆ సాయంత్రానికే మిషనరీని ఎత్తుకొని హైదరాబాదుకు వచ్చిన సందర్భాలున్నాయి. ఇలా సబ్సిడీల కోసం పెట్టే పరిశ్రమలు కాకుండా నిజంగా కంటిన్యూ చేసేటట్లు నిజంగా నిజంగా అక్కడ ఉపాధి కల్పించేటట్లు నిజంగా ప్రొడక్షన్ చేసేటటువంటి ఇండస్ట్రీస్‌ను అక్కడ ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. మనం ఎవరైనా షాద్ నగర్‌కు వెడితే అక్కడ ఇరువైపుల ఇండస్ట్రీస్ ఉంటాయి. బయటకు బిల్డింగులు కనబడుతాయి. లోపల ఒక్కమిషన్ కూడా ఉండదు. దీనిని జాగ్రత్తగా మానీటర్ చేయాలి. సబ్సిడీ తీసుకున్న తర్వాత, లారీలకు మిషనరీని ఎత్తించడం అనవాయితీగా వస్తోంది. ఇది పరిపాటి అయిపోయింది. దయచేసి మీరు ఇండస్ట్రియల్ సబ్సిడీ ఇచ్చినప్పుడు స్టేట్ గవర్నమెంట్‌గాని, సెంట్రల్ గవర్నమెంట్‌గాని ఇన్‌సెంటివ్‌లు ఇచ్చినప్పుడు తప్పకుండా దాని గురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

వారు దానిని కొనసాగిస్తారా లేక సబ్సిడీని తీసుకుని బయటపడిపోతారా అన్నది కూడా మనం ఒకసారి జాగ్రత్తగా ఆలోచించి, ప్రాజెక్టును పెట్టినప్పుడు ఆ ప్లానింగ్ ఎలా వుందో కూడా ఒకసారి స్క్రూటినీ పెట్టవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రొడక్షన్ స్టార్ట్ అయిన తర్వాత కనీం ఒక 5 సంగలు దానిని జాగ్రత్తగా మానీటర్ చేయాలి. వాళ్లమీద నిఘా వుంచవలసిన అవసరం ఉంది. ఎవరైనా సబ్సిడీ తీసుకున్నతర్వాత ఇన్‌సెన్‌టివ్ తీసుకున్నతర్వాత ఇండస్ట్రీస్‌ను మూసివేసినట్లయితే రికవరీ చేయవలసిన అవసరం ఉందని మీద్వారా మనవి చేసుకుంటున్నాను.

అదేవిధంగా రూరల్ డెవలప్‌మెంట్ విషయానికి వస్తే, గ్రామీణాభివృద్ధిలో ప్రత్యేకించి ఐ.ఆర్.డి.పి. గాని రకరకాల స్కీమ్స్‌ను పెట్టుకున్నాం. దీంట్లో చాలా బాధాకరమైనటువంటి విషయం ఏమిటంటే, మనం బెనిఫిషియర్‌ను ఎంపిక చేసేటప్పుడు అతనికి ఒకవేళ ఏదైన గొర్రెల స్కీమ్ చూపినట్లయితే, సబ్సిడీ పోర్షన్ పాను లోన్ పోర్షన్ తిరిగి కడతాడా లేదా అని సెక్యూరిటీ ఇవ్వమని బ్యాంకులు ఇన్‌సిస్ట్ చేస్తున్నాయి. అయితే మనం బెనిఫిషియర్‌ను ఎంపిక చేసేటప్పుడు దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని మాత్రమే తీసుకుంటాము. అవిధంగా ఎంపిక కాబడిన బెనిషియర్ సెక్యూరిటీ యివ్వలేడు కనుక ఆ స్కీమ్ గ్రౌండ్ కావడం లేదు. అప్పుడు మరి ఎవ్వరినో మధ్య దళారీలను ఆశ్రయించి ఎవరైతే వాళ్లకు ముడుపులు ఇస్తారో ఎవరైతే చేతులు తడుపుతారో వాళ్ళను బెనిఫిషయర్‌గా పెట్టడం, ఆవిధంగా ఒక ఫేక్ అంచే ఆ స్కీమ్ ఉండదు అది గ్రౌండ్ చేయడం ఉండదు. కాగితాలకే పరిమితం కావడం, మన గొర్రెలను సంతలోకి తీసుకు పోవడం, ఆదే సాయంత్రం ట్రాక్టర్లో తీసుకువరావడం వాటికి అదనంగా డాక్టర్లచేత చెవులకు పోగులు కుట్టించినట్లు గుర్తు తీసుకు రావడం తప్ప ప్రాక్టికల్‌గా చాలా వరకు గ్రౌండింగ్ లోపాలున్నాయి. మీరు బెనిఫిషియరీస్‌ను ఐడెంటిఫికేషన్ చేయడంలోనే లోపం ఉన్నది. బెనిఫిసియర్ ఎవరైతే సెక్యూరిటీ ఇస్తారో అతనిని వెతుక్కోవాలంచే, సెక్యూరిటీ ఉన్నవాడు మాదగ్గరకు అప్పుకు రావడం లేదు. అప్పుకు వచ్చేవాడికి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవాడికి సెక్యూరిటీ ఇవ్వడం లేదు. అందుకనే ఎవ్వరికైతే ఈస్కీమ్ ఉద్దేశింపబడ్డాయో వారికి ఉపయోగపడటం లేదు. మధ్యదళారీలు తీసుకుంటున్నారు. సబ్సిడీని అందరూ పంచుకొంటున్నారు. లోన్ పోర్షన్ మాత్రం బ్యాంకుల్లో కట్టకుండా ఉండిపోతుంది. బ్యాంకులు కూడా దివాళా తీసే స్థితిలో ఉన్నాయి. కనుక దీన్ని ఒకసారి పున: సమీక్షించుకోవాలని చెప్పి మరి ప్రత్యేకించి ఆ దిశలో ప్రభుత్వ ఆలోచన సాగాలి.

డ్వాక్రా స్కీమ్స్ గురించి ప్రత్యేకించి డ్వాక్రా గ్రూప్ సెలెక్షన్‌లోకూడా ఒక గ్రూప్‌ను సెలెక్టు చేసినపుడు, వాళ్లు, అసలు ఏ రకమైన కార్యక్రమం తీసుకుంటున్నారు. నిజంగా వారు ఉపయోగించుకుంటున్నారా, కేవలం వడ్డీలకే వాడుకుంటున్నారా అన్నది చూసి నట్లయితే, మరి, బయటి రాష్ట్రాలలో ఎలా ఉందో తెలియదు గాని మన రాష్ట్రంలో ప్రత్యేకించి మహబూబ్‌నగర్‌ను తీసుకున్నట్లయితే చాలాసక్సెస్‌ఫుల్‌గా ఉంది. ఈ డ్వాక్రాడివెలప్‌మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్ ఇన్ రూరల్ ఏరియాస్ నిజంగా గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరికీ ఆర్థికంగ ఆ నిలబడేందుకు సహాయ పడుతుంది. ఈ కార్యక్రమయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా అమలుపరుస్తాయి. ఈ బడ్జెట్‌లో అదనంగా 10 వేల గ్రూప్స్‌ను తీసుకోవడం జరిగింది. అవసరయితే మరి 15,20 వేల యూనిట్లకైనా సరే మన

రాష్ట్రంలో పేదరికంలో ఉన్న మహిళలందరికీ తోడ్పడేందుకు ఈ రాష్ట్రం అంతటా ఇంప్లిమెంట్ చేయాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న 333 బ్లాకులో ఇ.ఎ.ఎస్. ను అమలు చేసేందుకు ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవ మరి కేంద్రంలో మన మంత్రి ఎర్రంనాయుడు గారు తీసుకున్న చొరవ వల్ల ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని బ్లాక్‌లలో ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీమ్‌ను వర్తింప చేసే నిర్ణయం తీసుకున్నందుకు నేను ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. మరి ఇ.ఎ.ఎస్. లో కూడా మా జిల్లా అనుభవం ఉంది. మనకు కేటాయించిన డబ్బు కాకుండా యు.సి (యుటిలైజేషన్ సర్టిఫికేట్) పంపిస్తే మూడవ ఇన్‌స్టాల్‌మెంట్‌ను కూడా మహబూబ్ నగర్‌లో పోయిన సంవత్సరం ఇచ్చింది. అందుకనే నేను నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఏ జిల్లాలలో ఈ స్కీమ్ ఉందో కేటాయించిన డబ్బు కంటే అదనంగా వాడుకునేఅవకాశం ఉంది. ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్‌ను సందర్శించినప్పుడు డబ్బు అగిపోయింది. మేము మైనస్ బ్యాలెన్స్‌లోకి వచ్చాము అంటే ఆయన ఒకటే మాట చెప్పారు. మైనస్ బ్యాలెన్స్ అనేది ఇ.ఎ.ఎస్. లో ఉండడానికి అవకాశమే. లేదు. ఈ స్కీమ్ క్రింద భారత ప్రభుత్వం. మన రాష్ట్ర ప్రభుత్వం 3వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను రిలీజ్ చేస్తారని నచ్చచెప్పి. మహబూబ్‌నగర్ జిల్లావరకు 3 వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను ఇప్పించిన ఘనత. ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవ ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను. అందుకని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనకు ఇస్తున్న డబ్బును పల్లెల్లో ఉండే పేదప్రజానీకం కోసం ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసినట్లయితే మన రాష్ట్రానికి కేంద్రంనుంచి ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉంది. ఈవేళ అదృష్టవశాత్తు మనకు సంబంధించిన మంత్రి గతంలో నాకంటే ముందు చీఫ్ విప్‌గా ఉన్నాయన్న ఈవేళ కేంద్రంలో రూరల్ డెవలప్ మెంట్ మినిష్టర్‌గా ఉన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న మనరాష్ట్రం పట్ల కేంద్రంలో సానుభూతి ఉంది. కేంద్రంలో మంత్రి మనవారున్నారు. మరి పాత సామెత కూడా ఉంది. వడ్డించేవాడు 'మనవాడు అయితే ఎక్కడ కూర్చున్నా వస్తుందని' ముఖ్యమంత్రి గారికి పట్టుదల ఉంది. మరి పని చేసే మంత్రలున్నారు పని చేసే ప్రభుత్వం ఉంది. పేదరికాన్ని పారద్రోలేందుకు పేదలకు ఉపాధిని కల్పించేందుకు ఇది ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకుని ఈస్కీమ్‌ని అన్ని జిల్లాలకు వర్తింప చేసే అవసరాన్ని గుర్తించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆ విధంగా ప్రత్యేకించి ట్రైనమ్ గాని ట్రెయినింగ్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ దియూత్ యిన్ రూరల్ ఏరియాస్‌ను చూచినపుడు ఒక్కొక్కసారి చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఈ ట్రైనమ్ క్రింద సెలెక్ట్ అయిన లబ్ధిదారుల్ని నిరుత్సాహ పరచడానికి దరిదాపుల్లో యూనిట్ ఉన్నప్పటికి కూడా అక్కడ ఎలాట్ చేయకుండా దూరప్రాంతాలకు వేసి డీస్కరేజ్ డిసప్పాయింట్‌మెంట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దయచేసి ఈ ట్రైనమ్ యూనిట్‌ను ఎవరైతే దగ్గరలో వుండే యూనిట్‌కు మమ్మల్ను పంపించండి మేము ట్రెయినింగుకు పోతాం అంటే వాళ్ల ఇష్టప్రకారమే శిక్షణకు పంపించవలసిన అవసరం ఉంది. మనం న్యాయం ఉపాదికోసం యువతను ఎంకరేజ్ చేస్తున్నాం. కనుక ఈ స్కీమ్‌ను మరొకసారి సమీక్షించి ఎవరైతే యువకులు వాళ్ళు పరిసరప్రాంతాలలో గాని వాళ్లకు అనుకూలమైన ప్రాంతాలలో గాని మేము శిక్షణకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం అని చెబితే, అక్కడకు కేటాయించకుండా

మరి కొంతమంది అధికార్లు వాళ్లకు యిష్టమైన సెంటర్లు ఎంపిక చేసి యూత్‌ను నిరుత్సాహ పరుస్తున్నారు. ఇది సరైన విధానం కాదని మీద్వారా మనవి చేస్తున్నాను.

హైదరాబాదు నగరానికి సంబంధించినంతవరకు విపరీతమైన ట్రాఫిక్ పెరుగుతోంది. ఉదాహరణకు 9 గంటలకు దూరప్రాంతాలనుండి అసెంబ్లీకి రావాలనుకుంటే, 9గంటలకు కాదు ఒక గంట ఆలస్యంగా వచ్చినా మనం ఆశ్చర్యపోనవసరం లేదు. అంత విపరీతంగా రద్దీ పెరిగిపోతోంది. పెరుగుతున్న రద్దీని నియంత్రించడానికి ఒకవైపు దానికోసం ప్రత్యేకంగా రోడ్ల వసతులు పెంపొందించడానికి ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవ ఫలితంగా 16 ఫ్లైఓవర్‌లనుహైదరాబాదు నగరంలో నిర్మించడానికి ప్రయత్నించడం నిజంగా అభినందించ దగ్గ విషయం.

శ్రీ ఎమ్ కోదండరెడ్డి :- సాయిల్ టెస్ట్ మాత్రమే.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- సార్, చాలా చోట్ల ఫౌండేషన్స్ త్రవ్వుతున్నారు. కృష్ణయాదవ్ గారు బేగంపేటలో మొదలైందని అంటున్నారు. సాయంత్రం ఒకసారి పోయిరండి సార్ గవర్నమెంట్ ఇన్‌టెన్షన్‌ను నేను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. 16 ఫ్లైఓవర్లను హైదరాబాదులో నిర్మించడానికి ప్రయత్నించడాన్ని ఈ ప్రజానీకం నిజంగా అభినందిస్తున్నారు. దానికి తోడు, ముఖ్యమంత్రిగారు 15 సార్లు పాదయాత్రలు, ఆకస్మిక తణిఖీలలో ప్రజానీకానికి ఒక నమ్మకం కలిగించారు. ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం వుంది కనుకనే ఈవేళ మరి నగరంలోప్రజలు అత్యంత ప్రశాంతమైన సహజీవనాన్ని గడుపుతున్నారు. వారు ఐకమత్యంగా వుంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతున్నారు. కనుకనే జన్మభూమి కార్యక్రమం హైదరాబాదు లాంటి మహానగరంలో చాలా సక్సెస్ కావడానికి ప్రజలకు ముఖ్యమంత్రిగారి మీద వున్న విశ్వాసమే దీనికి కారణమని మీకు ఈసందర్భంగా నేను తెలియచేస్తున్నాను. అదేవిధంగా హౌసింగ్ విషయానికి వస్తే మనం గతంలోఎన్నో లక్షల యిళ్లు నిర్మించుకున్నాం. ఈసంవత్సరం బడ్జెట్‌లో ప్రజానీకం కోసం 7 లక్షల ఇళ్లను నిర్మించబోతున్నామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పేద ప్రజానీకం కోసం ఉపాధితోపాటు నిలువ నీడ కలిగించే ఈ కార్యక్రమాన్ని మరింత పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా యువకుల కోసం సి.ఎమ్.ఇ.వై. అనే ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో తీసుకున్నాం. ఎన్నికల సమయంలో యువకులను వాడుకుని, ఎన్నికల తరువాత వారిని వదలి వేయడం వల్ల వాళ్ళు ట్రాక్ తప్పిపోతున్నారు. అందుకనే మన యువ ముఖ్యమంత్రిగారు ఆలోచించి వాళ్ళకోసం ఈ వినూతనమైన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి మండలంలో రెండు గ్రామాలలో అమలు చేయడానికి ప్రయత్నించడం దానికి ఈ సంవత్సరం 150కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ కేటాయింపుతో దాదాపు 20 వేల మంది యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని మీకు మనవి చేస్తున్నాను. బ్యాంకుల ప్రమేయం లేకుండా సి.ఎం. ఇ.వై. క్రింద

2.00 | 150 కోట్లు కేటాయించి ఈ రాష్ట్రంలో దాదాపు 20 వేల మంది యువకులకు
మ॥ | ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నారు ఈ సందర్భంగామనవి చేస్తున్నాను.

ఇక సోషల్ వెల్ఫేర్ విషయానికి వస్తే 2 లక్షల 32 వేల 176 ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగింది. అందుకు 35 కోట్ల 61 లక్షల రూపాయలు వ్యవయం చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం నిర్భంద విద్యావిధానాన్ని అనుసరిస్తున్నందుకు ప్రభుత్వాన్ని మంత్రిగారిని అభినందిస్తున్నాను. నిర్భంద విద్యా పథకాన్ని ప్రవేశ పెట్టినందుకు పల్లెలలోని జనం హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సందర్భంలో వెనుకబడిన జిల్లాల గురించి ఆలోచించాలి. మహబూబ్‌నగర్‌జిల్లా విషయం తీసుకొంటే ప్రతి 100 మంది ఎస్.సీ బాలికలలో ఒక అమ్మాయికి మాత్రమే వ్రాయడం వస్తుంది. అదేవిధంగా ప్రతి 200 మంది ఎస్,. టి. బాలికలలో ఒక బాలికకు మాత్రమే వ్రాయడం వస్తుంది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ళ తరవాత కూడా అక్షరాస్యత కేవలం అరశాతం ఉందంటే ఇప్పటికీ మనం అనుకొన్న టార్గెట్ ఎఛీవ్ కాలేని పరిస్థితులలో టార్గెట్‌ను ఎఛీవ్ చేయడానికి నిర్భంధం విద్యాపథకాన్ని ప్రవేశపెట్టి పటిష్టంగా అమలు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అయితే వాకు బాధ కలుగుతోంది. మంత్రిగారు ఒకసారి గమనించాలి. డీ.డీ.ఏ మంచి 240 కోట్ల సహాయంతో 7 జిల్లాలలో ప్రాథమిక విద్యాకార్య క్రమాన్ని ప్రారంభించారు. అవి కర్నూలు, వరంగల్, కరీంనగర్ విజయనగరం నెల్లూరు అయితే మహబూబ్‌నగర్‌కు ఎందుకు ఒమిట్ అయిందో ఆశ్చర్యంగా ఉందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే అక్కడ కేవలం లిటరేసీ కేవలం అర శాతమే ఉంది. ట్రయిబల్ వెల్ఫేర్ మినిష్టరుగారు నవ్వుతున్నారు. మా జిల్లాలో ట్రయిబల్ ఉమన్‌కు సంబంధించినంతవరకూ లిటరేసీ అరశాతమే ఉంది. ఎస్.సీ ఉమన్‌కు సంబధించి 1 శాతమే ఉంది.

శ్రీ కడియం శ్రీహరి :- సెంట్రల్ గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చేస్తుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- ఎవరుఇంప్లిమెంట్ చేసినా లిటరేసీ రేటును పెంచేందుకు మీరిద్దరూ ఏం చేస్తారో చేయండని కోరుతున్నాను. ప్రత్యేంగా 240 కోట్లు రూపాయల ఓ.డి.ఏ సహాయంతో ఏడేళ్ళ పాటు ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయడం ముఖ్యమైన అంశంగా భావిస్తూ అదే సమయంలో మహబూబ్‌నగర్ జిల్లాను కూడా అందులో చేర్చే ప్రయత్నం చేయండని కోరుతున్నాను. అదేవిధంగా మైనారిటీస్ వెల్ఫేర్‌కు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం 25 కోట్ల రూపాయలు కేటాయించడం చూస్తే ఈ ప్రభుత్వానికి మైనారిటీస్ పట్ల ఉన్న చిత్త శుద్ధి అర్థమవుతోంది. మైనారిటీస్ కార్పొరేషన్‌కు 5 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగిందని మొన్ననే ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. అదేవిధంగా వక్ఫ్ బోర్డుకు కూడా మజీదుల రిపేర్స్ కోసం డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా ఇంత పెద్ద మొత్తంలో 25 కోట్ల రూపాయలను మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించడాన్ని కూడా హర్షింపకపోతే ఎవరూ ఏం చేయలేం కాని 25 కోట్ల రూపాయలు కేటాయించినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

అదేవిధంగా మెడికల్ అండ్ హెల్త్ విషయానికి వచ్చినప్పుడు చాలా ఆసుపత్రులు అనారోగ్యంతో బాధ పడుతున్నాయి. ఇటీవల నాలుగు రోజుల క్రితం నా నియోజక వర్గంలోని కొత్త కోటలో బ్లాస్ట్ అయిన సందర్భంలో దాదాపు 8 మంది చనిపోయి 40, 50 మంది తీవ్రంగా

గాయపడితే ఆరోగ్యశాఖామంత్రిగారితో పాటు నేను కూడా కర్నూలుకుపోయాను. అక్కడ హాస్పిటల్‌లో 4 గంటల తరువాత కూడా ఫస్ట్ ఎయిడ్ ఇచ్చే పరిస్థితి కూడా లేకుండింది. పేషెంట్లను మందులు బయట కొనుక్కొమ్మని వ్రాసి ఇస్తున్నారు. ఒక గ్లేరింగ్ ఎగ్జాంపుల్ చెబుతాను. దారిన పోయే ఒక వ్యక్తి రోడ్డు మీద పడి దెబ్బలు తగిలితే అతన్ని కర్నూలు హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. అతని దగ్గర అటెండెంట్ కూడా లేదు. అలాంటి పరిస్థితిలో అక్కడి డాక్టరు మందులు వ్రాసి ఇచ్చి బయట కొనుక్కొమ్మని చెప్పడం జరిగింది. ఆయన బయటికి పోయే పరిస్థితి లేదు. ఆయన వెంట అటెండెంట్ లేడు. ఇలా ఎందుకు చేస్తున్నారో ఒకసారి హ్యూమానిటేరియన్ యాంగిల్‌లో ఆలోచించాలని కోరుతున్నాను. అందువల్ల అన్ని హాస్పిటల్స్‌లోని పరిస్థితిని ఒకసారి సమీక్షించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. హాస్పిటల్స్‌లో ప్రాణాల్ని కాపాడే మందుల్ని కొనుగోలు చేయకుండా పనికిమాలిన క్రీములు పేస్టుల పేరుతో డబ్బులు వృధాచేయడం జరుగుతోంది. అందువల్ల మందుల కొనుగోలు సిస్టంను ఒకసారి సమీక్షించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. హాస్పిటల్స్‌లో సెలైన్ బాటిల్స్‌ను గానీ. ప్రాణాపాయ సమయంలో వాడే మందుల్ని గానీ కొనుగోలు చేయక కేవలం కమిషన్ల కోసం అవసరంలేని మందుల్ని కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని ఆవేదనా భరితంగా నేను తెలియ చేస్తున్నాను. తక్కువ ఖరీదైనవే అయినప్పటికీ ప్రాణాలను కాపాడే మందుల్ని కొనుగోలు చేయకుండా క్రీములు. పేస్టుల పేరిట ఎందుకు డబ్బును వృధా చేస్తున్నారో ఒకసారి సమీక్ష చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇకపోతే కనీసం రెవెన్యూ డివిజన్‌లోని హెడ్ క్వార్టర్స్ లో నైనా వంద పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లయితే డబ్బులిచ్చి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక వంద పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక పోతే ఇంతకు ముందు మాట్లాడిన కొందరు సభ్యులు పత్రికల గురించి చెప్పారు. పత్రికల పట్ల తెలుగుదేశం పార్టీకి అపారమైన గౌరవం ఉంది. తెలుగుదేశం పార్టీ పత్రికా రంగాన్ని అభిమానిస్తుంది.గౌరవిస్తుంది. ఈ వేళ పత్రికల ప్రాపకాన్ని సంపాదించుకొనేందుకు కొంత మంది పత్రికల పట్ల మొనలి కన్నీరు కార్చడం ప్రజలు గమనిస్తున్నారు. పత్రికా రంగం పట్ల తెలుగుదేశం పార్టీకి అపారమైన గౌరవం ఉందని మరొకసారి తెలియ జేస్తున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన వారు ఇలా మాట్లాడతారని నేను ఊహించలేదు. పెద్దలు రవీంద్రారెడ్డిగారు. దగ్గు, దమ్ము అంటూ పెద్ద పెద్ద పదాలు వాడారు నాకు చాలా బాధ అనిపించింది. మా పార్టీకి వందేళ్ళచరిత్ర లేదు. అందువల్ల ఆరోగ్యంగా ఉన్నాం. యువత నాయకత్వంలో ఈ పార్టీ ఉంది. స్కాముల ద్వారా వచ్చిన దమ్ము ఈ పార్టీకి లేదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నామని మనవి చేస్తున్నాను. ఈ పార్టీలో యువ రక్తం ఉంది. యువ నాయకత్వం ఉంది. పార్టీకి అధికారం ఉన్నన్ని రోజులూ పేద ప్రజానీకం కోసం పాటుపడుతుంది. ఆయననైతిక విలువల గురించి మాట్లాడారు. కడపలో నైతిక విలువలు ఏమయ్యాయో ఆయన మర్చిపోయారు. ఏమైనప్పటికీ అలాంటి ప్రసంగాలు ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి చేయడం నాకు బాధ కలిగించింది. మొన్నజరిగిన ఒక సంఘటన కంటిన్యూటినే

ఇది అని నేను అనుకొంటున్నాను. ఆసెంబ్లీలో కూడా అలాంటి అభాండాలు అబద్ధపు ప్రచారాలు, ఆరోపణలతో వారి ప్రసంగం సాగింది. దీనిని నేను తీవ్రంగా నిరసిస్తున్నాను. ఎవరినో సంతోష పెట్టడానికి వారి స్థాయిని మరిచిపోయి ఉపన్యాసాలు చేయడం సరైన విధానం కాదని తమద్వారా తెలియజేస్తున్నాను. అట్లాగే ఎన్. టి. రామారావుగారి ప్రభుత్వాన్ని హైజాక్ చేసినట్టుగా వారు చెప్పడం చాలా హాస్యాస్పదం. ఒక వ్యక్తి ఈ పార్టీని ప్రభుత్వాన్ని హైజాక్ చేస్తున్న సందర్భంలో మేము అడ్డుకొన్నాం. ప్రజల కోసం అంకితమయ్యే పార్టీగా ఈ పార్టీని నిలుపుకోవాలని మేము ప్రయత్నం చేసామే కాని హైజాకింగ్ మాత్రం కాదని మనవి చేస్తున్నాను. అట్లాగే నాకు ఒక విషయములో బాధ అనిపిస్తుంది. ఆడేమిటంటే వారు మాటి మాటికి ప్రతిచిన్న విషయానికి వారు పోడియంలో కి రావడం మనం లక్ష్మణ రేకను ఏర్పాటు చేసుకొన్నాం. అది ఉండి తీరాలనే నా అభిప్రాయం. ఎందుకంటే లక్ష్మణరేఖ అన్నది మంచి కోసమే అన్నది మన చరిత్ర చూస్తే తెలుస్తుంది. సీత గీతను దాటి వ్యవహరించటంతో కష్టాలు వచ్చి ఉండేవి కావు. అందువల్ల ఈ పవిత్రమైన సభలో లక్ష్మణరేఖ వుండి తీరవలసిందే. ఏదో పబ్లిసిటీ కోసం పాపులారిటీ కోసం మేము పోయి మైకులు లాగివేస్తాం. స్పీకర్‌గారిని అడ్డుకుంటాం అంటే అది సంప్రదాయం కింద రాదు. లక్ష్మణ రేఖ మంచి కోసమే ఉద్దేశించబడింది కనుక రామాయణంలో చూసినా లక్ష్మణరేఖ మంచి కోసమే ఉద్దేశించబడింది కనుక అది ఉండితీరాలి, స్పీకర్‌గారు దీని గురించి మరొకసారి ఆలోచించాలని కోరుతున్నాను.....

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా. లక్ష్మణ రేఖ విషయంలో..

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- కోదండరెడ్డిగారికి అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా మేము మాస్తానాలలోంచి లేచి లక్ష్మణ రేఖను దాటాలనీ పోడియంలోకి రావాలని మా ఉద్దేశం కాదు. మా బాధ ఒకటే ప్రజలకు సంబంధించి సమస్యల గురించి చర్చించేటప్పుడు వాటికి ప్రభుత్వ పక్షాన జవాబు చెప్పవలసిన మంత్రులు జవాబు చెప్పనప్పుడు మేము మరీ మరీ అడిగినప్పటికి జవాబు రానప్పుడు జవాబును రాబట్టుకొనేందుకు అలా చేయవలసి వస్తుంది. మీరు చూశారు ఒక్కొక్క సందర్భంలో మైకు కూడా ఇవ్వలేదు. అశోక్‌గజపతిరాజుగారు మాపైన విమర్శలు చేస్తే వాటికి జవాబు చెప్పుకొనేందుకు మేము లేచి నిలబడితేకూడా అవకాశం ఇవ్వనప్పుడు అలా చేయవలసి వస్తున్నది తప్ప వెల్‌లోకి రావాలని కాదు. అటుప్రక్క మంత్రిగారిదగ్గరనుండి జవాబు రానప్పుడు మైకు దొరకనప్పుడు బాధతో మేము అక్కడికి వెల్‌లోకి వచ్చాము. మాకు అవకాశం కల్పించాలని ప్రయత్నం చేశాము తప్పితే ఆరకంగా అసభ్యంగా ప్రవర్తించాలని ఆలోచన కాదు. శాసనసభా సమయాన్ని వృధా చేయడం మా అభిమతం కాదని మనవి చేస్తున్నాను.

2.10 ము॥

శ్రీమతి కె. ప్రతిభ భారతి :- 1989 నుండి 95 వరకు అటుపైపు ఉన్నప్పుడు అరచి గీపెట్టినా కూడా మా ప్రాణాలు పోయాయిగాని మాకు ఎప్పుడూ మైకు రాలేదు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు కూడా ఉన్నారు. నేనూ ఉన్నాను. ఆరకంగా కంపేర్‌చేసుకుంటే తౌజండ్ టైమ్స్ బెటర్ సార్ ఈ ప్రభుత్వం.

Chairman :- Anyhow, decourm should be maintained. That's all. It is obligatory on the part ofeverybody to maintain the decorum. That will enhance the prestige of House.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- సభ సజావుగా జరగడానికి అది వుండి తీరాలని నా వ్యక్తిగత అభిప్రాయం. మీరు ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను ప్రత్యేకించి ఈ సభలో.

శ్రీ వంకా సత్యనారాయణ :- అండర్‌స్టాండింగు వుండాలి. అక్కడికి వెళ్ళ నక్కరలేదు. గీత వుండక్కర లేదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- దానిని గ్రహించే ప్రక్రియ ఉండాలని నా అభిప్రాయం. రాజకీయంలో రకరకాల స్నేహితులు ఉండవచ్చు. రాజకీయాల్లో శాశ్వతంగా మిత్రులు లేరు. శత్రువులు లేరు.అని అందరూ ఒప్పుకుంటారు. ప్రస్తుత సభలో శ్రీ సిహెచ్ విద్యాసాగరరావుగారు లక్ష్మీ పార్వతిగారిని లీడ్ చేస్తున్నారో తెలియదు. బాడ్‌కేసును ఆర్య్గా చేస్తున్నారో తెలియదు. ఎన్‌టిఆర్ గారి ప్రభుత్వాన్ని దూరంగా పెట్టడానికి కొత్తగా స్నేహితమో ఏకాభిప్రాయమో అంటున్నారు. 'జనసందేష్' అనే బిజెపి పత్రికను నేను చదివాను. భయంకరంగా చెప్పడం జరిగింది. వారికి ఏరకంగా సయోధ్య కుదిరింది ? ఫ్లోర్‌లో కో ఆర్డినేషన్ చూస్తుంటే ప్రజలు బాధపడుతున్నారు. శ్రీ ఎన్. టి రామారావుగారి ఆశయాలను తెలుగు దేశం పార్టీ కొనసాగిస్తుంటే. శ్రీ రామారావుగారి చావుకు కారణం అయినవారికి సిద్ధాంతాలను ఫణంగా పెట్టడం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. యువనాయకుడు శ్రీ చంద్రబాబునాయుడు, చిన్నాభిన్నమైన ఆర్థిక పరిస్థితి ఈ రాష్ట్రంలో అసలు ఎవరూ కప్పు ఇవ్వడానికి ముందుకు రాని పరిస్థితుల్లో తన అపారమైన మేధా సంపత్తితో ఒక శక్తిగా. యువశక్తిగా ప్రపంచ బ్యాంకు అధినేతను ఒప్పించి 8 వేల కోట్ల రూపాయలు తీసుకు రావడం జరిగింది. వాస్తవానికి ఇంత శ్రమించవలసిన అవసరంలేదు. 220 శాసనసభ్యులు ఉన్నాం హాయిగా నడిపే అవకాశం ఉన్నప్పటికీ కొంత మందికి బాధ కలిగినా అభివృద్ధి కోసం కఠిన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధి కొరకు తీసుకోవాలి. అందుకు యువనాయకుడిని మనమందరం కూడా అభినందించవలసిన అవసరం ఉన్నది. పెద్దలు శ్రీ రాజేశ్వరరావుగారు వారు వయస్సులో అనుభవజ్ఞులు ఆశీర్వదించి నడిపించవలసిన సమయం కూడా ఉన్నది. మూడు సంవత్సరాలు భావికాలం ఉన్నా ఏమాత్రం కూడా నిమిషం కూడా వేస్టు చేయకుండా రాష్ట్ర అభివృద్ధి తప్ప వేరే ఆలోచన చేయని ముఖ్యమంత్రిగారికి పని చేసే ప్రభుత్వంగా పేరు వస్తుంది. వారికి చేయూతనిచ్చి సహకరించవలసిందిగా కోరుకొంటు బడ్జెట్ మీద ప్రసంగం చేసే అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman :- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, i.e. 20th February , 1997.

(The House then adjourned at 2.14 p.m. to meet agian at 9.00 a.m. on Thursday the 20th February , 1997).

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Pub Gardens, Hyderabad."